కృష్ణలీల నాటకము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ప్రకటన.

ఇందువలన సూచించుట యేమనగా నాచే విరచింపఁబడి ప్రకటిం
[illegible]బడిన ఈ శ్రీకృష్ణలీల నాటకమునకు గల సర్వస్వాతంత్ర్యములు క్రొత్త
[illegible]టు ఆస్తిప్రకారము నాకుఁ జెందియున్నవి. కావున దీనిని భాషాం
తరీకరణ మొనర్ప వలయునన్నను లేక ఖేలన మొనర్ప వలయునన్నను
నాయనుమతిని వ్రాతమూలమున పొందవలెను. అటుగాక స్వతంత్రించిన
వారలు నానష్టమునకు పాత్రులగుదురు.

10-1-28.

పండిత కె. సుబ్రహ్మణ్యశాస్త్రిలు
బళ్లారి.

శ్రీ గోపాలకృష్ణ



శ్రీ

కృష్ణలీలనాటకము.

ప్రథమాంకము—ప్రథమరంగము.

క్షీరసాగరము.

విష్ణువు పరుండియుండును. ఇరుప్రక్కల బ్రహ్మాది దేవతలు
నిలచి స్తుతించుచుందురు. అనుబంధము. 1]

విష్ణువు—కమలాసనా! దేవనాథా! మీకందఱికినిఁ గుశలమా! స్వర్గరాజ్య మేయంతరాయమునులేక పాలింపఁబడుచున్నదా? నీ వజ్రధార దానవులశిక్షించుట యందజాగ్రతఁ బొందియుండదుగదా? బృహస్పతి యుపదేశము నీకామోదము నిచ్చుచున్నదా? రాకరాక మీఅందరి చ్చటికివచ్చుట యేదోయొక విశేషమును సూచింపుచున్నది.

మ. సురలారా! కుశలంబెమీకు, శుభమేచుట్టాలకుఁ సేమమే
తరుణీవారముకున్, ప్రమోదములెసుతుల్, దైత్యుల్ నిరోధింపరే
అరుదయ్యెగ్గదమీరువచ్చుట మనోహాసంబుచేకూరెభా
సురవాంఛన్వచియింపుఁడిచ్చెద మనస్ఫూర్తిఁ నరాబ్జాసనా.

విష్ణు—సీ. ధరణీసురా దత్తవరహవిర్భాగముల్
కొనుచుమోదింతురే యనఘులార?

బ్రహ్మ—క్రతువులుండినగదా క్రతుభాగములుగల్గు
క్రతువులునీటిలో హుతములయ్యె

విష్ణు—సకల గ్యాక్త మీరలిచటికేతెంచితి
 ...లమిశంకింపక దెలుపుడయ్య

ఇంద్రి—నిన్నుఁజూచుటకంటె నున్న దేవేరొక్క
 కోరికమాకెందు నీరజాక్ష?

విష్ణు—ఎంతె ప్రార్థించిన నేగుదేరనిమీర
 లరుదేర నాశ్చర్యమయ్యెనాకు

నారద—ఆశ్చర్యమంతయు సమరునీయందె, నీ
 వెఱుగనియాశ్చర్యమేమి కలదు

విష్ణు—పురుహూత వేఁడుము మోక్షమైననునిత్తు
 మీభక్తిమదినాకు మెప్పొసంగె
 ...మగ్గు బాగుమిక్కిలిసన్న
 అలరెనెగా ...

నా—... అట్టి మోక్షమునొసంగుమని ... లగి
 విష్ణు— ... నారదా?

నారద—యేమిచెప్ప, ... కంస శిశుపాల దంతవక్త్రు
 లిచ్చిరి కపాలమోక్షంబు విందిరేశ

బ్రహ్మ—దేవా? నీపూర్ణానుగ్రహము మమ్ముల నెపుడు పాలించుచుండ మాకశుభమెక్కడినుండిరాఁగలదు? అయినను భూలోకమున కంసాదిరాక్షసులు పెల్లుపెరగి చెలరేగి గోబ్రాహ్మణుల హింసించుచున్నవారు. అందువలన యజ్ఞయాగాదిక్రతువు లొక్కటియులేక మేమందరము హవిర్భాగంబులు కానకయున్నవారము.

భూదే—దేవా! నీయాజ్ఞచే నేను సకలపర్వత సరిత్సముద్రముల వహించుచున్నదానఁగాని యీదుష్టకంసాది మహాపాపులను వహింపఁజాలను. లోకనాథుఁడవగు నీవే యిట్లు కన్నులుమూసికొనియున్న నింకెవ్వరిని శరణొందువారము. (అనుబంధము. 2)

దేవే—రమారమణా ! ఈ పితామహుఁడును నీభూదేవియు నిల్వ
నలేని చింతలపాలై యుండ నింక నాగతియేమని విన్నవించువాఁడను?
కంస, శిశుపాల, దంతవక్త్రాదులెల్లప్పుడును నాదేవపురిపై దండెత్తుటకై
యెంతయు నాలోచించుచున్నవారు, అందును కంసుఁడసురక్కసుఁడు ప్ర
పంచము నంతయు బాధించుచున్నవాఁడు. వాని దాడికి వెఱచి యహో
రాత్రములు వజ్రాయుధముచేనుంచుకొని కనుఱెప్పవలె నాలోకమును
రక్షించుకొనుచున్నవాఁడ. దేవా ! నీవిపదముల బాపకున్న మాకు
మనుగడకలుగదు, ఇందుకై యీకమలాసనుని వేఁడి యతనిఁ పురస్కరిం
చుకొని నిను శరణొందవచ్చియున్నారము. అలనాఁడు హిరణ్యకశిపురావ
ణాదులఁబొలియించి మమ్ముఁగాపాడిన నీదయారసము మాపైఁ బ్రసరింప
జేయుము. నీవుగాకున్న మమ్మెవ్వరింకఁ గాపాడుదురు ?

ఉ. కినుకకునిద్రరాదు, భయకంపితమానస మూరడిల్లదా
ఘనసురరాజ్యసౌఖ్యములు గానఁగరా వటుయజ్ఞభాగముల్
వినుటకునైన లేవు బలువేడుక లేదు రమాపతీ ! జగం
బనయము కంసురాయడికి నక్కటచిక్కె తలంచిబ్రోవవే !

విష్ణు—పురందర శతానందులారా ! భూదేవి ! యూరడిల్లుఁడు.
నేనిదివఱకే యాలోచించియున్నవాఁడను. నారదునివలన నీవృత్తాంతము
లన్నెల్ల నెఱిఁగి యున్నాఁడను. నాభక్తులై భూలోకమున నుదయించిన
దేవకీ వసుదేవుల మనోరథము లీడేర్ప వారినందనుఁడనై శ్రీకృష్ణుఁడను
పేర భూమియందుదయించి మీకష్టముల బాపువాఁడను. మీరేమియు
నాలోచింపకుఁడు. కుమారా ! నాయంశమున నీయాదిశేషుఁడు బలభ
ద్రుఁడై జనించువాఁడు నీవీగీర్వాణసమూహంబు నంతయు యాదవులుగ
జనించునట్లుఁ జేయుము. ప్రేయసీ ! ఇందిరా ! యేమట్లూరకున్నదా
నవు ? నీసంకల్పమునఁగదా నామనోరథము లీడేరును ? నీవులేకున్న నాక
వతారములే ఘటిల్లఁజాలవు కావున నాకెంతయు నైదోడుగ నుండి యీ
దేవతల పరితాపము మాన్పుము. నీవు నందగోకులమున నందుని భార్య

యగు యశోదయందు జనింపుము. నీమాయచే నాకంసుని కనులగప్పి నన్నెటింగించి, నాటనుండి భూలోకమున శక్తిస్వరూపిణివై భక్తులపూజ లందుకొనుచుండుము మఱియు రుక్మిణివై జనించినా వామభాగమలంక రింపుము.

బ్రహ్మ—భాగ్యము. దేవతలారా? మనమీదేవదేవుని నింత ప్రార్థింతము. (అనుబంధము. 5 యవనిక పడును)

ప్రథమాంకము—ద్వితీయరంగము

మధురాపట్టణము — వివాహమంటపము.

(ఉగ్రసేనుడు, మంత్రులు, విప్రాదిసజ్జను లొకప్రక్కను, పౌరు లొకప్రక్కను కూర్చొనియుందురు. దేవకీవసుదేవులు పీఠమున కూర్చొని యుందురు. కంసుడు ప్రక్కన నిలచియుండును. బ్రాహ్మణులు మంత్రా దినియమముల నాచరించుచుందురు.)

కంస—బ్రాహ్మణులారా! చాలింపుడు మీ యధికప్రసంగ ముల! మంత్రులారా! యీబ్రాహ్మణులకు దగిన బహుమతులిచ్చి యనుపుడు.

గాలవ—కంసప్రభూ! నేను చిరకాలమునుండి మీపురోహితుడను. ఇట్టిలగ్నకాలమున నాకెక్కువ బహుమానము రావలయు.

కంస—అందునకే నీ కేబహుమానము నుసినాడు వాడలదు. ఊరక మాటాడకపొమ్ము.

గాలవ—చిత్తము.

బ్రాహ్మ—దేవా! నేనధ్యాపకుడను. నాకు—

కంస—వెఱ్ఱిబాపడా! నీ కేమిచెప్పుదా? నీకెక్కువబహుమానము వేఱ కావలయునా?—

బ్రాహ్మ—మహాస్వామీ? ఏమియువలదు.

ఉగ్రసేన—(దేవకియొద్దకువచ్చి) అమ్మాయీ! నేడు నీవు నీపతితోడగూడి యీడులేని మునమందుట మాకండ్లకని సంతసమే యగు. తల్లీ! నీపతియింట పరమ సాధ్వీగుణముల నెట్లు చూపెదవో, నీ సౌశీల్యము నెట్లు ప్రకటించెదవో, కులసతీ మహిమంబును వెలిపరచి పుట్టినింటికిని మెట్టినింటికిని యెన్నసలేని కీర్తినిఘటించెదవో? తనయా! పతినే దైవముగభావించి, పతిశుశ్రూషయే మోక్షమార్గముగ నెంచి, పరమపతివ్రతా శిరోమణివై వెలుగొందుము. అత్తమామలు గాంచిన మముగాంచినట్లు కడుగౌరవమున బరిచర్యజేయుము. మఱందులయెడ పుత్రవాత్సల్యముంచి వారిగుణముచే నరయుము. బంధువులయందు, సంపదకలిగినప్పుడును, వారికి బీదఱికము సంభవించినప్పుడును, సమభావనచేనహోదర ప్రేమంబును ఘటింపుము. దేవకీ! భర్తనీయెడ నెంత కోపించినను, యెంత దూషించినను, యెంత బాధించినను పతిభక్తిని మఱువకుము. భామలకు లోకమున పతియేదైవము; పతియేవ్రతము; పతియేతపము; పతియే సర్వధర్మములని వేదములు బోధించుచున్నవి. కావున పతిభక్తిపరాయణవై యుండుము. పతి శయనించిన తరువాత శయనించి, పతి నిద్రలేవకముందు నిద్రలేచి పతిభక్తిభావనమున మెలంగు కులాంగనలకు జపతపాదులన్నియు నిరర్థకముల గాదా! కుమారీ! రేపు ప్రొద్దుటముననే పయనము కావలయు. ఇన్నిదినములు పోషించితిమి. పెంచిపెద్దజేసితిమి. ఇప్పుడు నీపతివెంట బంపుచున్నారము. ఇక మమ్ములమఱచిపోకుమమ్మా. పుత్రికా వాత్సల్యమున నిన్ననుపలేకున్నను మన సనాతనధర్మముచే పుట్టినింట నుంచికొనగూడమిచే నిన్ను బంపుట కెంతయో మనసు రాయిజేసుకొని పంపుచున్నారము. అమ్మా! నిన్ను మేమెంత కోపించియుండినను మఱచిపొమ్మా. బుద్ధిగఱపుటకై యెంత శిక్షించియుండినను వానినెల్ల మనసుననుంచకుము. నిజజననీజనకుల నప్పుడప్పుడు స్మరింపుము. పోయిరమ్మా. మఱల పుత్రవతివై మధురాపట్ట

ణమును జేరుదువఁటలెమ్మా. మీయన్న కంసుఁడు నిన్నుఁ బదిలముగాఁ
వీడ్కొని రాఁగలఁడు.

సీ. ఘనభక్తినిండార కనియత్తమామల
కెలమిశుశ్రూషల సలుపుమమ్మ
పతినిదైవముగాఁగ భావించియెప్పుడు
పతియాజ్ఞ జవదాట వలవదమ్మ
తోడికోడండ్రనీ తోఁబుట్టువులఁబోలె
సుదతిరో! బలుప్రేమఁజూడుమమ్మ
పరిచారికలఁగన్న నిరుపేదలనుఁగన్న
కన్నపుత్రులఁబోలెఁ గాంచవమ్మ
గీ. అతిథిపూజలమదినెందు నరయుమమ్మ
పరుషభాషలనెప్పుడు పలుకకమ్మ
దేవకీ! మాకు సత్కీర్తి తేగదమ్మ
పోయిరావమ్మ శుభములపొందుమమ్మ!

వసుదేవా! ఈబిడ యేమియు తెలియని ముగ్ధ! బాల, కావున దీని గరుణచే నరయుము.

వసు—అయ్యా! తమయాజ్ఞ నతిమీరకవర్తించెద. గృహస్థాశ్రమ ధర్మములఁ గొన్నిఁటి మిమ్ముఁబోలు ధర్మజ్ఞులవలన వినియున్నాఁడను మీయుపకారము నే నెన్నఁడును మఱువను.

చ. కరుణను బ్రోచితయ్య, యుపకారము మీఱెఁగదయ్య, నీవునా
దరమున కన్యనిచ్చి గృహదానము చేసితివయ్య, నీకృపన్
మఱతునటయ్య? నీతనయ మన్నన ప్రేమను గాంతునయ్య మ
మ్మిరువుర నాశిషంబులను నిచ్చి మహోన్నతిఁ బ్రోవుమయ్యరో.

దేవ—అయ్యా! మీయుపదేశము నన్నెంతయు కృతార్థునఁ జేసెను. నేనెటు మిము బాసిపోవగలను! ఆత్మసుఖంబుల నించుకైన గణింపక, యాయాసముల లెక్కింపక, కడుప్రేమచే పోషించి, విద్యా

బుద్ధులనేర్పిన జనకులబాసి యెట్లుపోవుదును? తండ్రీ! నేనింతయు పుట్టినది మొదలు పెంచుచున్న నాముద్దులజింక గర్భవతిగా నున్నదిగదా దానినెట్లు విడచిపోవుదును? ఓసఖులారా! రాయంచలారా! నాకిక శెలవియ్యుఁడు.

సీ. కరుణఁ గ్రొత్తగ నన్నింతకాలఁబుపాలించి
దయనుపెంచిన తల్లిదండ్రులార
తోడునీడలబోలె తోఁబుట్టువులబోలె
నను బాయని సఖీజనంబులార
నే భుజించినగాని నిర్మలదాడిమీ
ఫలములగొనని యోచిలుకలార
సరసయానమ్ము నేర్పుల నాకబోధించి
నలరించు నోరాజహంసలార

గీ. నేను మిము బాసి పతియింటి కేగుదాన
మనసు మఱువంగవలదు నోమాన్యులార
హరిణశిశులార సుమలార యమలులార
వేగ నాకిక సెలవిచ్చి పనుపుఁడయ్య.

గర్గ—కుమారీ! మఱల కొలఁదికాలములోనే నిన్నుఁగాంచెదముగదా? యోచింపకుము. నీ పెంపుడు జింక ప్రసవించిన వెంటనే నీకావృత్తాంతము దెలియఁజేసెదను లెమ్మా. శుభముగ పోయిరమ్మా. మాగురువులకును పూజనీయులగు వారికందరికిని నమస్కరింపుము. నీవును జక్కనికుమారునితోఁగూడి నీజింకనాదరింతువుగాక లెమ్మా.

దేవకి—(అందఱికిని నమస్కరించును, ఆశీర్వదింతురు.) అనుబంధము. 4

ప్రథమాంకము.

-:తృతీయరంగము—అరణ్యము:-

(ప్రవేశము; కంసుడు సైన్యముతో. రథముపై దేవకీవసుదేవులు.)

(అనుబంధము 5)

కంస—సైనికులారా! మీమీశిబిరముల నచ్చటనేనిలుపుడు. ఇదె మధ్యాహ్నము కావచ్చెను. చండభానుడు చండతరకిరణంబులై పాంథులను, వనచరబృందములను నెంతయు బాధింపజొచ్చెను. ఆతపము కనులకు మిఱుమిట్లుగొలుపుచు తేఱిచూడరాకయున్నది సమస్తదిశలు శూన్యములై కానవచ్చుచున్నవి. యెండమావులు తమనడబెడంగుచే పైపైఁబాఱుచు బాటసారులనంతయు వంచించుచున్నవి. కానిమ్ము, ఈ సూర్యుడు మిగులనేగ టెక్కి మింటవిఱ్ఱవీగుచున్నవాడు. తొల్లిహిరణ్యకశిపు రావణాదులు వాని కండకావరమణచియున్నను మిడిదేరి మఱల మఱల "మత్సమోనాస్తి" యని నన్నింతయైన లెక్కగొనకున్నవాడు. మీమీ రథతురగ పదాతుల నందలి విస్తార వృక్షచ్ఛాయలయందు విడియున్నట్లుచేయుడు. వెనుక వచ్చుచున్న రథముననున్న దేవకీవసుదేవుల నదెయక్కడ గాన్పించుచున్న లేమావి కాంతారమున నుంచి వారికినను నగు నుపచారములఁ జేయతగిన సేవకుల నియోగింపుడు. నాశిబిరము సైతము వారివిడిది దాపుననుండునట్లు చేయుడు. పొండు. నేనీవృక్షచ్ఛాయలఁ గొంచెము విశ్రమించివచ్చెదను.

సైనికులు—భాగ్యము. (నిష్క్రమము.)

కంస—ఆహా! నాపేరు విన్నమాత్రమున సకల గీర్వాణబృందమదే జగత్ప్రళయమని భావింతురు. ఇఁక భూలోకమన్ననో నాకరతలమునకుఁజిక్కి సముద్రమందలి తరంగములవలె తల్లడిల్లుచున్నది. ఆ దేవేంద్రునిఁ గడతేర్ప వలయునని యతి దృఢప్రయత్నముల నేఁజేసియున్నను నావిష్ణువు వానికిసైదోడుగ నుండుటచేత నాయుద్యమమంతటితో నెరవేరదయ్యె. ఇంక నచిరకాలములో మొదట నాహరిని హరించుటకై

దండమువెడల వలయునని యున్నవాఁడ. అపుడింద్రుఁడు మృతప్రాయుడే
కాఁగలఁడు. ఏపరాక్రమముచేత గాని కార్యము నెరవేర్చిన గదా పురుష
సింహుఁడనబోలుదు? అయినను, నన్ను లోకులందఱు దుష్టకర్ముడని పరి
పరినిందింతురు. నాచేష్టలవలనకై నాయెదుట నాడకున్నను లోలోన
నొచ్చుకొనుచు నన్నెంతయో నాడికొందురు. వనరికొననీ. శునకము
కూతలు సింగంబును ప్రతాపించునే? ఇఁక నాముసలితండ్రియో ఇది
ధర్మము, ఇదియధర్మము, న్యాయము, అన్యాయమని ఎప్పుడుచూచినను
మూలనుఁగూర్చొని వదరుచుండును. ధర్మమనఁగనేమి? అధర్మమనఁగ
నేమి? మంచిమాటలకు మామిడికాయలు రాలునే? మత్తేభేంద్రపరం
పరలపై నురికిన హర్యక్షంబు పగిది లోకులపై నెత్తి కసిదీర చెండాడి,
బాధించి, వేధించి, సంహరించి, తల్లడిల్లునట్లు చేసినఁగదా కంసుడన్న
లోకంబు లన్నియు నిర్విణ్ణములగును? "ఏనకేనాప్యుపాయేన ప్రసిద్ధః
పురుషోభవ" యనిగదా నీతిశాస్త్రము ఘోషించుచున్నది! (లోన:
అనుబంధము 6.) ఆహా! ఇదియేమి? నారదుఁడు వచ్చుచున్నట్లున్నది-
రాని చూచెదనుగాక. (ప్రవే: నారదుడు. అను: 7)

నార—ఆహా! ఏమి యీకంసుఁడు క్రోధానలమూర్తియైయున్న
వాఁడు! వీనితో మాట్లాడవలయునన్న భయమగుచున్నది. అయ్యైన నా
కార్యము సఫలమగుటెట్లు? కాని. (అనుబంధము: 8)

కంస—నారదా? రమ్ము. కూర్చొనుము. (అనఁగా నారదుఁడు
దూరముగా కూర్చొనును.) నారదా! సమీపమునకు రమ్ము.

నార—కంసరాజేంద్రా! దూర మేమియు లేదు. ఇక్కడనే
యుండెదను. నీకు సేమమా?

కంస—"సేమమా?" ఏమిట్లడిగెదవు? క్షేమమునుగాక అక్షేమము
గలిగించువాఁడెవఁడు?

నార—భాగ్యము. ఇంకొకమారి యడుగను. ఏమి కడుసంతోష
ముతో కూర్చొనియున్నావు?

కంస—నారదా! సంతోషము నాయదిగాక యింకొకరికి గలుగునా?

నార—నిజము. సంతోష మొక్కటియేగాదు. ప్రపంచమే నీయది. కాని యెచ్చటికి నీప్రయాణము?

కంస—నాచెలియలగు దేవకిని యామె పతియగు వసుదేవుని పురముఁజేర్చి వచ్చెదను.

నార—(నవ్వును.)

కంస—నారదా! ఏమి నవ్వెదవు?

నార—నవ్వువచ్చిన నవ్వితిని.

కంస—అకారణ హాస్యమా?

నార—అకారణమేల? సకారణమే.

కంస—ఏమది కారణము?

నార—నీవుగాకపోయిన నీబుద్ధి.

కంస—నాబుద్ధియా?

నార—అదియుగాకపోయిన నీయవివేకము.

కంస—నారదా! ఏమినీమాటలుచిత్రముగానున్నవి! నాయవివేకమేమి?

నార—చంపుపగవానినిఁ తానె వెతకికొనిపోవుట యవివేకము కాదా?

కంస—నాకు పగవాఁడెవఁడు?

నార—ఇంకెవ్వరు? నీచెలియలగు దేవకియే!

కంస—నాచెలియలు నాకు పగవాయి యెట్లు?

నార—ఆమెకాకున్న నామెగర్భమున జనించు నష్టమ పుత్రుఁడు నీకు పగవాఁడు కాగలఁడు.

కంస—నారదా! మానవుఁడనఁగ నేమి? నాకు శత్రువనఁగ నేమి? పురందరాదులు తమయాండ్ర మంగళసూత్రముల చేతనుంచుకొని య

నవరతము నన్ను స్మరించు చుందురు. నిర్భీతిగ చెలరేగి భువనసముద యంబుల నదమద మొనర్చు నీమత్తగజేంద్రమునకు నంకుశముగాని గల్పించితివా? నీబుద్ధి నీ స్వాధీనమందున్నట్లు లేదు.

నార—నాకు బుద్ధి స్వాధీనములేదా? నీయదృష్టము నీకు స్వాధీనమున లేదా? నీకుశత్రువై జనించువాఁడు మానవుఁడనుకొంటివా? అతడు మానవుఁడుకాఁడు. రాక్షసుఁడుకాఁడు. వాచామగోచరుఁడు. దుష్టశిక్షకుఁడు. శిష్టరక్షకుఁడు. వేదాంతవేద్యుఁడు. దేవుఁడు. నీకొఱకయ్యే మీ దేవకిగర్భమున జనించువాఁడు.

కంస—వాని పేరేమ్యది! వాఁడేల నాకొఱకై జనించును? సవిస్తరముగాఁ దెల్పుము.

నార—నాకు దీర్ఘసంభాషణమునకు నవకాశము లేదు. నేను బ్రహ్మలోకమునకు పితామహునిఁ జూచుటకేగవలయు. ఒక్కరహస్యము దెల్పెద వినుము. ఏమన, దేవతలందఱు నారాయణునితో మొరపెట్టుకొనఁగా నా దేవదేవుఁడు నిన్నును, నిన్నుఁబోలిన వారిని సంహరించుటకై నీసహోదరీమణియగు దేవకి గర్భమున జనించువాఁడఁట. నేను మొన్ననే వైకుంఠమున నీయుదంతము వింటిని. విన్నసంగతి నీకుఁజెప్పితిని.

కంస—నారదా! నన్ను బెదరించెదవా! నారాయణుఁడా నన్ను సంహరించువాఁడు? వాఁడు చెప్పినమాత్రముననే యీ కర్ణకఠోరములగు మాటలు నీవెట్లు వింటివి? నీవును నాప్రతిపక్షులతోఁ జేరితివా? నీకేల బుద్ధిచాలదయ్యె? అప్పుడే యఃజలమృగమగు కేశవునికి మదీయ ప్రతాప ప్రభావంబు నేల యెఱిఁగింపక పోయితివి? నిన్నుపేక్షించినందుకు గదా నీవింత నిర్లక్ష్యభావమున సంచరించెదవు! (అను: 9.)

సీ. క్రతుసంతతులనాఁపి వ్రతసంతతులనాఁపి
ఘనతతిమించుట యింతకనెనో లేదో?
కలవాణులనమించు లలనామణులమించి
వెలనారులనుసేత వినెనో లేదో!

ఖలవాదములమీఱి యిలవేదములదారి
నడఁగింప బలువంతపడెనో లేదో?
ఆఁపోఁద జనబృందముల నందఱాసట్టి
యిడుములఁబడద్రోయ నెంచఁగలేదో?

గీ. నన్నుఁగన్నాఁడె? యేమంచునన్నవాఁడొ?
తెలియకన్నాఁడొ తెలిసియే పలికినాఁడొ?
పుట్టనున్నాఁడొ? యిపుఁడు హరి పుట్ట లేదొ?
బుద్ధిచెప్పుము నారదా! యుద్ధమేల?

నార—అయ్యో! ఇది యేమి గ్రహచారము నాకు? చెప్పవచ్చిన మీఁదు నన్నే కోపించుచున్నవాఁడు. ప్రతాపశిరోమణీ! నావలన తప్పేమియు లేదు. నేనావిష్ణువుతో నీవిషయమంతయు స్తోత్రముఁజేసి చెప్పియున్నాను. నీమహిమయట్టివానికిఁ దెలియునా?

చ. జలమటువానియిల్లు జలశాయియటఁ మఱివానియాలునా
జలజభవుండటఁ సుతుఁడు సారజలంబఁట వానియంగమా
జలజవినేత్రుఁడా జలవిహారుఁడు నీకును విక్రమంబునఁ
దెలియఁగఁజాలునే మదిని దివ్యపరాక్రమకంసచంద్రమా.

కంస—భళిరే నారదా! నీవుకదా నామెచ్చునకు వచ్చువాఁడవు.

నార—నేనిఁక వెడలివచ్చెదను. (అను 10 నిష్క్ర—)

కంస—ఆహా! నేఁడెట్టి యుదంతము వినఁగంటిని? ఇన్నిదినములు సముచితవిఖ్యాతిమై లోకశాసనమును కొనవ్రేలియందిడుకొని సకల రాజరాజకిరీటమణివిద్యోతితపాదారవిందుఁడనై యున్న నాకు నేఁడుకర్ణకంటకములగు "శత్రు" వనురెండక్షరములు వినఁగలిగెగా? అందును నెందో యెచ్చటనో కాక నాప్రియసోదరియందు నాశాత్రవుఁడుదయించుచున్న నిదియేమి విపరీతమనవలయు! ఆగీర్వాణులు తన సన్నిధానమున మొఱయిడినమాత్రముననే యానారాయణుఁడు నన్ను సంహరింప సమశక్తుఁగా? వాని నామిత్రు లిదివరకే సమయించియుండిన నాకింత భీతి

యుండదుగదా! లేక నారదుఁడేమైన నాకెనలేని భయభ్రాంతిగలిగించు
టకై యీకల్పనాకథను పన్నియుండునా? ఇట్టి యపోహవార్త కల్పిం
చుటకతని కేమియక్కర? ఇదియథార్థమనుటకు సందియము లేదు. ఆహా!
ఈదురంత శాత్రవచింతా రోగము కుదుర్చుకొన్నగదా నామదికించుక
యూరటగలుగును? నేనిప్పుడే నాశత్రుసర్పమునకాధారమగు నా దేవకీ
వల్మీకమునట్టి ధ్వంసముఁజేసి నామనశ్చింత బాపికొందునా? అయ్యో!
నాకెట్టిపాపబుద్ధి కలిగెను? నాకుఁ దోఁబుట్టువై నేకడుగారాబమున బెంచిన
చెలియలై నేనెంతయుఁగూర్చు సోదరియైన మా దేవకిని నేను కడతేర్పవ
లయుననెడిబుద్ధి కలిగెగా? అకటా! యెంతపాపమున కొడిగట్టితిని! ఔరా!
ఈతుచ్ఛమగు పిచ్చిపామరమను విషమును వెదఁజల్లి నాజీవితమును పాపం
జేసికొనబోలునా? చెల్లెలగుఁగాక తల్లియగుగాక. తన యాపదలకు మూ
లమగు వస్తువును పరిమార్పకుండుట ధీమంతునిలక్షణమగునా? కట్టా!
నాయొక్కని మనుగడకై యెవరో చెప్పిన యొకకల్ల వృత్తాంతమును విని
నాముద్దుసోదరిని ఖండింపబూనుట యగునే? ఆవెతకై నాతల్లిదండ్రులో
కఠినమైన సహింపగలుగుదురే? నారదునివాక్కులు సత్యములైనను నాశ
త్రువును తుదముట్టించుటకై వేఱొకయుపాయముగలుగదా? (కొంచె
మాలోచించి) ఆహా! వేఱేమియు నాలోచన పాల్పడదుగదా? ఏమిసే
యుదు? ఔరా! దాక్షిణ్యమునుఁ గరుణను యోచించిన ప్రయోజనముం
డునే? మాయింటనుంచక పరునియింటికిఁబంప యోగ్యమైన యొక యాడ
పడుచుకై తుదలేనిదుఃఖసాగరమును నీదవలయునా? ఇతరులయింటికిఁబం
పుటకు మారుగా నాయమునియింటికే పంపెదనుగాక. నాకెంతయు బల్లె
ముఁబోచె బాధించుచెల్లెలున్ననేమి? చన్ననేమి? ఇదియేనిర్ధారము. ము
న్ముందు రానున్న నాప్రాభవకీర్తిచంద్రిక కంతరాయకరధ్వాంతసముదయ
మేమివచ్చినను మేరుమందరము లడ్డపడినను మహత్కార్యసాహసమును
వదలను, మానను. హీనములై మానవుని యభ్యుదయలక్ష్మీలతాలవిత్ర
ములై ప్రసిద్ధిబాలికా విషప్రాయములైయొప్పు కరుణా, దాక్షిణ్య, ప్రే

ములను తుచ్ఛభూతములను మదీయధైర్య విజ్ఞానఖడ్గంబుచే నాశనమొన ర్చెదను. కార్యసాఫల్యసంతోషరాజ్యమేలెదను. శౌర్యసాహస పరాక్ర మములను కరతలామలకముగాఁ గొనెదను. దిఙ్నభోంతరాళంబులనెందు ను కంసుడను నామమంత్రంబునఁ జాటెదను. సకల గీర్వాణస్తోమంబుల దుపద్యమంబుల నాపాదాహతి నలచెదను. మత్క్రోధ ప్రళయానల జ్వాలలకు నీభువనంబుల నాహుతిఁ జేసెదను. ఇదే వెళ్ళెదను.

(అను. 11—సభసముగ నిష్క్రమము)

తురీయరంగము—అదేయాస్యము

(ఒక వృక్షచ్ఛాయయందు దేవకీ వసుదేవులు కూర్చొనియుందురు)

(అనుబంధము 12)

వసు—ప్రియసఖీ! దేవకీ! చూచితివే యీకాంతారము? నాయప యిలకు నెంతయో సంతసంగొలుపుచున్నది. ఈగిరికందరములనుండి ప్రవ హించెడి శెలయేర్లు తమ జలబిందువులచే మార్గశ్రాంతులకు కడుంగడు శీతల సుఖమొసంగుచున్నవిగదా? లోకమున బుద్ధిశక్తిలేని యచేతనపదార్థ ములే పరోపకార మొనర్చి తాముకటికటాలపడియైనను ప్రజలకు సంతస ముఁగలిగించుచుండ నీలోకులెంతయేని పరోపకారమునకు బూనరు గదా?

దేవ—నాథా! నిజము. లోకమున దైవమిచ్చిన బుద్ధిగలవారి కంటె బుద్ధిలేని వస్తువులే మేలుగాఁ దోచుచున్నవి. అంతయేల? మన మిప్పుడు కూర్చొనియున్న మఱ్ఱివృక్షమునుఁ జూడుము. మనము మధు రాపట్టణమునుండి యెంతదవ్వరుదెంచినను మనకు మార్గాయాసము నింతేనిఁ దోపనీయక ఘోరసూర్యునిఁ రాయిడికిఁ దనపర్ణములసాచి మన లను గాపాడుచున్నది.

వసు—బాగుగానుగ్గడించితివి. రమణీ! సూర్యుఁడపరాంబుధిఁ గ్రుంకుచున్నవాఁడు కంటివే?

సీ. అపరదిక్కామినీ విప్పుల కేశభరంబు
పైనొప్పు నరుణంపు పద్మమనఁగ
గగనరామామణి సొగసౌను మొగమ్ముపైఁ
బొలుపారు కుంకుమబొట్టనఁగ
భూసతి కనకాద్రి పుత్త్రికునాడింప
పట్టఁగట్టిన కెంపుపతకమనఁగ
దేవాంగనలుచూడ దివియందుకట్టిన
ముద్దారు మాణిక్యముకురమనఁగ
గీ. సర్వకాలంబు తెలిపెడి చక్రమనఁగ
మంత్రయోగులు పూజించు యంత్రమనఁగ
నరగుబలు కెంపు దీప్తుల భరణియనఁగ
పశ్చిమాంబుధి గ్రుంకెడు భానుఁగంటె.

దేవ—ఔను. అప్పుడే సాంధ్యరాగము కనుపించుచున్నది.

వసు—ఇఁక మనము పయనముసాగించుట మేలనితోఁచుచున్నది. ఏల మీయన్న కంసుఁడింకను రాలేదు?

దేవ—(అటునిటుచూచి) అదిగో! దూరమున వచ్చుచున్నట్లున్నది.

(ప్రవేశము కంసుఁడు ఖడ్గమెత్తి మహాకోపముతో పాడుచు)

(అను 13-కంసుఁడు దేవకీదేవిని జడపట్టి యీడ్చి ఖడ్గముపై కెత్తి చంపఁబ్రయత్నించును. వసుదేవుఁడు దిగ్భ్రాంతుఁడగును.)

దేవ—(గడగడ వణకుచు) అన్నా! అయ్యో! అయ్యో! ఏమి నన్నుఁజంపసాహసించితివి?

కంస—నీవు చెల్లెలైననేమి? నీగర్భకుహరమునుండి నాకు శత్రుఁడగువాఁడొకఁడు జనింపగలఁడఁట. కావున నిన్ను సంహరించి శాత్రవబాధలేకుండఁ జేసుకొనియెద,

దేవ—అన్నా! ఎవరుచెప్పిరి? ఏ బాలిశుఁడు చెప్పెను? అట్టివానిమాట విని నన్ను సంహరింపఁజూచెదవా? (అనుబంధము 14)

కంస—ఎవ్వరైననేల? ఎవ్వరో యాకసమునుండి చెప్పియున్నారు. నేనేమిసేయుదు? నీప్రాప్తి యిట్లున్నది. నిన్ను మానను. (అని ఖడ్గము పైకెత్తును. దేవకి "నాథా; నాథా" యని మూర్ఛవోవును.)

వసు—బావా! ఏమి యీ విపరీతము? నీ ముద్దుసోదరిని సంహరింపఁజూచెదవే? ఇప్పుడేగదా, యతి సంతోషమున నన్నిమ్ముపురిని సమాపజేర్చుటకై నీతండ్రి నిన్నంపెను? ఇంతలోనెట్టి దురుసున నీకిట్టి దుర్బుద్ధి రాఁజెల్లునే? ఇదెక్కడిమాట? అబద్ధములుమాటలనా నీవు నమ్మునది? అట్టి మాటలకై యెంత ఘోరకృత్యముఁ జేయఁబాల్పడితివి? అయ్యో! అన్నవైననీవు చెల్లెలికిమాడలిచ్చుటో వస్త్రములనొసంగుటో, కనకభూషణంబులర్పించుటో, యినన్నియుమాని వానికన్నిఁటికిని ప్రతిఫలముగా నీచేత యీ సుకుమారికంఠంబు ద్రెంపజూచెదవా?

ఉ. అన్నవునీవు చెల్లెలికినక్కటమాడలు చీరలిచ్చుటో!
మన్ననసేయుటో, మధురమంజులభాషల నాదరించుటో
మిన్నులమ్రోఁతలే నిజములేలని చంపకుమన్న, మానిరా
వన్న, సహింపుమన్న, తగదన్న, వధింపకుమన్న వేడెదన్

కంస—ఛీ! వేమాటలేల? తన్ను బాధించు పగవాఁడు జనించుచుండ నేను దానికియ్యకొని వానిఁగడతేర్చుసాహసోద్యమము జేయక యూరకుండుదునంటివా? కావున నవశ్యమీమెను వధించెదను. నీవేమి చెప్పునది.

వసు—(కంసుని చేతులుబట్టుకొని) కంసరాజేంద్రా! నామాటలాలించి పిదప నీయిష్టమువచ్చినట్లుచేయుము. మేమిద్దరము నీచేతిలోని వారమేగదా? మృత్యువనునది వచ్చువేళ యెవ్వరడ్డపడినను రాకమానదు. రానివేళ యెందఱెందఱు దానిని బ్రోత్సాహపఱచినను రాఁజాలదు. ఇట్టి దానికై స్త్రీహత్యాపాతకమునకు నిన్నుఁబోలు వివేకశిఖామణులొడిగ

ట్టుదురే? అందును మెందో యూరుపేరులేని సామాన్యకామినినిఁ జంపు
టయా? ఏకోదరమున రక్తము సర్ధముగాఁ బంచుకొని నీమేనితోఁ బుట్టిన
నీసహోదరినిఁ జంపుటయే? అయ్యో! యిట్టినెడగుమాటల విశ్వసించితివే!
యెవరోయొకరు ప్రమాణపద్ధతిలేక, కారణముఁ జెప్పక, వ్యర్థప్రలాపంబు
లాడిన మాత్రమునసే యామాటలు వేదవాక్యములనుకొని "నాకొక
శత్రువు జనించు" నని భవాదృశధీరశేఖామణి పరితపింపఁబోలునే? అట్టిశ
త్రువు జనించుననియే నమ్ముదము. అట్టివానితో సమసంగ్రామంబున హో
రాహోరిపోరాడి శాత్రవునిఁ దునుమాడి జగన్నుతమైన కీర్తిగని పడ
యుటగదా ధీరశిఖామణుల కెనలేని భూషణము? ఆ చెప్పినవారిమాటలు
తథ్యములని దేనిఁబట్టి నమ్మవలయు? అట్టి సందేహాస్పద దుర్భాషలను
చెవినిడి కన్నులార మన్నింపుమని వేడెడి నీచిన్ని చెలియలిని కన్నకు
వధింపనెంచుట నీకు పిదప పశ్చాత్తాపముఁ గలుగఁజేయదా? కావున నీ
కార్యము మానుము. వివేకము తెచ్చుకొనుము. క్రోధముచే జేసిన కార్య
మెట్టివానికైన వగపు కలుగక మానదు.

మ. చెలియల్, కన్నెయ, ముగ్ధబాలు, అబల, నెమ్మోముఁ జింతించు ని
ర్ఘృల, దీనిన్ బయలాటపు మాటలకునై మర్యాదపోఁగొట్టి, స
త్కులజాతుండవు, పుణ్యమూర్తివకటా, కోపంబుపాపంబు నె
చ్చెలినోహో తెగవేయ పాడియగునే చింతించు భోజేశ్వరా!

కంస—వసుదేవా! నాకానీతినేర్పెదవు? స్త్రీయట్టివారికి యిదివేపు
రకు నీతినేనేర్చెదను. బయలాటపు వాక్యములని యెంచకుము. చెప్పినవేవల
యునన్నఁ జెప్పెదను. ఆ నారదమహామునీంద్రుఁడే యీ యుదంతము నాకు
దెలిపెను. ఇది విశ్వసనీయమో యవిశ్వసనీయమో నీవే తెలిసికొనుము.
ఎక్కడిచెల్లెలు? కార్యసాధకులగు వారికి బంధు వావి వరుసలు మానావ
మానములు నెంచనగునే? ఇట్టి యొక యాడుదానికై చింతించిన నా
ప్రాభవ జీవిత ఫలవృక్ష మంతటితో నశింపదా? పొమ్మున్నారిక.

వసు—ఆహా! నీయట్టి నీతి నీయట్టివారికే తెలియును. తల్లి, తం

డ్రి, చెల్లెలు, అన్న, తమ్ములని భేదములేక చరించు మహనీయునకు నేనేమి చెప్పగలను? ఇప్పుడు శత్రుబాధకు తాళలేనివాఁడవు రేపుయమదండధరుని బాధకెట్లు తాళుదువు? కటిక తాయిదైన నీఘోరకృత్యమునుఁ జూచి మార్దవము వహించునుగాని నీమానసము మార్దవము వహింపదయ్యె. ఈధరణీరాజ్యము శాశ్వతమని నమ్మికొని, ఘోర రౌరవనరకదాయకమని యెంచక, పరమ హేయ హింసాకార్యమని గణింపక, దీనిఁగాంచిన నీతలిదండ్రుల మనస్సంతాపదవానలంబు నించుకయైన శంకింపక, చెలువారు నిండు సిరిమంపుచుట్టములలో నెక్కుడగు గారాబు తోఁబుట్టువేయని యెక్కింతె సంశయింపక, మహాపాతకావాచ్య నిందాకృత్యమని గణింపక, సకలజన భూషణాయమానంబగు కమనీయాకారసంబును మదినింతేనిఁ గొనక, దురాశాపిశాచావేశితుఁడవై కన్నుమిన్ను గానక, యిస్మదీయ నీతివాక్యంబులఁ బాటింపక, కట్టా! యంతకంతకు దుర్మదక్రిధావిష్టుఁడవై, "పాహి" యని దీనయై పాదంబులపైఁబడిన పరమ సాధ్వీమతల్లియగు నీచెల్లెలినిఁ జంప నెంచితివే? నీరాజ్యమును, నీపరిమును, నీసంపదయు, నీదేహప్రాణంబులును స్థిరంబులని నమ్మితివా? ఇవి నీవెంటవచ్చునా? మాంధాత హరిశ్చంద్రాదు లెందరీభూమి నేలిరి. వారికక్కఱైన నీభూమిని వెంటఁగట్టుకొని పోవలేదు గాని నీవుమాత్రమీసకల భూమండలము నెచ్చటనుఁ గదలాడకుంట నీవెంటబెట్టుకొని పోయెదవు గాబోలు!

సీ. నిరతసత్యప్రౌఢి ధరణినేలిన హరిశ్చంద్రుఁ
డీధరబాసి చనఁగలేడె?
ఎల్లలోకములేలి యెసఁగుశ్రీ నలరాజు
తనవెంట భూమినిఁ గొనుచుచనెనె?
కృతయుగంబున కలంకృతిఁజేయుమాంధాత
శిరిమూటగట్టుక నరుగఁగనెనె?
జలధి సేతువుఁగట్టి యలరారు శ్రీరాముఁ
డుర్విపై నిప్పుడు నున్నవాఁడె?

గీ. ఎందఱెందఱో రాజులు నేగినారు
ఒక్కరును వెంటగొనిపోవ రుర్వితలము
నీవు మాత్రము రాజ్యంబు నీదు సిరియు
తలను కట్టుక పోదువొ ధర్మహృదయ.

ఎవ్వరులేరని నిర్జనారణ్య ప్రదేశమునియు నెంచి నీవెంట నమ్మివచ్చిన చుట్టంబుల నట్టేటదోసెదవే? నీవు బలిష్ఠుండవైనం గానిమ్ము. నీకు నేవెఱువను. ధర్మపద్ధతిని నీతిమార్గమును చెప్పకమానను. ఇంతకు మీఁదివచ్చిన మాయిరువురి ప్రాణంబులుగదా నీవుకోరెదవు? అవి తృణప్రాయములు. నేనుగాకున్న మఱియన్యులైన చనగలరు. వారికేమి చేసెదవు? నా మాట లిప్పుడేల గ్రహించెదవు? పరలోకంబున యమయాతనలఁబడి ప్రాణంబులుపోక పరితపించి తనకులాభమనప్పుడైన యెఱుంగగలవు. ఈపాపకార్యము నీవొక్కఁడవాచరించినను, యెవ్వరెఱుంగకుందురని యోచింపకుము. సత్యమార్గ మవలంబించిన సూర్యచంద్రులును సకలదిక్పాలురును ధర్మదేవతలైన నెఱుంగరా? కానిమ్ము. నమ్మినవారిని వధింపుము.

సీ. నమ్మివచ్చినవారి నట్టడివినిఁ జంప
తెలియ దెవ్వరికంచుఁ దలఁపకయ్య
కలుషకార్యముఁ గోరి, చలియించి తపియించి
దీపించు ఖడ్గంబు తెలియలేదె
నీచేతకార్యముల్ నిత్యంబు చేయించు
తొలిజన్మకర్మంబు తెలియలేదె
జగముల రక్షించి సర్వంబు భరియించు
గల ధర్మదేవత తెలియలేదె

తే. గీ. పరగ నీయాత్మ, నాయాత్మ, పావనాత్మ,
నిత్యజీవాత్మ, సగుణాత్మ, నిర్గుణాత్మ
అఖిలదేవాత్మ, సత్యాత్మ, అంతరాత్మ
నిరతకాలాత్మ, పరమాత్మ, యెఱుఁగలేఁడె.

కంస— ఈగుడ్డిబెదరింపులకు నేబెదరెదననిసలంచితివా? చాటలు గొట్టి పిల్లలబెదరించుట యెన్నఁడ నేర్చుకొంటివి? యముఁడఁట! నరకమఁట! వాఁడెవఁడు? క్రొత్తయముఁడా? పాతయముఁడా? మత్తోగ్రక్రోధ వీక్షణముల బరితపించుచు నేఁజెప్పినట్లు మదీయ శాసనముఁ వర్తించు యముని నా నాముందరఁగానియూరకనృ? ఆయమునకు యముఁడను నేనుకానా? ఇఁక పేలిన ప్రాణములు దక్కవు. నాశత్రువును నేలఁబెట్టి కాలరాచుట నాకెంతయుఁ గర్తవ్యము. దానికై యెట్టిసాహసమైనఁ జేసెదను. ఊరక నిష్ప్రయోజనముగ స్త్రీని వధించెద ననకొంటివా? యోచించి యోచించి యెందును దాఁకఁగానక నాకొక దుర్నివారుఁడగు శత్రువుఁ డుదయించుట కెంతయు సహింపజాలక యిట్టి సహోదరీ మారణకృత్యమునకు సాహసించితిఁగాక యిట్టివివేకము తెలియక కాదు. ఏమో బంధువని నీనీచసల్లాపముల వినఁగలిగితిఁగాక నాయశక్తియని యెంచకుము.

వసు—(స్వ.) ఏమో మార్గమునకు వచ్చుచున్నట్లున్నది. చూచెదగాక. (ప్ర.) కంస రాజేంద్రా! ఇదొక్కటియే నీకును నాకునుఁ బ్రథమపరీక్షణము. నీకు శాత్రవబాధ లేకుండునట్లును సహోదరీ మారణపాపము రాకుండునట్లును నేనొక్క చిన్ని యుపాయముఁ జెప్పెద. అప్పుడైనను నీవు చేయునది ధర్మమో యధర్మమో బయలుపడగలదు.

కంస—చెప్పుము. తొలుతఁజెప్పుము. మదీయ ఖడ్గధార దుర్వారప్రతిపక్ష కంఠసీమయందు దునుపబడి విజయలక్ష్మిని చేకొనుటకై యెదురుచూచుచున్నది గాని చేతగాని యొక్కయబలను చక్కాడి లోకమున సాటిలేని యపకీర్తి నొందుటకై వేచియున్న దనుకొనకుము. ఏదియా యుపాయము? వచింపుము. నిర్భీతిగ వచింపుము.

వసు—ఇట్లనుగుము. యుక్తియున్నఁగైకొనుము. మూర్ఖ్యముమాత్రము వదలుము. నీచెలియలి యష్టమగర్భముగదా నిన్ను సంహరించునని నారదుఁడు చెప్పెనని చెప్పితివి?

కంస—అష్టమగర్భమనియే చెప్పినట్లున్నది; (యోచించి) కాని యది దృఢమని నమ్మఁజాలను. కావున నేగర్భమైనను సరియే.

వసు—కానిమ్ము. అయిన నీమెకు జనించు ప్రతి శిశువును జనించిన వెంటనే నీకప్పగించెదము. నీవేమైనఁ జేసికొనుము. ఇంతకై నీచెలియలిని వధించునంత యావశ్యకతయేమి?

కంస—సరియే. (కొంచెమాలోచించి) నీయుపాయము బాగుగనేయున్నది. అయిన మీరాశిశువులఁ దప్పక నిత్తురనుటకే మున్నత్తరవాదము? కావున నిది యెన్నఁటికిని సరిపడదు.

వసు—అంతయేల? అంతవఱకు మేమిఱువురము నీభవనముననే యుందుము.

కంస—ఓహో. గ్రహచార సమయమున నెవ్వరికెట్టి బుద్ధికలుగునో యెవ్వ రెఱుఁగుదురు?

మ. తనయుఁడు మిత్తినెంచు, తనధర్మపు పత్ని యెయేనగించు, తా
జనకుఁడె మోసగించు, సహజాతుఁడు దుడంగ మెంచుతన్నుగాం
చినజననయిత్రి శత్రువయి చిక్కులబెంచు, విరోధకాలముఁ
దనరిన వేళ బంధువుల తాల్మిని నమ్మగరాదు ధారుణిన్

కార్యముపట్ల నేను యడమచేతిని కుడిచేతిని నమ్మువాఁడనుగాను. అందును మీరా ముదుసలియగు నుగ్రసేనునితో మొఱబెట్టుకొంటిరా నాకార్యమంతయు విఫలమగును. కావున నెనమండ్రు పుత్త్రులను ప్రసవించువఱకు నరాత్రము మిమ్ము కారాగృహమున నుంచెద. పిదప

వసు—కంసరాజేంద్రా! ఇది న్యాయమా?—

కంస—ప్రేలకుమింక. వచించినది వచించియే యున్నాడను. మిన్నువిఱిగిపై బడినను వెనుదీయను. సేవకులారా! (ప్రవేశము సేనకులు.)

వీరిద్దరిని మధురాపట్టణమునకుఁ గొనిపోయి కారాగృహమునందునుపుడు. వీరి రక్షణమున మిక్కిలి జాగరూకులై యుండుడు. తప్పితిమిరా మీయొడలు మీవికావు. కొని పొండు వీరిని. (నిష్క్రమింతురు.)

శ్రీ

కృష్ణలీలనాటకము.

ద్వితీయాంకము—ప్రథమరంగము

కారాగృహము.

[శృంఖలాబద్ధులై దేవకీ వసుదేవులుందురు.]

(అనుబంధము 15)

దేవ—దైవమా! నాయట్టి నిర్భాగ్యురాలెవరైన జగతినుందురే ఎవరైన కష్టముల ననుభవింపవలసి వచ్చినఁ దమ పగవారినుండిగదా యనుభవింతురు? నాకటుగాక నాకు రక్తమైన యగ్రజుని నుండియే వినరాని కనరాని కష్టములు గల్గెగా! పురాకృత పాపఫల మెంతగలదో కన్నకసి గందువులఁ గనులారజూచుటకైన ప్రాప్తి లేదయ్యెగా? అకటా! కంసుని బోలిన కఠినాత్ముఁ డెవడైన నుండునే? ఏమియు నెఱుఁగని నెత్తురుగందుల కన్నుల తెరిచి నెరవని చిన్నిపాపల నించుకైన గనికరంబు లేక వధించి యేఫలము ననుభవించెను? నాథా! నాడేల నీవాకంసుని వేడికొంటివి? ఆనాడే వాని నిశితఖడ్గధారచే నేవధింపబడి యుండిన నిట్టి పుత్రశోకము గన్నులారఁ దిలకించుకష్టము నాకు లేకుండునుగదా! ఒక్కరు కాదు. ఆరుగురిని. చిలుకపిల్లల బాపురగాని కప్పగించి నట్లయ్యెనే? ఈ పాపాత్మురాలికిన్ని కష్టములుచాలవని, మొన్న యెనిమిదవగర్భమునైన ముగర్భసావ్రిరూపమునఁ బోయెనుగదా! ఇపుడుమాత్రిముసంపూర్ణగర్భ వతినైయుండి యేసుఖము లనుభవింప నున్నదానను? కన్నసుతులఁ ముద్దాడి, వారిముచ్చట లాలించి, మనసారముద్దిడుభాగ్యము లేదయ్యెగా! ఇఁక నేమనఁజాల? గర్భవతినై యీఘోరకష్టముల చూడఁజాల. ఈజ నించు శిశువును కంసుని కరవాలధార కప్పగింపఁజాల.

వసు—ప్రేయసీ! ఏమి చింతిల్లి యేమి ప్రయోజనము! తొలి జన్మంబుల నెన్ని శిశుహత్యలఁ జేసియుంటిమో యాపాప ఫలము నిప్పు డనుభవించు చున్నారము. అయినను నాదేవ దేవుఁడా శ్రీహరి మన మొఱ నాలించి మనకష్టముల కంత్యము చేయఁగలఁడు. ఊరడిల్లుము.

(ఒక శబ్దము పుట్టును. అనేక విద్యుత్ప్రకాశములతో గొప్ప వెలుతురు గలుగును. దానియందొక వ్యక్తి శ్రీవిష్ణుమూర్తిగా నుద్భవించును దేవకీవసుదేవులు దిగ్భ్రమనొంది చూచి, సంతసించి, సాష్టాంగ దండ ప్రణామంబులఁ జేయుదురు. అనుబంధము 16.)

వసు—దేవాధిదేవా! సుప్రభావా! గోవిందా! ముకుందా! నీలమేఘశ్యామా! నీ దయావలోకనమున మా తాపత్రయముల బాపుము. నేను సంసారసుఖముల నపేక్షింపను. ఐశ్వర్యములఁ గాంక్షింపను. రాజ్యము నాశింపను. నిత్యమై, నిరుపమానమై, నిర్దుఃఖమై, వెలరారు మోక్ష సుఖమొసఁగి కాపాడుము కాపాడుము.

దేవ—లక్ష్మీవల్లభా! లోకవల్లభా! దీనశరణ్యా! కంసునిచే బాధితులమై గత్యంతరము గానక సజస్రము నిన్నే ధ్యానించుచున్న మాపై దయరావించి, చల్లగపాలించి, కృపాకటాక్షము నించిగదా! మాకు సాక్షాత్కరించితివి! పుండరీకాక్షా! భవదీయ సచ్చిదానంద స్వరూపమును గన్నులార తిలకించెదమన్న మా యుఱుపురి నేత్రములకు సాధ్యముగాక యున్నది. శ్రీవరదా! జ్ఞాననేత్రముల నొసఁగి తనివిదీర నీమూర్తిని గాంచు పరమభాగ్యము దయచేయుము. దేవా! శ్రీచాపల్య మునకోరిన గోరరానిదియైనను నీకోర్కె ఫలింపఁజేయుము. వాచామ గోచరముగు, కౌస్తుభభూషితమగు, లక్ష్మీసన్నిధానమగు, నీదివ్య ప్రభా దేహమును నొక్కపరి గాంచి మాజన్మ సాఫల్య మొందెదను, నారాయణా! భవద్దర్శనభాగ్య మబ్బుటచే నీచెరసాలయే వైకుంఠ ధామముగును. ఈధూళిధూసర కఠినప్రదేశమే మణిమయ సౌధమగు. త్రివిక్రమా! పురుషోత్తమా! అనాథులమై యున్నవారము. నీవుతప్ప శరణాంతరముఁ గాంచనివారము. బ్రోవుమా! కరుణింపుమా!

విష్ణు—దేవకీ వసుదేవులారా! ఇదే మీకు జ్ఞాననేత్రముల నొసంగితి. ఒక్కపరిఁ దిలకింపుఁడు.

వసు—పరమాత్మా! నీకరుణారసమేమని కొనియాడుదుము? నీదివ్యతేజోమయాంగముఁ గాంచితిమి. ధన్యత వహించితిమి. సారసలోచనా! భవదీయమూర్తినిఁ గాంచిన యీనేత్రములు మఱల బ్రపంచముఁ జూడకుండఁ జేయుమా!

విష్ణు—పావనులారా! మీరు తొలిజన్మమున నన్నెంతయో యారాధించితిరి. మీ యిరువురిలో నీవు పృశ్నియను నామెకావలెను. నీవు సుతపుండను మహాత్ముఁడవు. మీరు ఘోరకాంతారమున నన్నుఁగూర్చి యద్భుతరీతిఁ దపమొనర్చితిరి. మీభక్తికిమెచ్చి నేను మీకు సాక్షాత్కరించితిని. అపుడు మీరు దివ్యమోక్షపదవిఁగోరక నాయట్టి కుమారుఁడు కావలయునని వేడితిరి. మూఁడు జన్మములయందు మీకుఁ గుమారుఁడనై నేనే జనించుటకు మీకు వరంబొసంగితి. మొదటిజన్మమున పృశ్నిగర్భుఁడను పుత్రుఁడనై మీకు జనించితి. రెండవ జన్మాంతరమున నదితికశ్యపులుగా జనించిన మీకు నేను వామనావతారమొంది పుత్రసుఖ మొసంగితిని. ఇపుడు మూఁడవజన్మమున దేవకీవసుదేవులుగా నుద్భవించిన మీకు నేను శ్రీకృష్ణుఁడను కుమారుఁడనై జనించెద మీ రేమియు నాలోచింపకుఁడు.

చ. పొగలకుమమ్మ నీకనుఁగు పుత్రుఁడనై జనియింతునమ్మ నీ
పగతునిఁ గంసుదుంచి మిముబంధవిముక్తులఁ జేతునమ్మ మీ
కగణితసంపదల్ గలుగునమ్మమహోన్నతమోక్షసౌఖ్య మొం
దఁగనగునమ్మ నిత్యపదముదంబున వెల్గుదువమ్మ దేవకీ.

వసు—దేవా! కంసుఁడు మాకు జనించు కుమారులందఱిని గ్రమముగా వధించెను. నిన్నుఁగాపాడు విధాన మెట్లో తెలియకున్నది.

విష్ణు—మీ రేమియుఁ జింతింపకుఁడు. ఇదివఱకే యీమొగర్భమున వృద్ధిగాంచుచున్న నాయంశమగు నాదిశేషుని తేజమును బ్రేపల్లె

యందు రోహిణియనెడు యాదవాంగన గర్భమునఁనుంచి జనింపఁజేసి యున్నవాఁడ. ఆ యేడవగర్భమే యీయామెకు గర్భస్రావమైనదని మీర నుకొనుచున్నది. నాయోగమాయ యీ వ్రేపల్లెయందు యశోదాదేవి గర్భమున జనించియున్నది. నీవు నన్నిపుడే వ్రేపల్లెకుఁ గొనిపోయి యా యశోద ప్రక్కన పరుండబెట్టి యామె స్త్రీశిశువు నిచ్చటికిఁ గొని తెమ్ము దానిని కంసుఁడేమియుఁ జేయఁజాలఁడు.

వసు—దేవా! ఇదియెట్లు సాధ్యమగును? పాదములకు నెల్ల నినుపసంకెలలు వేయఁబడియున్నవి. ఈయర్ధరాత్రమున నేఁబోవునపుడు కంసుని భటులెవ్వరైన ననుఁగాంచినఁ దప్పక మోసము వాటిల్లును. ఇదియుగాక యపారమగు యమునానది నెట్లుదాఁటుదును? ఎఱుకలేని తనమున నేనింత ప్రశ్నించినందుకై నను క్షమింపుము.

విష్ణు—నీవేమియు భయపడవలదు. నీ సంకెలలుండినను ప్రహరివారు నిన్నుఁ దిలకించినను నీకే యపాయము రాకుండ నేఁ గాపాడెదను. యమునా నది నీకుఁ దారినివ్వఁగలదు. వేయేల? నీకేయంతరాయమునుఁ గలుగదు. ఇదే నేనిప్పుడే లోకసామాన్యమగు బాలుని రూపమును గైకొనియెద. (వసుదేవుని సంకెలలూడిపోవును. సేవకులు మూర్ఛిల్లుదురు. విష్ణురూపమదృశ్యమైపోవ నొకచిన్నిబాలుఁడుగాఁ గనఁబడ దేవకి వానిని నెత్తుకొని ముద్దులాడును.)

వసు—(కడుసంతోషముతో) సతీరత్నమా! తెమ్ము, మనభాగ్యఫలమును! తెమ్ము మనమోక్షఫలమును తెమ్ము, మనదేవదేవుని తెమ్ము. ఒకతూరి మనసార గన్నులారఁ దిలకించి నాకిమ్ము.

దేవ—(బాలకుని నెత్తుకొని) ఆహా! ఈబాలుఁడు, సచ్చిదానంద శీలుఁడు, భాసురకపోలుఁడు నాచెంత ముచ్చటలాడు భాగ్యము నోచనైతిగా? కటికపగదాయిదై కంసుఁడు, కులపాంసనుఁడు నాకన్నబిడ్డల నాకులేకుండఁజేసెనే? రమారమణా! నాకేలసంతానఫలమిచ్చితివి? అట్టి గొడ్రాలైయున్న నాకీదుఃఖముండి యుండదుగదా? ఆచింతనంతయు

మఱచి యీ కుమార రత్నమును దిలకించి ధన్యతగాంచ నెంచితినిగా! అట్టిభాగ్యము నాకుఁగనిపించి కనిపింపకపోయెగా! ఓకుమారా! రూపజితమారా! నీవువటపత్రమునశయనించి సమస్తలోకముల నీనేత్రవికోచనమునఁ గలిగింపఁజేయలేదా? అదితిదేవియంక పాళిపై శయనించికరంబు నలంకరించి, ముద్దులనించి, మురిపెమువహించి, వామనుఁడను పేరుచే నామె కెంతయు నందరాని మోక్షపదవి నొసంగలేదా! కౌసల్య ముద్దులబాలుఁడవై, దాసీమనః కాముఁడవై తలిదండ్రులఁ గృతార్థులచేయలేదా? ఇప్పుడు నేనొనర్చిన యపరాధమేమి? ఇంతలో ననుబాసెదవే? నిన్నుఁ గన్నులారనింకను చూడనైనను లేమిగదా? నీముద్దుమాటల నాకెప్పుడు వినిపించెదవు? నీయాటపాటల నెప్పుడాలింపఁజేసెదవు? నాయంకపాళిపై శయనించి "అమ్మా" యని యెప్పుడు ముద్దులొలుకఁ బిలిచెదవు? అన్నా! పోయి వచ్చెదవా? మరల నీజననినిఁగాంచెదవా! లేక యీ జన్మమున నింతయేప్రాప్తియా?

సీ. వటపత్రశాయివై యఖిలలోకముల కల
    కనులువిప్పునయంత కనఁగలేదె?
అదితియంకముఁ జేరి యలవామనుండవై
    చెలువారముద్దుల చిలుకలేదె!
ముదమారకౌసల్య ముద్దులరాముఁడై
    యసమభాగ్యము నామె కొసఁగలేదె!
నూఁచిమూఁడేకమున్నె నాచిరుపాప! నన్
    బాయుట నాపాపఫలముగాదె?

గీ. రాజసముఖాల భక్తసంత్రాణశీల
జగదవనలోల సత్కృపాసారజాల
అభ్రసమనీల సుకుమార తాలవాల
బాలగోపాల సుకపోల భాగ్యశాల.

వసు—దేవి! శోకించిన నేమిప్రయోజనము! ఎంతశోకించినను

మనప్రాప్తియింతయే. ఏయుపాయమురాకుండ నీకుమారుఁడు వేప్రల్లె యుండు రక్షింపబడుచుండ నాక్షేమువార్తవినియైనను సంతసింపవచ్చును గదా ? ఇండీకంసుని బారికప్పగించి మన కన్నులెదుట—ఆకటా! తలచుకొన్న నెట్టిరాగుండెయనైన నీరగుగదా—అట్టి తలపరాని, శత్రువునకైన గోరరాని, ఘోరకార్యముఁబూనుటకన్న మేలుగదా ? తనూజే ! మనకీ యెనలేని, యెవ్వరికిలేని, సుకుమారుఁడు, మారుఁడు మారజనకుఁడు కుమారుఁడుగానున్నను సమీపించివచ్చుభాగ్యముసహిత మనుభవించు నదృష్టము కలుగదయ్యె. కట్టా ! మముబోలిన హతభాగ్యులుందురే ! తొలిజన్మకర్మఫలమునకు చింతించి యేమి ప్రయోజనము ? లెమ్ము ధైర్యముపూనుము. బాలునినిమ్ము. అదే యర్ధరాత్రము మీరుచువచ్చె.

(అనుబంధము. 17)

దేవ—అయ్యో ! చేతికివచ్చినఫలము ననుభవింపనేరకున్న దాననే! ఆజన్మము దుఃఖములకు నిలయమగు నాయట్టి నిర్భాగ్యురాలి కట్టిభాగ్యమేల లభించును ? పాపడా ! నాచిన్నితేజా ? నాయట్టిపాపాత్మురాలి గర్భమున నేలజనించితివి ? అకటా గర్భమునకలిగిన కన్నకుమారు నొక క్షణమాత్రము రక్షింపఁజాలనితల్లి నెందైనఁ నెప్పుడైననింటిరే ? ఎంత దరిద్రులైననుఁ దమపుత్రులనెందైనఁ బారవేయుదురా ? బాలకా ! పోయిరమ్ము. మరల నినుఁజూచుట సంభవించునో సంభవింపదో కాని యిదియేయొక్కమాట వచించెదను. ఎప్పుడైనను నీతల్లిని స్మరింపుము. నాముద్దులయ్య ! నీకుమార్గమున శుభమయ్యెడు. అలనాడయోధ్యాపురిలో పితృవాక్యపరిపాలన మొనర్చుటకై యడవికేగు శ్రీరామచంద్రునకేయాశిషముల నాకౌసల్యామహాదేవి యొసఁగెనో యాయాశిషములు నీకుఁగలుగుగాక. ఆమృకండుమహాముని తననందనుఁడగు మార్కండేయుని చిరంజీవిత్వముఁగోరి తపమొనరింపబంపునపుడేవరముల నిచ్చిపంపి యుండెనో యాశుభములు నీకు గలుగుగాక. (ముద్దిడుకొనియిచ్చును.)

వసు—(శిశువును తీసుకొని) అన్నా! రమ్ము. నీకు జాతకర్మనామకరణాదులన్నియు చేయుదుమన్న శక్తిలేని యీతండ్రి నేమియుఁగనలకుము. కనులు తెరవని చిన్నిపాపని నెందో పారవైచెడు దుష్కర్ముఁడని దూరకుము. విధిలేక కంసునికివెఱచి నిన్ను దూరమునవిడిచివచ్చెదగాని వేరనిదలఁపకుము. పెరిగి పెద్దవాఁడవై కడిదితేఁడవై మఱలనాయొద్దఁ జేరుము.

సీ. పుత్రరత్నము! నిన్నుఁ బుట్టినంతనె యెందొ
పారవైచితినంచు దూరకున్న
కన్నబిడ్డలనింట కాపాడిబోవలే
నట్టితండ్రికి నేల పుట్టితన్న
సొంపార నీముద్దు సుద్దులనాలించు
నట్టి భాగ్యము నోఁచనైతిపన్న
అన్నరో! మాల నిన్నెన్నఁడు జూతుమో
కనులార నిప్పుడేగాంతుమన్న

గీ. యిపుడు నొకసారి నీముద్దు నీయవన్న
తల్లి దండ్రుల నెప్పుడైనఁ దలఁపుమన్న
యెందు శ్రీహరి నిన్ను రక్షించు నన్న
పోయివానన్న శుభములఁ బొందుమన్న..

(ముద్దిడి) దేవతా సార్వభౌములారా! వనదేవతలారా! పుర కాంతారములారా! నేపల్లెయందలి ధేనువులారా! యీశిశు బాలునిఁ బాలింపుఁడు.

సీ. కలువలచెలికాని గనివానినీబాలు
నేలరే ఘనలోకపాలులార
కలుములఁజేని సంగడికాని సుకుమారు
నేయరే సారదయాంబుధులార
తొలిపుణ్యలసుమించు తొలిపాపగలపాప
బ్రోవరే పరిణత భావులార

వెలలేనివలపుల వలకేనిగన్నయీ
చిరుతను కావరే సిద్ధులార

సీ. సరసనదులార, గిరులార, తరువులార
వనాలివరులార, హరులార, హరిణులార
సతతగతులార, శ్రుతులార, వ్రతతులార
మాపుగోపాలు ఘనలీలు మానుపుడయ్య.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము—మధురారాజాస్థానము.

(కంసుడు, వక్రనాసుడు, మంత్రులు మొదలగువారుందురు)

కంస—మంత్రులారా! సచివచంద్రులారా! భూమండలంబంతి యు మదీయశాసనమునకు లోనయ్యె. ఇకమనము దేవలోకము నిర్జించుటకై తగు సన్నాహంబుల సేయవలయు. నామిత్రులగు జరాసంధ, శిశుపాలదంతవక్త్రాదులకు నుదంతమిప్పుడే చెప్పిపంపవలయును. నాకంసలు నెప్పుడీభూలోకము సువ్వోత్తుంగ మిరింగెదమని యూహించుచుందును. అస్మదీయాంగీకారమునకయ్యె యింతకాలమూరకున్నవాడ. కావున మన మంత్రులము జక్కగ పర్యాలోచించి దండయాత్రకు సేనలసిద్ధపరుపవలయు మీరిపుడే జరాసంధాదులకు నొక పత్రికవ్రాయుడు ఇదియుగాక మొన్నకళింగదేశమునకుఁ బంపఁబడిన సేనానులా దేశమును జయించిన వార్తఁబంపియున్నారా?

వక్ర—దేవా! ఆసేనాపతులింకనురారైరి. వారు జయమే యొందినటుల నొకసందియముకలదే? ఏలినవారి సేనాపతుల కపజయము గలుగుట జగము తల్లక్రిందగుటయేగదా?

అఘాసుర—ప్రభువతంసమా! ఒక్క వృత్తాంతమును బకాసురుడు దేవరవారి కెఱింగించునటుల చెప్పి పంపియున్నవాడు. వాడుండెడి గంధమాదన పర్వతప్రాంతమున బ్రాహ్మణులు మిక్కిలి జన్నములుచే

యుచున్నారనియు నాయజ్ఞములయందు హవిర్భాగముఁ గొనుటకై దేవతలువచ్చి విఘ్నపీగుచున్నారనియుఁ జెప్పిపంపియున్నాఁడు.

కంస—ఏమి ? యేమి ? ఆబాపలు దుర్మదాంధులై నన్నుగాకని దేవతలకునై జన్నములుచేసిరా? మంచిది. వారికిఁదిటిపెపుతిండివలన గర్వము తలకెక్కెఁగాబోలు. మీరిప్పుడేయాబకాసురునకు వారినందఱిని నలఁచి, కలఁచి దొక్కించి మర్దించి, సంహరించునటుల నాకట్టడిఁబలుపుఁడు.

ధేనుక—దేవా! ఈజన్నిగట్టులగు బాపలెంత వెఱ్ఱివారలు? దేవుఁడనఁగ మీకంటె నెవరు ? విష్ణువనఁగ మీకంటెనెవరు? శంఖచక్రములు లేవుగాని యాచక్రివే నీవుగావా ?

కంస—ఛీ. ఆమాటనకుము. వానికొక్క చక్రమేయుండునది. నేనన్నినో వేనవేలుచేయించియున్నాను.

ధేనుక—ఐయున మీరేవిష్ణువు.-

కంస—సందేహమేమి? విష్ణువు? విష్ణువు పితామహుఁడను. మరియు పలికిన విష్ణువు ప్రపితామహుఁడను. నేనువానివలె దొంగపనిఁజేయుదునా ?

అఘా—రాజేంద్రా ! మన ప్రజలందఱిని దేవాలయములయందు మీప్రతిమల పూజించునటుల నేర్పచి యున్నాను.

కంస—భళిరే! భళిరే! నీవుగదా నామదికెక్కువాఁడవు?

(ప్రవేశము సేవకుఁడు.)

సేవ—దేవా! పరాకు. కారాగృహమున మనదేవకమ్మ చిన్నబిడ్డను కనినది.

కంస—మీరు శీఘ్రముగఁ బోయి యాశిశువుతోడ వారినిఁదోకొనిరండు. పొండు. (సేవకుడు నిష్క్రమించును.)

ఇదియేగదా యెనిమిదవగర్భము? దీని నుపేక్షింపరాదు. దీనినిప్పుడు చక్కాడిన నాకెదురెవ్వరుగలరు? ఆహా! పురుష ప్రయత్నమునకు నసాధ్యముగలదే? ఎట్టి యసాధ్యకార్యములైనను పౌరుషమున సాధింపనగును

(ప్రవేశము దేవకీ వసుదేవులతో సేవకుఁడు.)

సేవక—దేవా! మీయానతిమేరకు వీరినిఁ గొనితెచ్చియున్నాను.

కంస—(దేవకిని సమీపించును.)

దేవ—అన్నా! శమింపుము. నాపై దయరానిమ్ము. ఇది నీకోడలగుగాని యల్లుఁడుకాదు. నాయష్టమగర్భమునఁ జనించిన పుత్త్రుఁడుగదా నీకుఁ బగవాఁడని వింటివి? ఇది నాపుత్త్రుఁడు కాదు. పుత్త్రికయగుఁగదా? దీనిని వధింపనేమియున్నది పగయేల?

ఉ. అన్నశమింపుమన్న, తనయల్లుఁడుగాదిది, మేనకోడలౌ
మన్ననసేయుమన్న, పసి మానినిఁ జంపుట రాచపాడిగా
దన్న సుకీర్తివై మనఁగదన్న, మహాత్ములుపోవుత్రోవ బో
వన్న, భవత్సహోదరిగదన్న నినుం శరణంబు వేడెదన్.

కంస—అవన్నియుఁ గట్టిపెట్టుము. దీనినా విడచుట? పుత్త్రుఁడో పుత్త్రికయో. నీయెనిమిదవచూలు నాకు హానికరమని వింటిని. కాన విడువను. ఊరక శిశువునిచ్చి ఆవలనిలువుము.

దేవ—అయ్యో! సహోదరుఁడవే! నాకోరిక యింతమాత్రము చెల్లింపరాదా! కట్టా! నాగర్భమునకుఁ జిచ్చువెట్టితివి. నాసుకుమారు నందనుల వధించితివి. అంతట తనివిదీరక నొక్క యాఁడుపడుచు, అబల కసిగందునుసైతము చంపయత్నించెదవే! అన్నా! నీమదికేల కరుణ గలుగదు! నాప్రాణఫలమిట్టుండ నిన్నేలననవలయు? అహో! చంపఁబడి పగవానికైన నిండుమక యక్కటికము కలుగుగాని నీకు గలుగకున్నదిగదా! అన్నా! నిను చెయిగోడ్డి వేడెదను. నే సొమ్ములు కావలయుననియపేక్షింపను. మణిమయమందిరమ్ములు కట్టించియిమ్మని కోరను. భూములిమ్మని ప్రార్థింపను. ఈకన్నియకుఁ బ్రాణదాన మొసంగుమని ప్రార్థించెదను. ఇంతమాత్రము చెలియలిపై కరుణించినఁ దప్పగునా? అయ్యో ఒక్కరిని కాదు. ఆఱుగురిని నీకు బలియిచ్చితినే? ఇంకను తనివిదీరలేదా? ఈచిన్న బిడ్డపైన కనికరము లేకున్న మానెగాని నీసహోదరిపైనైనను కరుణ

గలుగదా? అకటా! పశువులనరికి రక్తమాంసముల విక్రయించు కటిక వాఁడైన నొకపరి తనపశువునందు దయవహించునుగాని నీవు కావుకావు మని వాపోవు పశికూనల యాక్రందనమునైన వినక ఖండించెదవే! నాయిదొక్క ప్రార్థనముఁ గైకొనుము.

సీ. ఇన్నాళ్ళు చెరసాల కన్నహింసలబెట్టి
తంత్రైన సంతోష మలరలేదె
కన్నీరు మున్నీరుగా మేముశోకింపఁ
గటికపాషాణ మింతైన కఱఁగలేదె
కన్నులు తెరవని చిన్నిపాపల నీకు
బలియిచ్చి తనితృప్తి గలుగలేదె
నేఁడిదే ప్రేమఁ గోడలే వేఁడెదే
యూరకలేని కఠినాఁ బాఁడవలదె
గీ. మానుషము యిఁకనైన నీకూనఁగనుచు
మాన నీపాదమాననే మానమాన
హీనమా, విధానమఁ నీప్రమాణమాన
మానసీన మానినిఁగను మాన వేఁ.

నాపుత్రిని నాకిమ్ము. ఇదె నీచరణములపైఁబడి వేడెద. (కాళ్ళపైఁబడును)

కంస——ఛీ! ఆవలపొమ్ము. (కాలదన్ని) అల్లుఁడు నాకఁట. మేనకోడలఁట. ఎవరైననేమి? నే చంపనే వలయునని ప్రతినవట్టితి యాప్రతిన విడచుట నాజాతకమున వ్రాయనిపని. దానినివిడపించుట నీకుఁగాదుగ దామానిటులాత్మునకై ననుశక్తిచాలదనుకొమ్ము. ఎన్నఁడునీశిశువులు నాకు శత్రువులని నారదుఁడు వచించెనో యాదినమే నీతనయులు నాఖడ్గధార కుఁజిక్కినవారే. నాకు నీవు చెల్లెలివికావు. నేను నీకన్ననుగాను. నీవు నా ప్రాణంబులకై జనించిన మారివి. పగదాయివి. ఘాతకివి. నిన్నుసంహరించి నాకులమును నాప్రాణమును నిష్కల్మషముగా నొనరించెద. మితిమీరి పల్కిన నీవును నీపెనిమిటియు మృత్యుముఖమునకు, జిక్కినవారను

కొమ్ము. నన్నిఁక "నగ్రజా"! యని సంబోధింపకుము. నీకు నేనగ్రజుఁడను కాను. నిన్నును నీతనయులను పొలివుచ్చుటకై జనించిన పరేత నాయకుఁ డనుకొమ్ము. (అనుబంధము. 12)

దేవ—ఓరీ! ఇంత బలిమాలుచున్న నిసోదరిని చంపఁగా హాని పడ దోసితివా? మదాంధా! నన్నుఁదన్నిన నీయవయవంబులు దిక్కులేక మహావ్యాధిచే నూడి సంధిబంధంబులు వీడి పురుగులుపడి స్మశానంబున కాకంబులు నైతమంటకకుళ్ళి, దుర్గంధముపట్టి ముక్కిగిపోవుఁగాక. పిచాత్మా! ఆడుబిడ్డలకన్నీరన్న నూరక పోవదుసుమా. పుట్టినింటిని గాల్చి కాని చల్లారదు. నేను నీపాలికి మారినైతినిగదా! ముందు నీకురాబోయెడి దురవస్థను నీనోటనే నుడువుచున్నాఁడవు. అటులనే కానిమ్ము. నీపాలికి మహామారినే యయ్యెద. నేను నీకుఁ జెలియలిని కానా? ఔనా? నిక్కమునవచించెదవా? నీమనఃపూర్వకముగ నాడెదవా? నీకు వినాశకాలము సన్నమైనది. నిజము. నీయట్టి క్రూరాత్మునకు నేఁజెల్లియలిని కాను. కాఁజాలను. కానోపను. దురాత్మా! పుత్రఘాతకా! చేయుము నీవలసిన పాపములన్నియు. నాగర్భశోకానలము నిను మొదలంటు కాల్పక మానదు.

కంస—పాపినీ! కులపాంసనీ? దూషించెదవా? నీ వింతవఱకాడిన యవాచ్యములై, యతిపాపములై, యన్యాయాకరములై యున్న మాటల నాలించుట తత్కాలమున జనించిన మహోత్తర క్రోధాభిభవ నిశ్చేష్టాభవమున సంభవించిన తూష్ణీంభావ బుద్ధిచేగాని నీ యసమంజస వాక్సరణి సంతయుఁ గొనసాగ నాకర్ణించు సహిలాషచేగాదు. ఇఁక నొక మాట నీనోటినుండి వెలివడిన నీ నాలుక కోసెద.

దేవకీ—పాపాత్మా! నేనన్యాయరీతి నుగ్గడించితినా? అధర్మమును భాషించితినా? నానాలుకఁ గోసెదవా? ఇట్టి దురుక్తులాడిన నీ జిహ్వాగ్రమును మనవృత్తములఁ దిలకించుచున్న ధర్మదేవతలు ఛేదింతురుగాక. నీ పాపకార్యములను నీ యధర్మమును జగమెఱుఁగు. ఛీ! నీతో

మాటలాడిన దురితమగును. ధర్మాధర్మముల నెఱుఁగుటకు నీమనసాక సాక్షిగాదా? సర్వకర్మముల తత్వమునుఁ బరీక్షించిగాంచెడి కర్మసాక్షి యొకసాక్షి కాదా? ఈ సభాస్థానముననున్న సింహాసనాధిదేవత యొక సాక్షి కాదా? కార్యానంతరముననైన, తత్ఫలానుభవవేళనైన ఎఱుక గలిగించు నీ యాత్మసాక్షి యొకసాక్షిగాదా? కానిమ్ము. నీముఖము పాపకరము. నీనిలువు పాపకరము. వేయేల? నీ జన్మము మహాపాపనిచ యాలవాలము. నీవు నన్ను పాపిని యనేదవా? నీవు నన్నుఁ జంపెదనను భయము నాకించుకయైనను లేదు. నాపతి సన్నిధానమున సుమంగలీ మరణ సుఖమును పరము సంతోసమున భరించెదగాని నీ పాపపుమోముఁ జూపనోప.

కంస—ఆహా! పాపి! వచ్చితివి. రమ్ము. నిన్ను చంపినగాని నీ దుర్భుక్తుల విడువవు. (పైనఱికి వెంట్రుకలఁబట్టి క్రిందికీడ్చి ఖడ్గము నెత్తును. సభవారందరు దిగ్భ్రమమునఁ జూచుచుందురు. అను. 20)

దేవ—సభాస్తారులారా! పౌరులారా! దేవవర్గములారా! ఈ పాపాత్మునిఁ గంటిరే?

సీ. ధర్మంబు పాలింప ధర్మపీఠమునందు
సన్నివేశించిన సభ్యులార
దుష్టులశాసింప శిష్టుల రక్షింప
గ్రాలెడు సత్యాధికారులార
"సత్యమేవజయతి సత్యమిదం" బంచు
నటియించు శ్రీసత్యదేవులార
ప్రత్యక్షదైవమై వరధర్మమునుఁజూపు
సింహాసనన్యాయ సిద్ధులార
గీ. కంటిరే యిట్టి పాపంబు కన్నులార?
అన్నయఁట, చంపునఁట, చంపునంచు వెఱచి

తనయ నొసఁగుదునంట నోయసఘులార
మీరు కరుణను పాలింపరారె లేరె.

వీని భ్రమందించి నామనస్సంతోషముఁ జేకూర్చువారులేరే? వీని యాంధ్రము విఘ్నమై ఘోరదుఃఖమనుభవించు కాలము రాదే?

సీ. కలుగఁడే మాకెందె ఖలులశాసింపంగ
నేర్చువాఁడు శుభంబుఁ గూర్చువాఁడు
మాబాలబోధ్రవఁడే మహితభక్తుల పాల
కలుగువాఁడు మహర్ద్ధి మొలఁగువాఁడు
మాబాధమాన్పఁడే "మాంపాహి" యనువారి
వినుచువాఁడు నఘంబు పనుచువాఁడు
మాకుఁ దోడ్పడరాఁడె మహిసనాథులబుద్ధి
నెంచువాఁడు తనంత మించువాఁడు

గీ. కరుణగలవాఁడు, భువిలేడు, కలిమిలేడు
అకటమన్నీడు, మున్నిటి యల్లువాఁడు
మమ్ముఁగావడె, మనుపడే, మదినిగనడె,
తలఁపఁడే, రాఁడె, యేలఁడే దయను గనఁడే?

కంస—లెమ్ము నీ బిడ్డను. నీకన్న లెదుట దానిరక్తధారను నీకుఁ దార్పివింతెద. నన్ను దూషించినందుకు నీకదియే ప్రతిఫలము. (అని బిడ్డను గుంజుకొనును. వసుదేవుఁ డొకచేతిని దేవకి యొకచేతినిఁ బట్టుకొని యేడ్చుచుందురు.)

దేవకి—నీకెతన్వి నివ్వను. పరమాత్మా! దేవాధిదేవా! నాకు మారినిఁ గాపాడుము.

వసుదేవ—దురాత్మా! విడువు మీచిన్నపాపను.

కంస—నే విడుతునుగాని నా ఖడ్గదేవత విడువఁజాలదు.

దేవకి—అట్టులనే నిన్ను రౌరవాది నరకములుకూడ విడువఁజాలవు.

కంస—ఇట్లాడిన మీయసువులు మీయందుండఁజాలవు.

(అని కంసుఁడా బిడ్డను పైకెగయవేయును. అపుడది పైననెగసి పుష్పాలంకృతయై యాకసమున నిలుచును. దేవకీ వసుదేవులు మూర్ఛనొందెదరు.)

శక్తి—ఓరీ కంసా! నన్ను నీవేమియు చేయఁజాలవు. నేను నీకొరకయ్యే జనించియున్నదానను. కాళియును, మాయయును, శక్తియును, లోకసన్నుత వైభవమున వెలయుదానను. నిన్ను చంపువాఁడిప్పుడే రేపల్లెయందుద్భవించియున్నాఁడు. ఇక నీవు మనఁజాలవు. (అనఁగా కంసుఁడు మొగలగునాపల్లట్టె యాశ్చర్యమున నిలుచును. (అని 2వ యవనికపడును.)



శ్రీ

కృష్ణలీల నాటకము.

తృతీయాంకము—ప్రథమరంగము.

వ్రేపల్లెలో యశోద మందిరము.

[ప్రవేశము, కమల, కళావతియను నిద్దరు గొల్లముత్తైదువలు.]

కమ—చెలీ కళావతీ! ఇన్ని దినములకు మన యశోద చిన్న మగవానిఁగనెనట. ఆ చిన్నవాఁడు పుట్టిన నాల్గుమాసములకే నడువనేర్చెనట. ఐదవ మాసమందే ముచ్చటగ మాటలాడసాగెనఁట. ఇది యేమాశ్చర్యకరము?

కళా—అదేమి యరుదే! ఆ బాలుఁడు దేవాంశ సంభూతుఁడని మన పురోహితులు చెప్పలేదా? అది యట్లుండనిమ్ము! కమలా! మన యశోదయేమో పుత్రవతియయ్యెను. ఇఁక నీవెన్నఁడు ప్రసవించెదవే!

కమ—చాలునే నీహాస్యము. అది యుండని. మన నందునిదే యదృష్టము. మొదటి భార్య రోహిణీదేవి యొక బాలుని రెండవభార్య యశోద యొక బాలునిఁ గనిరి. ఒక్కసారి యతఁడిద్దరు కొడుకుల తండ్రి యయ్యెగదా? [ప్రవేశము-శీఘ్రయానమునయశోద.]

యశో—(కళావతినిఁజూడకయే) కమలా! కళావతి వచ్చినదా?

కమ—(కళావతినిఁజూపి) ఇదిగోనమ్మా. ఇక్కడనేయున్నది. మేమిరువురము కలిసియే వచ్చితిమి.

కళా—(ఏకశక్యముగ) కలుగక కలుగక నీకు మగచిన్నవాఁడు కలిగియుండుటేమి? ఇంట నామకరణ మహోత్సవము జరుగుచుండుటేమి మాబోటి బీదవారు కంటబడుట యనఁగనేమమ్మా?

యశో—కళావతీ! నేను నిన్నుఁ జూడలేదే. దానికై యింత నిష్ఠూరమా?

కళా—ఇప్పుడెట్లు చూచెదవమ్మా?

యశో—నీకెప్పుడును నిష్ఠూరము సహజమే. పోనిమ్మా. కమలా! మన విద్యుల్లేఖకింకనుఁ దీరిక కాలేదేమో?

కమ—అమ్మా! ఆమె మానవలెనా? గొప్ప యుద్యోగస్థుని భార్య ఇంట వంటలువార్పులు చేయించి, పసుపులు గిరుపులు వేయించి పిదప ఇక మనకువచ్చిన వచ్చును. [ప్ర॥ విద్యుల్లేఖ]

యశో—అదిగో! తలుచుకొనువేళకేవచ్చె. విద్యుల్లేఖా! నీకు నూరేండ్లాయుస్సమ్మా. ఇప్పుడే నీ మాటనుకొంటిమి. ఇంతలోననే నీవును వచ్చితివి.

విద్యు—లేదమ్మా అప్పుడే వచ్చుచుంటిని మాయెదుటింటి కామాక్షి "నేనును వచ్చెదను కలిసి పోవుదమ"ని చెప్పెను. ఎంతసేపు కాచినను రాదాయె. వేసరుకొని నేనే వచ్చితిని.

యశో—ఇప్పటి కాలమువారికి కార్యములయందు దృష్టియే లేదమ్మా. మరియు మారిబయట విహరింపబోవుట? వార్తాపత్రికలఁ జదువుట; రచ్చటుకుగులఁ గూర్చుండి యూరివారి పురాణముల జదువుట. అది యుండనీ. పేరంటాండ్రిందరూ వచ్చినట్లే యయ్యెగదా? ఇంక ప్రారంభింతమా? [ప్ర॥ సరోజిని.]

కమ—కానిమ్మా. త్వరగా పేరంటము చేసుకొని ప్రొద్దుకలుగ నింటికిఁబోవలయు. ఇప్పటికాలము చెడ్డది.

విద్యు—నిజము. యశోదమ్మా! ఏదీ నీకుమాటనిజూపక పోయితివే? నేనేవచ్చి చూతమన్న నిల్లు చాలాదూరము. అందులో వేసవికాలము. ఎండ ప్రబలినందున రాఁజాలక పోతిని. పిలిపింపుము.

యశో—పిలిచెదనమ్మా. (అను. 22) [ప్రవే-కృష్ణుడు తాళము వేసికొనుచు. అందరు నెత్తి ముద్దాడుదురు.]

యశో—(కృష్ణుని పీటపై గూర్చుండబెట్టి) కమలా ! నలుగుపాట పాడవే.

కమల—నాకు రాదమ్మా. సరోజినీ ! నలుగుపాటను పాడుము.

సరో—ఏమొయ్యారమే పాడుమంటివి ? ఈ వయ్యారములు మే మెఱుఁగమమ్మా.

కమ—ఒయ్యారమేమే ! మొన్న రాధ సమర్తాడినప్పుడెంత బాగుగ పాడితివి. చూడుము. ఆపాటపాడుము. పోనీ కళావతీ నీవు పాడుము.

కళా—నాకు క్రొత్తకుండలోని నీళ్ళు త్రాగి గొంతు రాసినదమ్మా. "ఆ" యనఁ నియ్యదు.

యశో—సరిపోయె. సంగీత పాఠకులకిది మొదటి రోగము. విద్యుల్లతా ! నీవు పాడుమమ్మా. నీకును నాకునుఁ చెప్పినదికాదు.

విద్యు—బాగుగనున్నది. నన్నా పాడుమనునది? అవ్వను పట్టుకొని వసంతములాడెనఁట.

కమ-నిజమే. నీమగడు యాదవశిరోమణియు వసంతమాడవిడిచెనా ?

విద్యు—చాలునే పూరకుండుము.

యశో—మీరేల కొట్లాడెదరు. నేనే పాడెదను వినుడు. (అనికృష్ణుని తొట్లలోఁబరుండబెట్టి అనుబంధము. 23.)

శ్రీకృష్ణ—(ఉయ్యెలలోనుండి దిగ్గునలేచి) లక్ష్మణా ! తెమ్ము నా ధనువు. తెమ్ము నాచాపబాణముల. ఈ సముద్రము మదమణచెద. ఎంత ప్రార్థించినను దారి యివ్వకున్నది. [అను. 24 గోపికలు నిశ్చేష్టలగుదురు. ప్ర-ఉద్ధవుఁడు.]

ఉద్ధ—దేవా! కోపము చాలింపుము. కోపము చాలింపుము. నీవు రామావతార మొందినతరి సముద్రముపై జూపిన కోపమును జూపుచున్నాడవు. ఇది రామావతారము కాదు, కృష్ణావతారము. రామావతారకథను మీతల్లి పాడుచున్నది. ముఖ్యభక్తుఁడు, ఉద్ధవుఁడ విన్నవించుచున్నాఁడను (అనుబంధము 25)

శ్రీకృష్ణ—ఉద్ధవా! లెమ్ము. నిక్కము. నేరామావతారమనియే భావించియున్నాఁడను. అమ్మా! అమ్మా! యిదేమేయింత భయంకరరూపము. నాకు భీతికలుగుచున్నది.

యశోద—(కృష్ణుని కౌఁగలించి ముద్దాడి.) ఏమి భయమునుగంటివి నాయనా? ఏమి కనుపించెను.

యశోద—సీ. కలలోన నేమైన కంటివో గోపాల
పడరానిభయమీవు పడితివన్న
శ్రీకృష్ణ—కలలోన నిగములే కంటినియోతల్లి
భయమెక్కడిది యంతభ్రాంతియమ్మ
యశోద—ఎక్కడిరాముండు నెక్కడిలక్ష్మణుం
డేమేమొ పలికితి వేలకృష్ణ?
శ్రీకృష్ణ—రాముఁడ నేకాదెరహిలక్ష్మణుఁడ నేన
యాశ్చర్యమిందేమి యరయుమమ్మ
యశోద—గీ. ఏటిపుంటలో నాయనా! తెలుపకపడదు
శ్రీకృష్ణ—మాటలన్నియు నావెగా, బూటకములు
యశోద—పిచ్చియిదియేమొ తెలియదు నెట్టికృష్ణ
శ్రీకృష్ణ—పిచ్చివదలిన గాంతునీపిచ్చి, తల్లి.

కమల—యశోదా! మంచికొడుకునుఁ గంటివి. ఇదియేమి బాలుఁడే? పిచ్చిపట్టినచందమునఁ జేయుచున్నాఁడు?

కళా—చెప్పలేదేమే యీవృత్తాంతము మిక్కిలియాశ్చర్యమగు.

విద్యా—ఆశ్చర్యమునుండ బాలుఁడు భయపడినాఁడు. రక్షపెట్టవలెను.

యశో—ఔనమ్మా రక్ష పెట్టవలెను. దేవగృహమునకు పోదమురండు. (నిష్క్రమించును. ప్రవేశము పూతన అనుబంధము 26)

పూత—ఆహా! ఇదియే కదా నందుని యిల్లు? ఇప్పుడాకుమారు నెత్తుకొనిపోవుటసదియేగదా యశోద? అల్లదే తల్లికౌఁగిటఁజేరి ముద్దులొలుకుచు నవీనావతారమొందిన యభినవకందర్పునిఁబోలె వెలయువాఁడె

గదా ముద్దులకృష్ణుడు? ఈచిన్ని కసిగందువా మాకంసుని వధించువాఁ డు? ఔరా! ఒక పంటజప్పరించినఁ జాలని యీకుఱ్ఱనికై మాకంసుఁడు రాత్రింబవలుఁ బరితపించుచున్న వాఁడు. "దేశదేశము వెదకి పల్లె పల్లె నన్వేషించి యిల్లిల్లు నెమకి యెందానందుని పట్టి యున్నను మడియింపు* మనినాకుఁ గట్టికట్టడియొనర్చి యున్నవాఁడు. వీని సంహరించుటకు నేఁగా వలయునా? మాకంసుఁడెంతటి వెఱ్ఱిరాజు! అయిన నేను నిజ స్వరూపము తోఁ బోయిన నచ్చటనున్న గోపికలందఱు భయ పడుదురు. కావున నేను ను నొక యాదవాంగన రూపమును గైకొని యాపసిపాపని నెత్తికొని యిదివరకే నా స్తన సీమధరించిన విషమునకైనదారించి మడియించి మారాజు మెప్పువడసెదగాక. (నిష్క్ర—ప్రవే యాదవాంగనలు)

యశో—కుమారా! యెంతభయపడితివమ్మా?

శ్రీకృష్ణ—ఏమియు లేదే?

యశోద—అయిన నిక్కిలవాక్కాడితివి.

కృష్ణ—మాటలన్నియునావే నేను మాట్లాడక యుంకెవరు మా ట్లాడవలయు? (ప్ర, మాయాపూతన అను 27)

యశో—అమ్మా! రమ్ము కూర్చొనుము. ఎవరు నీవు?

పూత—అమ్మా! మాది యిక్కడనే యొకపల్లె ఈయింట సం [illegible]ంచేరి మోదపడుచున్న వినవచ్చితిని.

యశో—అట్లనా? అమ్మా! రమ్ము. కూర్చొనుము. కమలా! పో వే కుంకుమ, పసుపు, తాంబూలము తెచ్చియిమ్ము. (కమలయిచ్చును)

యశో—అమ్మా! బాలునిఁజూచెదవా? ఇదిగో యెత్తికొనుము.

పూత—(బాలుని నెత్తుకొని ముద్దాడి) అమ్మా! యీ బాలునకె న్ని యేండ్లు?

యశో—ఎక్కడిదమ్మా! మూడవయేడు.

పూత—అమ్మా! నీకుమారుఁడు మంచిలక్షణవంతుఁడు లక్షణ ములన్నియు బాగుగానున్నవి. మంచి శక్తివంతుఁడు నగును.

శ్రీకృష్ణ—అమ్మా! నాశక్తి యీమెకు బాగుగా తెలియును. తెలియకున్న ముందైనను దెలియగలదు.

గీ. అమ్మ! యీమెకునాలీలయంతతెలియు
యీమెకునునాకు స్నేహంబుదెంతొగలదు
పూని యీమెకు, మారకుడేనయగుదు
నింకపరలోకసుఖముల నిత్తునమ్మ.

పూత—ఇది యేమమ్మా? యీయాయన కే యిట్టిమాట లాడు చున్నాడు? నీవు మిక్కిలి మాటలమారియగుదువు. (అని పాలిచ్చుటకుం బ్రయత్నించును.)

యశో—అమ్మా! బాలునికి స్తన్యమిచ్చెదవా? ఆ పసిబిడ్డనకు గొం చెండి పాలిమ్మ.

శ్రీకృ—అమ్మా! యీమె నాకు చనుపాలొక్కటియే కాదు. త నకున్నవన్నియు నిచ్చును. ఈమెకు లేనివన్నియు నేనిచ్చెదను. (శ్రీకృష్ణు నితో మాయాపూతన నిష్క్రమించును. గొప్ప ధ్వనివినంబడును. శ్రీకృ ష్ణుండు స్వస్వరూపమునను న్న పూతన నీడ్చుకొనివచ్చి రంగమున బడవై చును.)

యశో—(ఆతురముతో కుమారునెత్తుకొని) కృష్ణా కృష్ణా! ఎవ్వ తె యీరాక్షసి. నీవీడ్చుకొని వచ్చితివి? ఇదిచచ్చుటకై తన్నుక లాడుచు న్న దే? దీనినెవరు చంపిరి? ఏమోనీచరిత్ర యొక్కటియు నాకుం దెలియ కున్నది. రాజీవముల గేరుకన్నగవ లేతలిరులచూచినంత భయమ్మునొం దు నీవీభయంకరాకారమున్నట్లు గాంచితివి. నెత్తావి విరిజాజుల తాకినంత ట వశివాళువాడు నీకరపల్లవములు కూర్చిర రాక్షసీకఠినతరాంగమునెట్లు స్పృశింపంగలిగె? అన్నా? తెలిసియు తెలియనివానివలె నున్నావు.

సీ. నవశిరీషపుకాంతి నిరసించు నీమేను
రక్కసిచేనెంత స్రుక్కినన్న
స్థలపద్మకాంతి నేత్రములాడు కన్గవ

మోటులసంభీతి చలించెనన్న
అతిసుధాపరిసరాబ్ధి హోరులా లేజాడ
లందందు నెంతగా కందెనన్న
నళినవాళశిభూతి వెలరారు చిరుబాహు
లడఁగి యెట్టులకాంతి విడచెనన్న
తే. గీ. కటకటా! యుదిగేంగిటి కలిగెనన్న
పెందవనేపాటి మొగమింద్రుఁ గాంచితిన్న
చిన్నిపాపడ! నాప్రాణ! చిఱుతకేల
రమ్మురమ్మన్న మాయన్న రాగదన్న.

శ్రీకృ—అది నాకే తెలియదు. నీకెట్లు తెలియునమ్మా :

చం. తెలిసినవాఁడగాను మఱి తెల్విని బాసినవాఁడగాను న
న్దెలిసినవారలేరు మఱి తెల్వియె నేనటునాక్రియామతే
తెలియునుదానితత్త్వమును దేటగఁగాంచిన పెద్దవారలా
తెలివినిగాంతురమ్మనగఁ దెల్పఁగఁజాలుదురమ్మయమ్మరో.

యశో—కమలా! పోవే మనవారిని దోడ్కొని రమ్ము.

(కమలపోయి నందుని నవనీతునిఁ బిలచుకొనివచ్చును.)

నంద—(పూతనసుఁజూచి) ఆహా! ఇది యేమివిపరీతమో తెలియదమ్మో. ఓసీ! నవనీతా! మనగర్గాచార్యుల వారినిఁబిలుచుకొని రమ్ము. (నవనీతుఁడుపోవును) కామినులారా! ఏమి యీయనర్థమునకు గారణము

యశో—మేమందరము మనకృష్ణునికి జోలపాటఁ బాడుచుండ నెవ్వతో యొకస్త్రీవచ్చి లోనికిఁబోయి బాలునికిఁ బాలివ్వగా పెద్దధ్వని గలిగెను. అంతలో నీయనర్థము గలిగెను. (ప్రవేశము గర్గాచార్యుఁడు.)

గర్గ—అయ్యా! ఏలపిలిపించితివి? (పూతనసుఁజూచి) ఆహా! ఏమి యీపూతన యిక్కడ చచ్చిపడియున్నది? దీనినెవరు చంపిరి? దీనిదర్శనమన్న మృత్యుదర్శనమే?

యశో—ఆహా! ఇదియా పూతన? స్వామీ! ఇది యంతయు మా కృష్ణుని చరిత్రము.

గర్గ—అట్లుచెప్పుము. ఇదియంతయు కృష్ణలీలయా? ఇది పూతన యను రక్కసి. కంసునకు కూర్చు దాసి. యోచింప నాకంసుఁడే మనకె గ్గు చేయఁదలఁచి యీపూతననుఁబంపి యుండనోపు. మనకృష్ణుఁడు దీనిప నిఁదీర్చియుండవలయు.

సంద—స్వామీ! ఇదికల్ల. ఈరక్కసిని సంగనేమి? ఈబాలుఁడు చంపుటనఁగనేమి! నేను నమ్మజాల. ఈపాపని కేమియుఁ దెలియదే? ఇట్టివానికెవ్వరు బాధకలిగించిరో?

శా. శ్రీరేబాలకులెందు వారినిగనన్ లీలావతుల్ రారె ...
పారన్ కౌఁగిటఁ జేర్పరే ముదమునన్ బాలిన్వరే చూడరే
వారేరీయశిపాపలన్ దునుము పాపవ్రాత్యులీపూతనన్
ప్రేరేపించిరొ పాపచిత్తులకునే వేళన్ దయల్ గల్గునే?

రోహి—నాయనము నాకేమియుఁ దెలియదే. ఈయన యేమో చెప్పుచున్నవాఁడు.

గర్గ—అయ్యో! నీకేమి తెలియును? లోకమునందలి తెలివి యంతయు నీవే కావా? నిన్నుఁ దెలిసికొనువాఁడెవఁడు? నందాదులారా! యీవృత్తాంతమంతయును వచించెదను. రండు

యశో—స్వామీ! వృత్తాంతముండనిండు. ఈబాలుఁడీరాక్షసినిఁ జూచి యెంతభయపడెనో యేమి కీడు రానున్నదో యని భయమగు చున్నది. తామనుగ్రహించి కొంచెము మంత్రింపుడు.

గర్గ—కుమారా! రమ్ము. మంత్రించెదను. మంత్రమును మంత్రస్తవమును మంత్రఫలమును నిన్నేకదా చేరవలయు. (నిష్క్రమము.)

ద్వితీయరంగము—నందగృహము యశోద ప్రవేశము.

యశో—మాకృష్ణుని యుదంతము పరమాద్భుతముగా నున్నది. "మూర్తిశోభించెముక్తిమించెను" యన్నట్లున్నది. వచ్చియు రానియాటలతో నున్నను కార్యములవాఙ్మానసగోచరములుగానున్నవి. మొన్నపూతననుఁబరిమార్చుట యన్ననో చెప్పనలవికాదు. ముచ్చటలాడుచుండ మాటలమృతపుతేటలై యున్నవి. ఇట్టి ముఖిపెములమాటగట్టు శ్రీకృష్ణయ్య నొక్కనిమిషము విడనాడవలయునన్న నాకుసాధ్యముగాకయున్నది. గర్గాచార్యులు వచించెడి తీరునింత విచారింప నతఁడు దేవాంశసంభూతుఁడనియు శ్రీగోపాలకృష్ణుని మహిమాతిశయమబోటివారికి నైతము తెలియదనియు వచించిరి. నాకేమో యీకుమారుని యందొకతూరి భక్తియు నొకపరిపుత్రవాత్సల్యమునుఁ గలుగుచున్నవి. లేక లేక సంతానము గలిగినందునఁ బిచ్చి భ్రాంతిగలిగియుండునా? ఉద్ధవకుమారుఁడను యాదవ బాలుఁడు తనకు భక్తుఁడట; తానువాని కుపదేశించువాఁడట. అదేమియో యింత విచారింపవలయు. ఏదియెట్లున్ననేమి? లోకమునఁ బుత్రికులముద్వారా గలిగినవారి భాగ్యమేగదా భాగ్యము?

సీ. నిజసుతకటిసూత్ర నిర్మలభాస్వర
　　　మణిశోభితాంక సద్వనిత వనిత
పుత్రక నరముఖాంభోరుహ వ్యక్తసం
　　　లీలానుభాషణా లోలబాల
ఆత్మీయనందన హాదినగాత్మ కపోల
　　　విధుబింబచుంబనా విదితముదిత
అభిరామతనయ ప్రేమాలింగనామోద
　　　దానభాగ్యోద్దామ ధామలేమ
తే. స్వర్గసుఖపుష్ప నిచయవసంతకాంత
ల్లలిత సుఖబంధు గౌరవాకలన లలన

నలినీనలినతనూజాత కరిణీతరుణీ

కాంతిసుతయింతి విలసంతి శాంతియింతి. (అను. 28)

ఏలయింకను మాగోపాలకృష్ణుఁడు రాకయున్నవాఁడు? (అని యటు నిటు చూచి) అదిగో వచ్చుచున్నవాఁడు. మరుగున నిలచి వీనిచర్య చూచెద (మరుగున నిలచును. హరి॥ శ్రీకృష్ణుఁడుద్ధవునితో పాడుచు - అను 29)

శ్రీకృ—అమ్మా! అమ్మా! (నలుదిక్కులుఁజూచి) ఎక్కడికిపోయి యున్నది మాతల్లి? ఓహో! ఆశ్చర్యము జనించియున్నదేమో!

ఉద్ధ—దేవా! అన్నియాశ్చర్యములకు మూలము నీవుగదా! నీ కంటె వేరాశ్చర్యము గలదా!

సీ. ఎవ్వ నిందిరాదేవినిడియు నీఘనరూపు
చూపని యాశ్చర్య శోభుఁడీవె
శ్రుతులెంచు కడు నీ చిత్రింబు చూపక
చరియించు నాశ్చర్య పురుషుఁడీవె
సనకాది హృదయంబులనునిల్చి చిక్కక
పారిన యాశ్చర్య చోరుఁడీవె
జగములనీవయై జగముల నంటని
యాశ్చర్యగారడి యనఁగనీవె

తే. అన్ని యాశ్చర్యములమీరి యవనిఁజేరి
జగతి నాశ్చర్య క్రీడల వారివారి
చూడనాడించు నాటక సూత్రుఁడీవె
నవ్య గుణబృంద గోవింద నందనంద.

శ్రీకృ—ఉద్ధవా! మాతల్లికి పాలు త్రాగుదునా పాయసముఁ దిందునాయని సందేహము గలిగినది.

ఉద్ధ—కృష్ణా! నిన్నుఁగుమారునిగా పొందిన సందేహము బూడ గళవా? అంతకు మీతల్లి యెక్కడనున్నది?

శ్రీకృ—ఎక్కడనున్నదా? మనమాట లాలింపవలయునని యందు మఱుగున దాగియున్న మాతల్లి నెక్కడ చూపగలను?

[ప్రి:—శీఘ్రముగా నపుడు యశోద పాఱుచు. అనుబంధము 30]

యశో—[కృష్ణు నాలింగనము జేసికొని ముద్దాడును.]

శ్రీకృ—జననీ! ఎక్కడనుండి వచ్చితివి?

యశో—కుమారా! యెక్కడనుండి వచ్చితివననేల? నీకు తెలియదా? యదియుండనీ. నీవెక్కడపోయియుంటివి నాయనా? అట్లెక్కడికిని బోవరాదు. ఇంటిపద్దనే యాడుకొనుచుండుము. చూడుము మొన్న పూతనయను రాక్షసి నిన్నెంత బెదరించెను.

శ్రీకృ—అవునమ్మా. దానిని జూచినంతనే భయమగుచుండెను. ఇంక నేను వెలుపల పోవనేపోవను. లోపలనుండెదను. కాని నాకొక బంగారు బండి నిప్పింపుమమ్మా. (అనుబంధము 31.)

యశో—నాముద్దులయ్యా! నాకృష్ణస్వామి! ఏమిమాటలయ్యవి? అన్నియు నిచ్చెదను లెమ్ము (అని ముద్దుపెట్టుకొని) సంకకెత్తుకొనును.

శ్రీకృ—చూడుమమ్మా మరి మాయన్న రాముడు, నందుని పిల్లవాండ్లు నన్ను "పూతనను జంపినవాడు" "రాక్షసిని జంపినవాడ"ని యెగతాళి జేయుచున్నారు.

యశో—ఏమో? ఉండినుండవచ్చును. నాయనా! నీవుగాక మరి యెవరు చంపిరి?

శ్రీకృ—లేదమ్మా. నేను కండ్లుమూసుకొని యుంటిని. మీరుగట్టిగా నరచితిరి. అందుకేయది చనిపోయెను. నాకేమి తెలియునమ్మా.

యశో—నీకేమియు దెలియదో? కానిమ్ము (అని కృష్ణుని నొక మంచముపై పరుండబెట్టిపోవును. కృష్ణుడు నిద్రించినట్లు నిద్రించి తల్లి పోవగనే లేచును.)

శ్రీకృ—ఉద్ధవా! ఇటురమ్ము. మనమాటాడుకొనఁబోవుదమా? మన చెలికాండ్రెక్కడనున్నారో పిలుచుకొనిరమ్ము.

ఉద్ధ—స్వామీ! మీతల్లివలదని చెప్పిపోయెనే! మనమాటలాడఁ బోయిన నామెకు కోపమురాదా?

శ్రీకృ—పోవుదరమ్ము. మాతల్లికోపమును నేనుతీర్చలేనా (నిష్క్ర)

(యవనికనెత్త ప్రాఁదోట ప్ర, కృష్ణాదులు అను 32)

శ్రీకృ—మీరందఱు నేను చెప్పినట్లు వినవలయును. నేను రాజును మీరందఱు నాసేవకులు. నేను రాజ్యము నేలునట్లును మీరు నాయాజ్ఞకు లోఁబడినట్లును నాడుకొందము రండు. ప్రజలకు రాజభక్తియే పరమభూషణము. పరమశ్రేయము శిరమున ధరణీయము.

సీ. పాలించు రాజన్న పరమదైవము నాఁగ
భావించి ప్రార్థింపవలయునండి
అరయరాజాజ్ఞ దైవాజ్ఞగా నెంచుచు
తలశిరంబునఁదాల్ప వలయునండి
భూపతి కెందైనఁ దాపంబు కల్గిన
తెలసి దానిని బాపవలయునండి
ధరణీశుఁడెందైనఁ దప్పులఁ జేసిన
ప్రార్థించి త్రిప్పఁగా వలయునండి

తే. గీ. పతికి హితమును దలపంగ వలయునండి
ధరణినాయకుఁ గినియఁగా దగదునండి
రాజభక్తిని మఱువంగ రాదునండి
అపుడు సద్గతి మనకెందు నలరునండి.

(అనుబంధము 33 ప్రవేశము ఒక బండి.)

శ్రీకృ—ఇదిగో! బండి, ఈబండి బాగుగా నున్నది. దీనినెక్కి యాటలాడఁ బోవుదము.

ఉద్ధ—కృష్ణా! చూడు. ఈబండియేమో విచిత్రముగా నున్నది. బండికి యెద్దులులేవు. బండిలో మనుష్యులులేరు.

శ్రీకృ—బండికెద్దు లెందుకు కావలయును? [illegible] చూడు నీవుచూడలేదా? అదేమి చిత్రము? ఇందు మనుష్యులులేకున్న మనముకూర్చున్న మనమే మనుష్యులము.

1. బా—ఇదియిష్టము బావా. మేమురాము. [illegible] బండి [illegible]. ఏమియుపాయము రాకయున్న మేమును వచ్చెదము.

శ్రీకృ—బాగుగ నున్నది. [illegible] మాట [illegible] పోయినది. [illegible] మనగ[illegible] [illegible]లగుచుం[illegible]? నేనే[illegible] [illegible] నాకును [illegible]. ([illegible] బండిని [illegible] తన్నును. [illegible] బండి [illegible]నుండి యొకరాక్షసుడు వెలివడును. బాలు[illegible] భయపడి [illegible] [illegible]. కృష్ణుడా రాక్షసునితో యుద్ధమాడి [illegible]ంచును.

(యవనిక పడును.)

తృతీయరంగము : [illegible]

[స్త్రీవేషము—[illegible]]

కమ—పద్మా! [illegible]? [illegible]? [illegible] యుండవచ్చునా? ఎంతమోసగడ! [illegible] నుండనివ్వడే? ఎంతవెన్న ఒకరికి సాధ్యమా?

పద్మ—వీడే యుండవలయునే! [illegible] ంతలావుగా గుం[illegible] ముగా నన్నుగనుండునా? పాలుత్రాగి లావౌచున్నాడు. [illegible] గుండ్రముగా నుంటున్నాడు. వెన్నమ్రింగి నన్ను [illegible]చున్నాడు.

కమ—నీవనుమాట నిక్కము, నాకే యనుమానము గలిగినది

మూడునెలలక్రిందట వానిపొట్ట కొలతతీసికొనియుంటిని. మొన్న చూతు గదా! అరంగుళము లెక్కువయినది.

పద్మ—అబ్బ! మూడు నెలలలో నారంగుళములా? అందుకే గాబోలు! నన్నమే తినడు. అయిన మాయత్త మాచుట్టు కొట్టుకొను చున్నదే! దానికేమి చేయవలెను?

కమ—కొడుకు గనుకింత యభిమానము. మాతల్లి మీతల్లి యిందుండిన నెంత బాగుగనుండును?

[ప్ర-రక్తాక్షియను మగనితల్లి మరుగున నుండి పైమాటనువిని]

రక్తా—మీరుతినునదిగాక మీతల్లులు వేరే కావలెనా? తినితిని బాగ మదికన్నారు. ఏమిచేసెదరు? మీతల్లులెందుకు కావలెను? మీనామగ నితో కావడిలోనుంచి వెన్నమీగడ ప్రతిదినము పంపండి. వెధవముండ కొడుకు. వానిపనియేమున్నది? మీమేనమామ పడిచచ్చును.

కమ—(పద్మతో) నవ్వెనే పాపముండ. మనమాటలు మరుగున నుండి వినినది గాబోలు? ఇప్పుడేగ్గిన్నాము. కొంచెము మనచెయ్యి చూపుదము. భయపడకుము.

పద్మ—అప్పును. అట్లనేకానిమ్మా. నేనేమియు భయపడను. (అని కాలిపై కాలు వేసుకొని కూర్చుండును)

రక్తా—ఏమే? నామాటల కొంచెమైనను లక్ష్యపెట్టవు? అత్త యని కొంచెమైనను గౌరవములేదు. కాలిపై కాలు వేసుకొని విఱ్ఱవీగు చున్నావు. "భయపడకుము" అని వేరేఅంటావు. అప్పుడే. మగనికే భయపడనివారు నాకు భయపడెదరా? అంతభయమున్న నింత వెన్న మీగడ లోలోన పాడుచేయుచుంటిరా?

పద్మ—మే మేమి పాడుచేయలేదు. అంత నీవు నీకొడుకే.

కమ—పద్మా! అత్తగారికి మర్యాద చేయవలెనంటే అట్లేలచేసె దవే? రమ్మా. మర్యాద చేయుదము. మహారాణిరాణిశ్రీ సౌభాగ్యవతి కుంకుమ శోభితులైన అత్తగారు - పెద్దత్తగారు - దయచేయండి

పై సదయచేయండి. ఇట్లు దయచేయండి. పద్మా! అత్తగారు వచ్చినారు. కుండక్రింద వేయుము. అత్తగారూ! కుండక్రింద వేయుదుమా? బాస క్రింద వేయుదుమా?

రక్తా—నన్ను బాసక్రింద వేయుదురా? ఏమమ్మ వేసెదను. పడ కలకుచ్చెక్రింద. ఇంతకొన్నావా? ఇంత కుచేష్టయా? హాస్యమాడెదరా? (అని పద్మను కాలితో తన్నును.)

కమ—
పద్మ— } ఆహాహా! అత్తగారికాలికి దెబ్బతగిలెనేమో. (అని చెరియొక కాలినిబట్టుకొందురు. రక్తాక్షిక్రిందపడిలేచి యేమ్చుచు «వరేచందా చచ్చితిరా" (అనినిష్క్రమించును.)

కమ—(నవ్వుచు) ఇంక వానినిఁ బిలుచుకొనివచ్చునేమో? రాని

పద్మ—వాఁడువచ్చిననేమిచేయును? ఊరక యెక్కసముచూచినను మాచుట్టు సన్యాయముగ మొత్తుకొనుచున్నది. [ప్రవేశము-చందుఁడు)

చంద—ఏమియేమి మాయమ్మ అట్లరచెను? మాయమ్మయెక్క డ? ఏమిచేసితిరి?

కమ—మేమేమిచేసితిమి? మమ్ములనేకొట్టి తానుక్రిందపడియే డ్చుకొనుచు పోయెను.

చంద...అంతయేనా? సరే. మాపల్లావు యీనినది. జున్నుతిన వలెనని నాకు బహుఆశ. మీరెవ్వరైనను పాలుపిండి జున్ను చేసియివ్వండి

పద్మ—వెన్నమీగడ చాలకపోయెనేమో? జున్ను వేరేకావ యునేమో?

చంద—«వెన్న" మి? «మీగడే" మి? «బాగుగనున్నది. నాకే రోచనగానున్నది. వెన్నమీగడ యెవఁడాంగలించేది తెలియకున్నది. నాకిన్నమేపోదే మీపుణ్యము పాలుపిండండి.

కమ—పల్లావో? సరే. ముందుపోయిన పోవుచున్నది. వెనుక పోయిన తన్నుచున్నది. మీతల్లితో చెప్పుము పాలుపిండుమని. మేము జున్నుకాచెదము. (ప్రి--రక్తాక్షి-ఒకప్రక్కన పీటకగూడక.)

పద్మ—అవును తన్నిన మీతల్లి నేతన్ననీ.

రక్తా—నన్ను తన్నవలెనా? ఇంతకొవ్వా? (కాలితో తన్నును.)

కమ-} ఓహోహో! అత్తగారికాలునొచ్చెనేమో. (అనిరక్తాక్షి
పద్మ-} దగ్గరకు పోబోవ.)

రక్తా—నాకాలిదగ్గరవచ్చిన మీ యెముకలు విరుగఁగొట్టెదను, కాలుపట్టి పడవేయఁజూచెదరా? (చందునిచూచి) గాడిద! వెధవ! చేతకానిపంద. నీవుండియు నన్ను దూషించుచుండ నూరకున్నావా? (అను 3సా)

చంద—(అందరిని సమాధానపరచి) అమ్మా! నీకేమియు తెలియకున్న ఏమిసంగతి చెప్పుము.

రక్తా—ఏమిచెప్పనది నీతల? ఇంటిలోని వెన్న మీగడ అంతయు వీరిద్దరు దొంగిలించి, తిని, అమ్ముకొనుచుండ నతోనేమి చెప్పగలను? నేనైనను మగవాఁడనై యుండిన వీరిపని చేయుచుంటిని.

పద్మ—అదిగో? మరల నీనోరేనా? ఊరకకూయకుము. నీకొడుకేఅంతయుతినిపనుచేయునది. ఊరకమాచుట్టుకొట్టుకొనుచున్నావు.

కమల—అవునవును. నీకొడుకుతిండి మాగోడు పెట్టుకొనుచున్నావు.

చంద—ఇదేమి నాప్రాణముపై వచ్చెనే?

రక్తా—(చందుని) నిజముచెప్పుము. ఎవరుదొంగిలించిరి?

చంద—అయ్యో గ్రహచారమా. ఇదేమి. నా కేమియు తెలియదమ్మా.

కమ—లేకపోయిన నీమూడు నెలలలో నింత గుండ్రముగ బలియుచుంటివేమో?

పద్మ—లేకపోయిన నింత నున్నగుండుంటివేమో?

చంద—అయ్యో! నా కన్న మేలేక దిగిపోవుచున్నానే?

రక్తా—వారనిననేమి నాయనా. దృష్టితీసెదనులెమ్ము. అయ్యో! కొడుకా! యెంతదిగిపోతివి? వీరిదృష్టితగిలె కాబోలు.

కమ—అవునవును. మాదృష్టియే. గొంతులో నొకచిప్పకట్టుము.

పద్మ—గవ్వలు జోడి కట్టుము.

రక్తా—చాలులే మీ హాస్యము. మీ కొఱకై యుండిన—

చంద—చాలులే ఛీ. ఛీ. అట్లనకుము. అమ్మా! నా కొక యుక్తి తోచుచున్నది. అట్లుచేసిననిక్కము బయలుపడును. మనమందిరము నేడొకటేచోటన పండుకొందము. ఎవరినోటికి వెన్నమీగడగుట్టలుండున్నవో వారు తినినట్లు. చేతికి గుర్తులుండిన వారెవరికో యిచ్చినట్లు.

రక్తా—ఇది బాగుగనున్నది. (అందఱు నిద్రింతురు.)

[ప్రవేశము—కృష్ణుడు పాడును. అనుబంధము ౪౫.]

(ఇంటిలోని వెన్నసంతయు తిని రక్తాక్షి నోటికి చేతికి పూసివెళ్ళి పోవును. తరువాత నొకరొకరుగా లేచి చూచుకొందురు. కమల పద్మ ముసలిదానిని చూపించెదరు.)

కమ—(రక్తాక్షికొక యద్దమును జూపును.) అబ్బ! ఇప్పుడు దొరికె. దొంగ. లోలోననేతిని మా చుట్టు మొత్తుకొనుచుండెను.

పద్మ—తనమీదితప్పు బయలుపడకుండ ముందుముందే మాపై వేసి తాను తప్పించుకొనుటకు చేసినయుక్తి,

రక్తా—(చెయ్యిచూచుకొని యాశ్చర్యపడుచుండును.)

చంద—నామీదే మోతప్పను.

రక్తా—(యోచించి) ఇప్పుడు తెలిసెను. మీరందఱు అనేకమై మంచి నిద్రపట్టినప్పుడు నా కంటించితిరా? ఇంత మోసమా? చందా! నీవుకూడ వీరికిలోనైతివికదరా? అవునులే. భార్యలే యెక్కువగాని—

చంద—అమ్మా! నీ పాదములంటి చెప్పెదను; నా కేమియు తెలియదు. నాకు మంచి నిద్రపట్టియుండెను.

రక్తా—అట్లైన నిదియంతయు వీ రిద్దరిపనియా? కానిమ్ము. ఇంక నను ప్రొద్దున్నదికదా; ఇప్పుడు చేసెదను వీరిపని.

కమ—పద్మా! ఇక మనకంటించునేమో. మనము బహుజాగ్రత

తో నుండవలెను. కండ్లు మూసుకొని నిద్రపోయినట్లు చేయుదము. మన దగ్గరకు వచ్చినతోడనే పట్టుకొందము.

పద్మ—అవును. అట్లనే చేయుదము. నీకు నిద్రవచ్చిన నాకుచెప్పుము. నాకు నిద్రవచ్చిన నీకుచెప్పెదను.

చంద—చూచెద నీ రాత్రి యేమేమి వింతజరుగగలదో బహు హెచ్చరికతో నిద్రచేయు వానివలెనుండి యంతయుం దెలిసికొందును. (మరల నందరు పండుకొందురు. చందురుమాత్రమెంత ప్రయత్నించినను తాళజాలక నిక్కముగా నిద్రచేయును. శ్రీ-కృష్ణుడు-కుండలోని వెన్నతీసి చందునినోటిలో పెట్టును.)

చంద—(వెన్నను మ్రింగుచు, నిద్రలో కలవరించుచు.) నాకింతయు తెలియునులెమ్ము. ఊ. ఊ. ఇంకింత. ఇంకింత వెన్న వెన్న.

కమ—పద్మ (కండ్లు తెరచి ఆశ్చర్యపడుదురు.)

చంద—ఇంకింత ; నాకు తెలియును ; ఇంకింత.

కమ-పద్మ—(గట్టిగా నవ్వుదురు కృష్ణుడు పరువెత్తును. అందఱుతని వెంబడింతురు. చందుడతనిబట్టి తెచ్చి పెట్టెలోవేసిదానిపై కూర్చొనును.

కమ—(రత్నాక్షితో) ఇప్పుడైనను తెలిసెనా యెవరు దొంగతనము చేయునది? నీ నోటికి వెన్న నంటించినది సహితము మేమేయంటివే?

చంద—నేనుమాత్రము నిద్రించియుండిన నాపై నచ్చుచుండెనేమో?

పద్మ—అవును ; చాలా మేలుకొని యుంటివి. నిద్రలోనసే కండ నిండ వెన్న మ్రింగితివి.

చంద—పోమ్ము. యశోదను పిలుచుకొనిరమ్ము. (పద్మ యశోదను తెచ్చును.)

రామ్మా! యశోదమ్మా! నీ కొడుకు ప్రతిదినము మా యింటికి వచ్చి, వెన్న, పాలు, దొంగలించుచుండెను ; ఈ నాడు పట్టి పెట్టెలో వేసియున్నాము.

యశో—నా కుమారునినా? మా కృష్ణునినా? కల్ల. కల్ల—

చంద—మీ కృష్ణునినే, మీ చిన్ని దొంగకృష్ణునే. ఏడీ? వాఁ డెక్కడ?

యశో—ఇంటిలో నున్నాఁడు?

చంద—హాహ్హాహ్హా! ఇంటిలో నెక్కడనున్నాఁడు? ఈ పెట్టెలో నున్నాఁడు.

యశో—పిలుతునా: (అని «కృష్ణా» అని యరచును. ఒకమూల నుండి శ్రీకృష్ణుఁడు పరుగెత్తి వచ్చును. అందరును ఆశ్చర్యముతో చూచు చుందురు.) యవనికపడును.

[నందుని గృహముంభాగము కమలా, పద్మ, రక్తాక్షి,చందులు]

చంద—తప్పక చెప్పియేతీరవలయును. పిలువుము. యశోదమ్మను పిలువుము (కమలపోయి యశోదను పిలుచికొనివచ్చును)

యశో—ఎవ్వరు మీరు? యింందేల వచ్చితిరి?

చంద—(రక్తాక్షితో) అమ్మా! మనమింందేల వచ్చితిమే?

రక్తా—ఊరకుండుము. నేనంతయు చెప్పెదను.

చంద—కాదు. కాదు. తాళుము. నేనే చెప్పెదను.

యశో—(చందునితో) ఎవరు నీవు?

చంద—నేనా? నేను. నేనే.

యశో—అది సరియే. కాని, నీపేరేమి.

చంద—నాపేరా! హాహ్హాహ్హా! నేను మాయమ్మ కొక్కడనేకొడుకు. అందుకై మాయమ్మకునేనుచాలాముద్దు. (రక్తాక్షితో) కదేమమ్మా! మాయమ్మ నన్ను ముద్దుగాచందూ, చందయ్యా చందమామా, చం దాయని పిలుచుచుండును.

యశో—ఈమె యెవరు? (రక్తాక్షినిజూపుచు)

చంద—ఆమె మాయమ్మ అమ్మ అమ్మ! ఔనా! కాదే!అమ్మా!

యశో—సరియే. (కమలాపద్మలజూపుచు) వీరెవ్వరు?

చంద—హ్హాహ్హా! (సిగ్గునభినయించును)

యశో—భయము లేదు లే చెప్పుము.

చంద—ఇదినాభార్య. అదినాభార్య వీరిద్దరునాభార్యలు దీనికేనేను మొగుడు. దానికినేను మొగుడు వీరిద్దరికినేను, మొగుడు భర్త యజమానిని, అధిపతి, రాజు, అంతానేనే. నేనుకూర్చొనుంటే నిలుచొంటారు (కమలకునట్లు ప్రవర్తింపుమని సైగజేయుచు అది నిష్ఫలమగును) లెమ్మంటే. లేస్తారు. (పద్మను సైగజేయును. వ్యర్థమగును. యశోద దానిని చూడకుండునట్లు) ప్రయత్నించును. అమ్మా! వీరికిబహుభయము. బహుభక్తి బహుప్రేమ బహు గౌరవము బహుమర్యాద అంతాబహు.

యశో—అయిన నీవునునదేమి?

చంద—(రక్తాక్షితో) అమ్మా! మనమనునది యేమే?

రక్తా—ఏమనునదినీతల కమలా! పద్మా! మీరుచెప్పండి.

చంద—లేదు. నేను చెప్పెదను.

రక్తా—చాలు. చాలు. ఊరకుండుము.

కమ—పద్మ (ఏడ్చుచు) అమ్మా! మీకృష్ణుడు మాయింటికి—

చంద—ఛీ. ఛీ. అట్లుకాదు. ఏడ్చి యైనాచెప్పండి, లేక చెప్పి యైనాయేడ్వండి. లేకున్న నేచెప్పుచుండెదను. మీరు గొప్పండి.

రక్తా—అమ్మా! మీకృష్ణుడు—

చంద—అమ్మా! మీకృష్ణుడు—

రక్తా—ఛీ యూరకుండుము. అమ్మా! మీకృష్ణుడు.

చంద—మీదొంగకృష్ణుడు వెన్నకృష్ణుడు—

రక్తా—(చందుని నోరుమూసి) మీకృష్ణుడు రోజు మాయింటికి వచ్చి, పాలు, పెరుగు, వెన్న.—

చంద—నాకు కొంచమైనాయివ్వక—

రక్తా—తినుచున్నాడమ్మా. వానినిదండింపకున్న మేమి కనుండ

జాలమమ్మా. (ప్రి. కృష్ణుడు)

యశో—ఔనా! కృష్ణా! యిదంతయు నిక్కమా.

కృష్ణ—నాకేమియు తెలియదమ్మా.

చంద—ఆ. యేమియు తెలియదమ్మా. (కృష్ణునిస్వరముననుకరించుచు) (అనుబంధము.)

యశో—అయిన నన్నిప్పుడేమి చేయమందువు.

చంద—ఏమి చేయుమందునా! మాయవెన్న మీరాగడ. పాలు అంతయు నిమ్మనుచున్నను.

కృష్ణ—(సమీపించుచు) అన్నియు నివ్వవలయునా!

చంద—ఆ. ఆ. దూరమునుండియే యడుగుము. (కమలాపద్మల కరములగ్రహించి, రక్షాత్మి, వెనుకనుండి) ఔను. అంతయునివ్వవలయును.

కృష్ణ—ఇవ్వకున్న నేమిచేతువు?

చంద—ఆకాశమును తలక్రిందు జేసెదను. భూమినిపైనజేసెదను. పాలన్నియు నేనేత్రాగెదను. కుండలునెల్ల బ్రద్దలుకొట్టెదను.

కృష్ణ—భేష్. భేష్. పోయి మీయింటియందు కుండలన్నియు పరీక్షింపుము. పొమ్ము.

చంద—(కమలాపద్మలతో) చేతులుగట్టిగాపట్టుకొనుము. తెమ్మా మావెన్న పాలు మీరాగడలను మాయింటికిరమ్మా నిన్ను కట్టివేసెదను.

యశో—కట్టివేసెదవా! నిలుము. మిమ్ముల కట్టివేయించెద.

చంద—ఆ. ఆ. వలదు. వలదు. అనుచు నిష్క్రమము.



చతుర్థరంగము—నందుని గృహము.



యశో—సీ. మా. నవమాసముల నేను మోసి కంటిని వచ్చెట్లు

నరుడు గానింటింట తిరిగితయ్యా?

శ్రీకృ—కరపాదములు లేక కావింతుచరియింతు

నదియేమి యాశ్చర్యమాయెనమ్మ

యశో—చనుబాలు త్రావఁగఁజాలవే వింటిటఁ
పాలెట్లు హరియింపఁ బనిగితయ్య?
శ్రీకృ—హరియింతు బ్రహ్మాండమంటఁ నేనుక్షీరముల్
హరియించుటదియెంత యరుసఁటమ్మ!
యశో—ఎఱుఁగవే మాటలు యిలుబాసి యెఱుఁగవు
నెఱియాటలెట్లాడ నేర్చితన్న?
శ్రీకృ—ఆటాడ నేర్తునే నాడింపనేర్తును
నాయాటలెఱుఁగ నీకవునెతల్లి?
యశో—పెఱవారు తిలకింప వెఱపొందు నీవెట్లు
చోరుఁడవై పొరుగింట్లదూరితన్న?
శ్రీకృ—మునులకు చోరుఁడనై, ఘనులకు చోరుఁడనై
గొల్లలకు నేచిక్కకుందునమ్మ.
యశో—తే-గీ. దుండగంబులు చాలాయె నందనోప
శ్రీకృష్ణ— ఏమియెఱుఁగను యేపాపమెఱుఁగనమ్మ
యశో— నిన్నుబంధింతు దండింతునన్నయింక
శ్రీకృష్ణ— కరుణగనుమమ్మ మాయమ్మ యనయుమమ్మ.

యశో—తుంటరికృష్ణా! నీతుంటరితనము నానద్దచెల్లునా? ఎక్కడికిఁబోయియుంటివిరా యింతసేపు? ఇంటిలో నేసుపండుగ్రమైయుండ తిరిగితిరిగి యిప్పుడిల్లుచేరితివియేమా? ఈదినము నీపనిపనిగ చేసెదను. చెప్పుము. (అను. 36.)

శ్రీకృ—అమ్మా! నే నెక్కడికీనిఁబోవలేదు. ఇంటిలోననేయుంటిని. గాని. మరి—

యశో—మరి-గిరి. నీదొంగచేష్టలు నాకుఁదెలియును. మహామోసగాడవు. మొన్నపుట్టి యీదినముకండ్లుతెరచి యెక్కడనేర్చుకొంటివిరా?

శ్రీకృ—నామాటవినవే? నామాట సాంతముగావిని నీకే కరుణగలిగిన విడువుము, లేకున్న నీవుచలసినట్లొనర్పుము. మనరాముఁడు,

గోపాలుఁడు, ఉద్ధవుఁడు. నన్నాడుటకు రమ్మని పిలిచిరి. "నేను రాను. మాయమ్మకొట్టును. మీరుపొండు" అని చెప్పితిని. పండుకొంటిని. లేచి చూతుఁగదా వారు నన్నాతోటలో నాడించుచుండిరి. నేనాడుచుంటిని ఇందు నాదేమితప్పు నీవేచెప్పుము.

యశో—(చిఱునగవునవ్వి) ధూర్తగోపాలా! కాదు, నీవు పడుం డినవాఁడ వెట్లాటలాడితివిరా?

శ్రీకృ—అమ్మా! నాసంగతి నీకు బాగుగా తెలియదుకాఁబోలు. నేను పండుకొనినచోటునుండియే యన్నియాటలాడెదను. అందరిని నాడిం చెదను. నీయట్టివారడిగిన నాకేమియుఁ దెలియదని యూరకుండెదను.

యశో—అయ్యో! వాచిన్నికృష్ణా! ఇంతయీడునకే యెంతనే ర్చితివయ్యా. (అని చేతిలోనికెత్తును పారవైచి ముద్దాడును.)

[ప్రవేశము—ఒక బాలకుఁడు.]

బాల—అమ్మా! యశోదాదేవీ! (కృష్ణునిఁజూచి రహస్యముగ) చెప్పుదునా?

శ్రీకృ—(వలదని సైగఁజేయును.)

బాల—నీకుమారుఁడు మన్నుఁదినియున్నాఁడు పలుమారు మేమెంత చెప్పినను వినలేదు. భూమికిని వీనికిని మిక్కిలిప్రేమయున్నట్టున్నది. (నిష్క్ర)

యశో—ఔనాకృష్ణా? తినుటకు నింటియందు పిండివంటలులేవా? ద్రాక్షాదిఫలములులేవా? ఇంటనేమితక్కువైనదని మన్నుఁదినెదవురా? "అంగడిలో అష్టభాగ్యముఁ అల్లునినోటశని" యన్నట్లున్నదే నీచర్య?

కం. మన్నేటికి భక్షించెదు,
మన్నియమములేలనీవు మన్నింపవు నీ
యన్నయుసఖులును జెప్పిరి
రన్నా మన్నేలయితరపదార్థములుండ.

శ్రీకృ—అమ్మా! వీరిమాటలనానీవునమ్మునది? అబ్బబ్బబ్బ!

యెంత కల్లలాడుచున్నారు! భూమి నాకుప్రియురాలు నిజమే. అయిన
మన్ను దినునంతటి నెట్టివాఁడనా నేను?

శా. అమ్మా! మన్నుఁదినంగ నేశిశువునో యాఁకొంటినో వెఱ్ఱినో
నమ్మంజూడకు వీరిమాటలు మదిన్నన్నీవుగొట్టంగ వీ
రిమ్మార్గంబు ఘటించిచెప్పెదరు కాదేనిన్మదీయాస్యరం
ధ్రమ్మాఘ్రాణముఁజేసి నావచనముల్తప్పైన దండింపవే?

యశో:—అయిన వీరిమాటల సత్యములా;

శ్రీకృ—అసత్యములా? ఇంకను అసత్యములా? అమ్మా! వీరితో
నేనాడుటకుఁ బోవలేదు. కావున నిట్లు చెప్పుచున్నారు. (అను, 37)

యశో—అయిన నేదీ నీ నోరు చూపుము.

శ్రీకృ—(నోరు తెరచును. విశ్వరూపమగుపడును.)

యశో—(దిగ్భ్రమము నభినయించి) ఆహా! యిదేమి చిత్త
భ్రాంతియో లేక మనోవికారమో?

మ. కలయో, మోహమొ, మాయయో, యితరసంకల్పార్థమో సత్యమో
తలపన్నేరక యున్న దాననొ, యశోదాదేవిగానో, పర
స్థలమో, బాలకుఁడెంత యీతని ముఖస్థంబై మహాలోకము,
జ్వలమై యుండుట కేమిహేతువొ? మహాశ్చర్యంబు చింతింపగన్॥

పరమయోగులకైనను జ్ఞానులకైననుఁ జూడనసాధ్యమైన రూపమునుఁ
గాంచితినే? బాలుఁడు; ఏమియుఁదెలియనివాఁడు. ఇట్టికృష్ణుని ముఖము
నందీబ్రహ్మాండజాలంబుఁ గనుపించుటయెగా? ఆహా! ఇది వైష్ణవమా
యయో, నాపూర్వసుకృతఫలమో తెలియకున్నది. (బాలునిఁజూచి)
కృష్ణా! ఏమినీమహిమ?

శ్రీకృ:-ఏమున్నదమ్మా? నీవేకండ్లు మూసికొంటివి; నీవే తెరచితివి.

యశో:-అవును కృష్ణా! నీవుమిక్కిలి సుశీలుఁడవు. ఇదిగో నాకుకొంచెము
పనియున్నది. పోయివచ్చెదను. నీవిచ్చటనేకూర్చొనియుండుము.
ఎక్కడికైననుఁబోతివేని నిన్ను బాగుగ శిక్షించెదను.

శ్రీకృ—నే నెక్కడికినిఁ బోవనమ్మా. నే నెక్కడికినిఁబోవకున్నను నన్నియు నా వద్దకే వచ్చినట్లు?

యశో—వలదని యూరక బంపుము. పెంపృరిక. (నిష్క్రమణము)

శ్రీకృ—ఈ తల్లికి నేనుచేయు బాలక్రీడలచేత మన మానంద పరవశమైయున్నను నొక్కపరి నే నొనర్చు పరమాద్భుత కార్యముల వలన నన్నే దైవమని భావించుచున్నది. కావున నా మాయచే నామెజ్ఞానము ను నశింపఁజేసి నన్ను పుత్రుఁడనియే భావించునట్లు చేసెద. అను మన మున కొక నిర్ధారణ కలుగకుండ చేసెదను. (నలుదిక్కులఁ జూచి) ఎవ్వరు నులేరు. ఇచ్చట నొక క్షీరభాండమున్నది. దీనిలోని పాలను మనసార ద్రావెదను. (అని కొంత త్రాగి భాండమునకు రంధ్రమునొనర్చి పరుగె త్తును. పునః ప్రవేశము—యశోద.)

యశో—ఔరా! ఏమి నా భాగ్యము! హరబ్రహ్మాదులు సైత మెవ్వని పాదరజంబును నొందనేరక యనవరతము వేకరుచుందురో, యనే నేక శతసంవత్సరములు వాయు నిరోధమునుఁ జేసి పాదాంగుష్ఠము భూ మిపై నిలిపి తపమొనర్చు నిరతతాపసులైన నెవ్వని సాక్షాత్కారము గ నేరక కష్టించుచుందురో, వ్రతనియమాదులొనర్చిన పరమకర్మయోగు లైన నెవ్వని సన్నిధానమునుఁ గానేరరో, సన్నిహితయై, సహచారిణి యై యున్న నా రమాదేవి యెవ్వనియాశయమును గ్రహింపకుండునో, యట్టి శ్రీ రమాపతి, నారాయణుఁడు నా కెంతయుఁ గుమారుఁడై, నా యంక పాళిశయనించి మనోహరపుమాటలవలన నన్నుఁ గృతార్థురాలినిగా జేయుట నా తొలిజన్మమునఁ జేసినతపఃఫలమేగదా? అదేమిమాయయోకాని యెంద రెందఱు మహనీయులు నీ కుమారుఁడు దేవదేవుఁడని బోధించినను పుత్రవాత్సల్యమే కలుగుచున్నదిగాని భక్తిరస ముద్భవింపకున్నది. కాని మ్మా. భక్తివిశేషమున ధ్యానించుటలేకున్నను నా పరాత్పరుని దర్శన స్పర్శన సల్లాపాదులచేనైన నాకు ధన్యత కలుగకపోవునా? (అందందు చూచి) ఆహా! మా చోర గోపాలుఁడెక్కడికో పోయియున్నవాఁడే?

నన్ను కనుమరిగించి యెక్కడికిఁబోయియుండును? ఎంతకాచెదనన్ను నూ
మా గోపాలకృష్ణుఁడు నన్నే మోసగించు చున్నవాఁడే? ఇప్పటినుండియే
యిన్ని టక్కులు, యిన్ని మోసములు నేర్చిన ముందెట్లగును? ఇఁక వీని
ని దండింపకున్న విధిలేదు. (కొంచెమాలోచించి) ఆహా! యెట్లు దండిం
తును? నిండుతుమ్మెదలబారి నిరసించు ముంగురులు నిటలప్రాంతమున
నటియింప, శారదచంద్రచంద్రికావిశద మనోహరమందహాస మధురబిం
బమున కొక వింతకాంతినివ్వ, ముల్లోకంబులఁ గొనఁజాలు వెలలేని సొబ
డా పురల వలపు సొంపుల వెలిజేయు వీక్షించిన నానంద మోక్షరాజ్య
మొసంగు పుండరీకాక్షముల పరిపుండరీకాక్షమహిమము నుగ్గడింపఁ
పున్నమచందురు విన్నాణము నెన్నదన్న వెలలేని చెలువునించు మో
ముఁ దిలకించినవారి ధన్యుల జేయుచుండ, పదునాల్గులోకంబులనైనఁ భరి
యింపఁజాలు తిన్ననిబొజ్జకదలాడుచుండ, ప్రత్యవయవంబునఁబడి పొంగి,
పొరలి, పైనురుకు లావణ్యసుధారసంబు కన్నులకొక పరమానందమ్ము తెలు
నించు మారాజగోపాలు, మణిదర్పణకపోలు, సుగుణాలవాలు, అష్టమీ
చంద్రవిభ్రాజదళికఫాలు, నాముద్దులబాలు నాచేతులారఁ శిక్షింపఁజాలు
దునా! (యోచించి) అయ్యో! శిక్షింపకున్న నెట్లు; లాలనము చేయుటవలన
ననేక దుర్గుణములావరించును; శిక్షించిన ననేక సుగుణము లావరించునని
గదా లోకానుభవము? ఏమిచేయుదు నన్నను జేతులాడకున్నవి? దుష్ట
చేష్టల నవలోకించి శిక్షింపవలయునని మనమున నెంతయో నిర్ధారణ పరి
చుకొని పోవుదునుగాని, దగ్గరకువచ్చి మావేణుగోపాలుఁ డమ్మాయని
చేతులెత్తి, యేమియుఁ దెలియని రీతి ముఖమువంచి, నేత్రములనుంచి చి
న్ని చిన్ని కన్నీటి బిందువుల విడిచెనా ఉన్న కోపమంతయుఁ బోయి
యెక్కడలేని ప్రేమయు చెలివచ్చినా దేహమునే మఱపించును. (క్షీరభా
ండమునుఁజూచి) ఆహా! ఇచ్చటనున్న పాలన్నియు త్రాగిపోయి యున్న
వాఁడే? ఎట్లైనను నేను దొరికెనా వాని శిక్షింపక మానను. కృష్ణా!
కృష్ణా! (నిష్క్రమణము)

(యవనిక నెత్తఁగా శ్రీకృష్ణుఁడు పరుగెత్తుచుండును.)

యశోద వానిని వెంబడించుచు. [అనుబంధము 38]

యశో:- (కృష్ణునిఁ బట్టుకొని) చోరగోపాలా ! ఇంక నిన్ను విడువను. పసిబాలుఁడవని పోవనిచ్చినట్లంతయు నీపోకలు మానవుగదా? ఈ గోకులంబుననున్న బాలకులందఱు నెట్టి సుస్వభావులై యున్నవారు చూడుము. నీవెక్కడనో విలక్షణపుత్రుఁడవు జనించితివినాకు. నిన్నుఁ నేఁడు విడువను. నీవెవ్వరియందునుఁ జిక్కుపడవు. ఎవ్వరికిని భయపడవు. నేఁడు చూచెద నీచేష్టలన్నియు.

శ్రీకృ:-(కన్నులు పులుముకొనుచు) జననీ ! ఇంక నే నెన్నఁడును తప్పులు చేయను. ఈ సారిమాత్రము నన్ను మన్నింపుము. నే నిదివఱకు నొకరిని మన్నించి యెఱుఁగుదునుగాని మన్నింపుమని వేఁడి యెఱుఁగను.

యశో:- ఔరా ! వెన్నకృష్ణా ! దొంగతనమున వెన్ననంతయుఁ దినుచున్నప్పుడీవినయమెక్కడికిఁ బోయియుండెను ? వెన్ననంతయు భక్షించి పరుగెత్తితినా ?

శ్రీకృ:-అమ్మా ! నేను వెన్నను భుజింపలేను. నీవు లోపలపోయితివి. నేను కుండ బాగుగనున్నదాయని దానినిఁదాఁకితిని. కుండ రెండు భాగములై యేటికో క్రిందపడెను. అప్పుడు నేను దానికై వెఱగంది నీవువచ్చి చూచిన నేమందువోయని కన్నులు మూసికొని యాలోచించుచుంటిని. బాలకులందఱువచ్చి నానోటిలో వెన్ననిడిరి. మాయమ్మ తిట్టును, వలదని నేనెంత చెప్పినను వినక మీతల్లియే నిన్ను భక్షింపుమని చెప్పినది భుజింపుమని కడునిక్కచ్చి చేసిరి. నేను మ్రింగితిని. మ్రింగుటమాత్రము నాదితప్పు.

యశో:-ఔరా బాలకా ! యెన్నివిన్నాణములు నేర్చియున్నావు? ఆవెన్ననుఁ దెచ్చియిచ్చినకాని నిన్నువిడువను. లేనిచో నావెన్నుఁడు వచ్చినను విడువను.

శ్రీకృ:- జననీ ! ఆనవనీతము కడుదుర్లభమే? అనుభవించిన వారి

మాత్రము సులభము. ధనికులకు మిక్కిలి కష్టము (ఆమెనుండి తప్పించు కొని దూరముపోయి నిలుచును)

యశో — నీమాటలకు నవ్వుదునా లేక కోపింతునా? ఏమో బాలుఁడని ముద్దొనర్చితినా తుంటరిపనులనుఁ జేయును. దండింతునంటినా మనసుపుట్టదు. ఏమిచేయుదు?

సీ. బాలుఁడీతండని భావింతు నందునా
    చేష్టలునునేర రీక్రియముబు?
  భయమేమి గుటకునై భయపెట్టనెంతునా
    కలిగిలేకొక్కండు గానిలేఁడు
  దండించి జ్ఞానంబుఁ దాల్పింతు నందునా
    తనుదానయైబుద్ధిఁ దప్పకొండు
  ఏమెఱుఁగని యింటనేయుండు నందునా
    చొచ్చిచూడనిదొక్క చోటులేదు

ఆ. వె. తన్ను నెవ్వరైన దలపోయఁబారెను
    నోజలేదుభీతి యొకటెఱుఁగఁడు
    ఎలిమినూరకుండఁ డెకసెక్కములనాడు
    పట్టిశాస్తిసేయు భంగియెట్లు?

(బాలుని వెంబడించి ఓహో! వీరు శ్రీకృష్ణులో? పట్టుకొని)

కం. వీరెవ్వరు శ్రీకృష్ణులు
    గారాయెన్నఁడును వెన్నకానరటకదా
    చోరత్వంబించుకయును
    నేరరట ధరిత్రినిట్టి నియతులు గలరే?

కృష్ణా! చిక్కితివి. ఇంకెందు పోవఁగలవు? యెక్కడఁజూచినను దిరుగు చుందువు. ఏగుణము నీయందులేదు! నీళ్ళనివెఱవవు. కొండయని భయపడవు.

కం. ఎక్కడనైనను దిరిగెద
వొక్కయెడఁ గూర్చుండఁగలిగియుండవు నియమున్
బెక్కడిది నీకు మఱచిరఁ
జిక్కఁగఁబోయెదవు పెక్కుజాడలఁ బుత్రా!

(స్వగ) ఈముద్దుబాలునిఁ గొట్టుటకు మనసురాదు కావునఁ గట్టివైచెదను. (త్రాడుతెచ్చి కట్టుటకై యెన్నిమారులు బొజ్జకుచుట్టినను అది చాలకపోవుటఁజూచి) అహో! ఇదయేమిచిత్రము? ఈకుమారుని చిఱుత బొజ్జకెంత పెద్దత్రాడుచుట్టినను జాలకయున్నదికదా? ఈబొజ్జలోకముల నెందునుఁగాంచని బొజ్జగానున్నదే? కృష్ణా! కృష్ణా! కట్టుపడెదవా? లేదా?

శ్రీకృ—జననీ! నేను కట్టుపడవలయునా? నన్ను సులభముగా కట్టివేయుమార్గము లనేకములున్నవి. నీవు పుత్రుఁడనని యింత ప్రేమించి యడిగిన నీకునుఁ గొంతకట్టుపడెదను.

యశో—(బాలుని రోటికిఁగట్టి) ఇంకెక్కడపోగలవు? పడియుండుమిందు. (నిష్క్రమణము)

శ్రీకృ—లోకమున నన్నుఁగట్టివేయఁజాలు భక్తియొక్కటియున్న నేను సులభముగఁ గట్టుపడెదను. అయినను నీబంధనమువలన నాకై వేచియున్న నాభక్తుల బంధనముల విడిపించెదఁగాక. (అని రోటినీడ్చుకొనుచు రెండర్జున వృక్షములనడుమ పోవును. గొప్పధ్వనితో నావృక్షములు కూలి వానినుండి నలకూబరమణిగ్రీవులను నిరువురు గంధర్వులు వెడలివచ్చి కృష్ణుని స్తోత్రముఁ జేయుదురు.)

నల—దేవా! కృతార్థులమైతిమి. నీదయావలోకనమున మాకు శాపవిముక్తి గలిగెను. నేను నలకూబరుఁ డనువాడను. ఇతఁడు మణిగ్రీవుడను నాతమ్ముఁడు. మేమిరువురము కుబేరుని నందనులము. ఒకనాఁడు కాంతలతోఁగూడి యాకాశగంగయందు జలక్రీడలు సలుపుచుండ నారద మునీంద్రుఁడచ్చోటికివచ్చి తన్ను నరకుసేయకయున్న మమ్ము భూలోక

మున నర్జునతరువులై పుట్టుఁడని శపించెను. ఆశాపము వలన మేమింత వఱకు బంధమోక్షముఁ గానకయుంటిమి. నీవలన మోక్షము నొందితిమి.

మణి—మేము సెలవిఁ దెచ్చుకొని యా తపోధనుని పాదములపై బడి మన్నింప వేడికొన నా పరమదయాళువు ద్వాపర యుగమున విష్ణుమూర్తి కృష్ణావతారమెత్తి మిమ్ముద్ధరింపఁబడవైచును. అప్పుడు శాపవిముక్తి గలుగునని ఆనతిచ్చె. మేమిఁక పోయివచ్చెదము. (అని నమస్కరింతురు.)

శ్రీకృ—గంధర్వులారా! మీకు శుభంబగుఁగాక. పోయిరండుఁ ఎప్పుడును ధనమదాంధులై పూజ్యులగువారి నవమానింపకుఁడు. సెలవి. దెచ్చుకొని పనుఁడు. (నిష్క్రమణము.)



శ్రీ

కృష్ణలీలనాటకము.

చతుర్థాంకము—ప్రథమరంగము

బృందావన సమీపారణ్యము - ప్రవే: కృష్ణుఁడు అను: 41

శ్రీకృ—చంద్రోదయమగుచువచ్చె. అల్లదే చంద్రుఁడు పూర్వాద్రిపై వెలుఁగొందుచున్నవాఁడు. ఆహా! చకోరములకు సంతసముఁ గలిగించి కుపలయుంబునకును కువలయములకును పుష్టిలేని యాహ్లాదరసమునించు నీచందురుఁడెంత యొప్పుచున్నవాఁడు!

సీ. విటసేన పయిపంపు వెఱలెడు వలఱేని
కొమరారు రథహేమ కుంభమనఁగ
కాముకీహృత్పల్లి కలువర్ధింప నెత్తిన
శంబరాంతకుచేతి చక్రమనఁగ
మారుఁడు విరహాళి మానాటుపులఁ గాల్ప
గూర్చినసిప్పల కుప్పయనఁగ
విరహిణీమృగముల వేటాడ మదనుండు
తెచ్చిన మోహన దీపమనఁగ

ఆ. వె. వింతనునుపుగలిగి, వృత్తమై, యరుణమై
కాంతితోఁ జకోర గణములుబ్బ
బొడమె నుదయశిఖరి బొడమఁ జంద్ర
మండలంబు గగన మండలమున.

ఇట్టిచల్లనివేళ వీనులకువిందుగ వేణుగానం బొనర్చెదగాక. (అని మురళీ గానముచేయును. లోపలపాట. 42-వ అనుబంధములోని పల్లవిమాత్రము) అల్లదే గోపకాంతలు వచ్చుచున్నట్లున్నది. వీరికిఁ గొంచెముపదేశింప వలసి

యున్నది. మరుగుననుండి వీరిచర్యలఁ దిలకించి వీరి పూర్వజన్మజ్ఞానమునఁ దెలివిని కలుగునట్లు చేసెదను. (మరుగున దాగును.)

(ప్రవేశము: గోపికలు పాడుచు అను: 40.)

1 గో—ఆహా! మనమెంత మోసపోయితిమి! యశోద గారాబు తనయుఁడనుచును, గోపాల బాలుఁడనుచును, నవనీత చోరుండనుచును, తుంటరి కృష్ణుండనుచును నెంచి, మక్కువలునించి, మొనలేని మోహా మంకురించి, యశోదా దేవితోఁడ నా రాజగోపాలుని దుడుకుతనంబుల వచించి జేలలమైతిమిగదా! ఈబృందావనమున నా బృందావనమూర్తి సనక సనందనాది వందితుఁడు, ముకుందుఁడు, నంద నందనుఁడు, మనల నుఁ గృతార్థులఁ జేయుటకై భూలోకమునకు విచ్చేసి యుండుటను తెలి యఁజాలక పోయితిమే?

2 గో—అమ్మా! మన యశోదా దేవియే భాగ్యము. పురాణపు రుషుఁడగు నా కృష్ణమూర్తి నందనుఁడై జనింపఁగలుగుటవలన నామె త పఃఫలమెంత గొనియాడ వలసియున్నది?

3 గో—అయ్యో! ఇంత దూరమువచ్చియు మన మనోరథము లీడేఱవయ్యెఁగదా? మనకేల యట్టిప్రాప్తి లభించును? వేదములకైనఁ దొరకక, తపోమార్గమునకుఁ జిక్కక, యోగాభ్యాసమునకుఁదక్కక, తసంత వెలుగొందు నా పరమాత్మ, పాపచిత్తులమైన మనకుఁ దర్శన మి చ్చునా? కృష్ణా! పరమపురుషా!

చ. జగములతానెపెంచి, భవసాగరదుఃఖ తరంగమాలికన్
దగగనఁజేసి, పూర్వకృత పాపఫలంబనునీకు, సత్కృపా
సుగతి విభావమెక్కడిది? నూతన వంచక వేటకానికిన్
దగచు మయూరిభాష్పములు పాపమటంచని జాలిగొల్పునే?

చ. పురుషులకే దయారసము పుట్టదు నెమ్మది కర్కశంబనన్
పురుషవరేణ్యుఁడీవు! కృపఁబూనగ నేర్తువె? ఆశ్రితానలిన్
పరమమనోవ్యథన్ వగల పాలొనరింతువు; పాపిబృందమున్
సిరులనొసంగిఁ బ్రోతువు! విశేషవిరుద్ధుఁడ వీవు మాధవా!

1 గో—ఓ మల్లియలారా! మీ రేమైన మాకృష్ణునిఁ గాంచితిరా?

ఉ. నల్లనివాఁడు, పద్మనయనంబులవాఁడు, కృపారసంబు పైఁ
జల్లెడువాఁడు, మౌళి పరిసర్పిత పింఛమువాఁడు నవ్వురా
జిల్లెడు మోమువాఁ డొకఁడు చెల్వలమానధనంబు దెచ్చెనో
మల్లియలార! మీ పొదల మాటున లేఁడుగదమ్మ చెప్పరే!

4 గో—ఓ పాటలీ తరువులారా! మాకందములారా! మ[illegible]
న మా కృష్ణునిఁ జూపరాదా?

2 గో—అయ్యో! ఈ కాంతారమున నెంత వెదకిన నేమి? ఆ కఠినహృదయుఁడు మనకుఁ జిక్కునే? ఆహా! గోపాలుని చర్యలు మఱ మొఱుంగమా? వానికిట్టి మెత్తని మార్గములకుఁ గరుణవచ్చునా! మన స్నేహభక్తియనెడి త్రాళ్ళచే బిగించి, మన మనస్సనెడి చెరసాలయందుంచి, వైరాగ్యమనెడి బేడీలు తగిలించినఁగదా మనకుఁ జిక్కును. లేకున్న నా దొంగ యనఁగనేమి? మనకు దొరకుటయనఁగనేమి? (అని కొంచెము ముందుకుఁ బోయి) ఆహా! అతనిపాదతలము లింపుకనుపించుచున్నవి. ఈచరణములే కదా భవతరణములు?

సీ. ఈచరణంబులే యిందునిభానన
సనకాది మునియోగ సరణినొప్పు;
ఈపాదతలములే యెలనాగ శ్రుతివధూ
సీమంతవీధులఁ జెన్నుమిగులు;
ఈపదాబ్జంబులే యిభకులోత్తమయాన
పాలేటిరాచూలి పట్టుకొమ్మ;
ఈసుందరాంఘ్రులే యిందీవరేక్షణ
మోక్షకాంతా మనోమోహనంబు;

ఆ. వె. యీయడుగులరజమె యింతి బ్రహ్మేశాది
దివిజవరులు మౌళిదిశలఁదాల్తు

రమ్మలార యిట్టి యమలపదంబుల
గాంచుభాగ్యమింకఁ గలదా ? లేదా ?
ఆహా! ఓధరిత్రీదేవీ ! యేమి పుణ్యముచేసితివి యోగదా ?
కం. కిటివై కౌఁగిటఁజేర్చెను
వటువై వర్ధిల్లఁగొలిచెను వరకృష్ణుండై
యిటుపదచిహ్నములిడనేఁ
డటుబామునసేమి నోచితమ్మధరిత్రీ.
3. గోపిక—ఎక్కైన నాహరిని భక్తిమార్గమునసే కట్టివేయ నగు
యు. కావున నాతని నింతధ్యానింతము. అప్పుడితఁడేయిందు రాఁగలఁడు.
సీ. గుణ హీనుఁడని పట్టుకొనకూడదందమా
అమలసద్గుణ జాలహారుఁడితఁడు !
ఆకారహీనుఁడై యలరు నంచందమా ?
అఖిలలోకాకారుఁడౌచు నొప్పు !
నొక్కచోనిలువక చిక్కఁడంచందమా ?
చిక్కుబాసినవారి చెంతనుండు !
ఇక్కడలేఁడు, తానిక్కడకలఁడని
చూతమా? తలఁచినచోటనుండు !
గీ. వాని, కనరానివెల్గులవాని, కాని
రూపువాని, తనంతటనొప్పువాని
మదినిబంధించి, సాధించి, పదిలపఱచి
నిలువచేతమురారె, యోసెలతలార !
[కనులమూసి ధ్యానింతురు. అను. 41. ప్రి-కృష్ణ]
శ్రీకృ—గోపకాంతలారా ! ఔరా. ఏమి నేఁడు మీరందఱు
మహామునులై యున్నారు ?
గోపి—కృష్ణా కృష్ణా ! దొరికితివా. ఇంకెందుఁబోవఁగలవు? (అని
చేతులను కొందఱు, పాదములను కొందఱు, వస్త్రమునుఁ గొందఱు
పట్టుకొందురు.)

శ్రీకృ—పల్లవాంగనలారా ! నిమ్మళింపుడు. కూరుచుండుడు. (అనఁగా నందఱు కృష్ణుని విడిచి దూరమున నిలుతురు.) హరిణేక్షణలారా! మీకందఱకు క్షేమమా ? మీవారందఱకు సౌఖ్యమా ? ఇది సింహ శార్దూలాది ఘోరమృగంబులు సంచరించెడి మహావనమే ? ఇటకు మీ రొంటిపాటున రావచ్చునా! అందును రాత్రికాలమున నబల లిలువిడిచి వచ్చుట మహాపరాధమగునుకదా ? ఇంతవఱకు మీతలిదండ్రులెంత వెకరుచుందురో? మీయన్నదమ్ములెంత వెదకుచుందురో భావమఱఁదు లెంత భయపడుచుందురో ? వారికి జెప్పియైనను వచ్చితిరా?

శా. మేలామీకు? భయంబుపుట్టదుగదా మీమందరకున్? సింహశా
ర్దూలానేకపముఖ్యమిల్లిరిగెడిన్; దూరంబులేతెంతురే?
వేళానచ్చితి రీనిశాసమయమం దీకీతిరావచ్చునే?
చాలున్ బాలులతాంగులార చనుఁడీ సంప్రీతితోయిండ్లకున్.

1 గో—ప్రాణవల్లభా! మాయింట్లనందఱికిని క్షేమము. ఇచ్చటికి వచ్చుట యోగ్యయని లోకారాధ్యుఁడవగు నీవేయడిగిన మేమేమి చెప్పఁగలవారము? నీదివ్య శరీర సంస్పర్శనమువలనను, నీయనవరత క్రీడావినోద సుఖమువలనను, నీ సురతసుఖమువలనను, నీ యభినవ సరససల్లాప సౌఖ్యమువలనను, నీయధరామృత పానమువలనను, ధన్యలగుటకునై నీమురళీ గానము వినినంతనే పతుల నూఱడింపక, సుతుల నాదరింపక, భావమఱఁదుల నరకుఁగొనక, నీసన్నిధికి వచ్చియున్నారము. త్రోసియని శర ణొందియున్నారము. ఈవిరహతాపమును సహింపఁజాలము.

మ. సరసీజేక్షణ! నీకటాక్షరుచి విస్ఫారామృతాసార శీ
కర శాంతాఖిల తాపసంతతులమై, కాలుష్యమున్ బాసి, నీ
విరహా సామలచంద్రచంద్రికల నిత్యక్రీడతోనుండ, ని
ష్కరుణన్ మమ్మిటు బాయబాడియె? జగత్కల్యాణసంధాయకా?

శ్రీకృ—ఇందుముఖులారా! ఇదియా ధర్మము ? ఇదియా కులాచారము ? ఇదియా మీకును మాకును నాచరణీయము? ఇన్ని దినములు

నా శేవాభాగ్యము మీకు గలిగియుండియు జ్ఞానము లభింపదయ్యెగా? అయ్యో! బంధువుల కండలకిని దలవంపులుగా జారిణులై జారభోగము లభిలషించి యిందువత్తురే?

చ. ఇలువరిసున్నఁజేసి, హృదయేశుల సిగ్గులఁజంపి, యత్తమా
మల నెఱి యించి, సోదరుల మానముపోనగఁ గొట్టి, తల్లిదం
డ్రులరుచిమాన్చి, బంధువులకు రోతయొనర్చుచు జారవాంఛలన్
వలతురె? సత్కులాంగనలువత్తురె లోకులుచూచి మెత్తురే.

అక్కటా! జారిణీసంభోగమువలన నేమైన రుచికలదని యెంచితిరా?

సీ. ప్రాణేశుఁడెఱిఁగిన ప్రాణంబుపై వచ్చు
రాజెఱింగిన మానహానిగల్గు
మామ యెఱింగిన మమతయే చెడిపోవు
తలవరి యెఱిఁగినఁ దప్పుకల్గు
తలిదండ్రులెఱిఁగినఁ దలయెత్తకుందురు
వదినెగారెఱిఁగిన వాసిపోవు
ఆత్మజులెఱిఁగిన నాదరింపకయుండ్రు
బంధువులెఱిఁగిన బవిసిపోవు,

ఆ. వె, ఇతరు లెఱిఁగి రేని నెంతయుఁజులకగాఁ
జాతురిందునందు సుఖములేదు
యశములేదు నిశ్చయానందమును లేదు
జారతనము సుఖమె చానలార.

లేక మీరు పొరబాటున వచ్చితిరా? ఇది యమునా నదీతీర పల్లవిత రమ్యకాంతారముగాని వ్రేపల్లెయందలి మీకుటీరములుగావు. చక్కఁగ నాలోచింపుఁడు.

2 గో — దేవా! ఈతుచ్ఛమగు దేహసౌఖ్యమునుఁగోరి యిందు వచ్చితిమని యెంచితివా? ఎంతపొరవడితివి?

శ్రీకృ — అట్లైన మీరుపచరించిన వాక్యములయందుఁగల "శక్తి

రస్పర్శనము"ను పదమునకును, "కామబాధ" యనుపదమునకును, "నీవిర హాగ్నిని సహింపక" యనుపదమునకును, "సురతము"ను పదమునకును "అధరామృతము"ను పదమునకును భావమేమి?

2 గో-సర్వేశ్వరా! శబ్దబ్రహ్మవై, సకల వాఙ్మయజాలంబుల కర్థస్వరూపుఁడవై యున్న నీవెఱుంగని యర్థమనర్థముగలదే? అయినను మామనసనరయఁగోరి యడిగెదవుగాక. దివ్యశరీరస్పర్శనమనఁగా, వాచామనోగోచరమై, సచ్చిదానందగుణముగు నీతేజమునందు మేమును తేజమును లయమొనర్పుమని మాయభిప్రాయము. ఇఁక కామబాధయనఁగాఁ తుచ్ఛమగు మన్మథబాధయని మాతాత్పర్యము కాదు. కామక్రోధాదిగుణములనెడి శత్రుబాధనుఁ దొలగించి మానసశుద్ధిఁగలిగించి, జ్ఞానముదయింపఁజేసి, మోక్షసుఖమిమ్మని మాయభిప్రాయము. మరియు నీవిరహతాపమనఁగా జ్ఞానానందమ యుండగు నీయందవిద్యచే నారోపింపఁబడిన యజ్ఞానానత్యదుఃఖములచేఁ గూడియున్న జీవత్వము నీవిరహమునఁ బ్రాపించిన దుఃఖము గావున నట్టివిరహమును బోఁగొట్టి సచ్చిదానంద మూర్తియగు నీయందే కాకారముగ పరిణమింపఁజేయుమని మాయభిప్రాయము. సురతమనగా నీయందుభక్తిమై క్రీడింపుచు ప్రత్యగాత్మ పరమాత్మలకభేదము కల్పింపుమని యాశయము. అధరామృతమన సర్వసుఖములను ధిక్కరించు మోక్షపద సుఖమిమ్మనినిన్ను వేఁడువారము.

శా. వైరాగ్యామలవృత్తిలేదు విలసద్భక్తిప్రభావోగమే
పారన్ లేదిటు శాంతిదాంతిగుణసద్భావంబు రానేరదీ
నారీజన్మము హేయమా మునివరుల్ సవ్యప్రబోధంబునన్
చేరన్ రానిపదంబు కోరుటలు మాస్త్రీచాపలంబీశ్వరా!

3 గో-లక్ష్మీరమణా! మేమనవరతము నీయందె దృష్టిఁకలిగి భవదృక్త్యాధీనలమై, నిన్ను సేవించుటకై వాంఛించియున్నారము. మా కునీభక్తియే మోక్షదాయకమని నమ్మియున్నారము. కావున ననన్య

ధా గతికలుగు మాకుఁ దదనోపాయమును వచించి కృతార్థతకలుగఁజే యుమని వేఁడుచున్నారము.

శ్రీకృ — గోపికలారా! మీయాశయము మిక్కిలి సమంజసము. మీరునన్ను సేవించుటకై, నావలన నధ్యాత్మవిద్యోపదేశము నొందుటకై జనించిన మహాఋషులుగాని నిక్కంపు గోపకామినులుకారు. కావుననే మీరిట్టిసుజ్ఞానమును బొందియున్నారు. అయినను నెట్టి వేదాంతజ్ఞానమును కలిగియున్నను లోకమర్యాదను విడువఁబాడికాదు. లోకమునఁ గొందఱు మూఢాత్ములు మనలనుఁజూచి సందేహింతురు. మఱియు నాయందు వ్యభిచారదోషము నారోపించి, నన్ను పరిపరినిందింతురు. వారు పరమార్థము నెఱుంగఁజాలరు. నాయందుభక్తిభావనచే వివేకజ్ఞానమూనినవారు కామినులైననేమి కాముకులైననేమి? వారికి ముక్తినొసంగుట నాకెంతయుఁ గర్తవ్యముకదా? కావున మీరును లోకనిందకు లోనుగాక బాహ్యప్రపంచమున సంసారులవలె సంచరించుచు, నంతమందు నన్నుధ్యానించుచు జ్ఞానమవలంబింపుఁడు. మీకు ముక్తికలుగును. ఇదియుఁగాక భామలకు పతికంటె వేఱొక్కదైవముకలఁడే? ఆపతినే నారూపునిగభావించి పతికి పరిచర్యలఁజేయుచు నప్పుడప్పుడు నన్నుఁదిలకించి జ్ఞానమందుచు కాలముఁగడపి యంతమందు మోక్షమునొందుఁడు.

చ. వనితలు నన్నుఁగోరి యిటవచ్చితిరింత గొఱంతలేదు మే
లౌనిదె సమస్తజంతువులు సర్వప్రియంబులుగా వెనాకునై
నను నిలువంగఁబోలదు సనాతనధర్మములాడువారికిన్
పెనిమిటులన్ భజించుటలు పెద్దలుచెప్పుచు నుందురెల్లెడన్॥

క॥ నడవడికొఱగాకున్నను
బడుగైనఁ గురూపియైనఁ, బామరుఁడైనన్
జడుఁడైన, రోగియైనను
విడువక పతిసేవఁజేయ వెలఁదికిఁదగదే॥

నాదర్శనధ్యానార్చనములవలననే మీకుముక్తి లభింపగలదు,

క॥ ధ్యానాకర్ణనదర్శన
గానంబుల నాతలంపుగలిగినఁ జాలుఁగా
పూనెదరు కృతార్థత్వము
మానవతుల్ చనుఁడుమరలి మందిరములకుఁగా॥

4 గో-మ॥ ఘనలక్ష్మీయుతమై. మహీశుభదమై కాపహాదివిధ్వంసియై
సనకాదిస్తుతమై నిరంతరతపస్సంతప్త పున్నాగమ !
పనమైయొప్పెడు నీకథామృతము ద్రావంగల్గునే భూరిదా
సనిరూఢత్వము లేనివారలకు మానాథీమనోనాయకా॥

చెలులారా ! రెండు. ధన్యులమైతిమి. ఈ శరత్కాలపు వెన్నెలయందు నీ మాధవునినింత యారాధింతము.

(జటానాట్యముఁ జేయుదురు. యవనికపడును.)

ద్వితీయరంగము: మధురాపురి.

[ఆస్థానము: కంసుఁడు, మంత్రులు, అమాత్యుఁడు నుందురు.]

కంస—మంత్రులారా ! ఇప్పుడున్న యుదంత మంతయుఁ దెలిసెనకదా? నాయుద్యమము లన్నియు నిష్ఫలములయ్యె. మాయోపాయము లన్నియు వమ్మయ్యె. అయినను కాదానికై యూరటజెందఁబలసియున్నది నాశాత్రవుఁడెందో యవిదితనామధేయుఁడై, మదీయదృష్టిపథంబునఁబడక యిదివఱకుఁదప్పించుకొని తిరుగుచుండె. అట్టివాఁడిప్పుడు కట్టడి యాదవగోపాలుఁడని తెలియుట మిక్కిలి మాకుసహాకారిగదా ? అందుకై నేను దీర్ఘాలోచన మొనరించి, యెట్లైనను వానినిటకు రప్పించునుపాయంబు వెదకి యిటకువచ్చినతోడనే వాని నస్మదీయకృపాణధారచే నేనే ఖండింపఁదలచియున్నాను. ఈయుపాయ మపాయకరమా, నిరపాయకరమా యనుటనాలోచించి మీమీయభిప్రాయముల నొసఁగవలయు లంబకర్ణా ! నీవేమందువు ?

లంబ:- దేవా! సర్వజ్ఞులు మీకుఁ దెలియని విషయములుగలవే! అయినను దేవరవారు నాయభిప్రాయమడుగుట నన్నుఁ గృతార్థునిఁ జేయ దలచి కాని వేఱుకాదు. ఇప్పుడు మనమేల వానినిఁ బిలిపింపవలయు? మనకు శత్రువైనవాఁడు ద్వేషమవలంబించి దానిసాధించుటకై మనయొద్దకే వచ్చును: అప్పుడు వంటయింటి కుందేటినిఁ జేత నలిమినట్లుపట్టిలగి వానిని ద్రుంతేము. దీనికై మనమేల ప్రయాసపడవలయు?

కంస—ఇదియునొకమార్గమే. తామ్రచూడా! నీయభిప్రాయమేమి?

తామ్ర—స్వామీ! నా యభిప్రాయమేమున్నది? ఊరక నన్నంపుము. నేఁ బోయి సమయమువేచి వానిని సంహరించి వచ్చెదను.

కంస—ఉండనిమ్ము. తాళభుజా! నీ యాశయమేమి?

తాళ—దేవా! మనకేల యాలోచన? నిశ్శంకముగ రాజ్యమును పాలించుచుందము. బాలుఁడేమి: మనకు శత్రువనఁగనేమి? వాఁడు మనకేమెగ్గొనర్చి యున్నాఁడు?

కంస—నీది ధీరమతము కాదు. కుంభనాసా! నీవేమందువు?

కుంభ—నాకుఁజూడ మనమే వానినిందు బిలిపించి చంపినను సరియే. లేక వాఁడే వచ్చిన తరువాత సంహరించినను సరియే. మీకేది సమాధానమో నాకు నదియే సమాధానము.

కంస—సమంజసము. అక్రూరా! నీవీ తొలిజామునఁ బయనమై బృందావనమున కరిగి, యిచ్చట నేనొక ధనుర్యాగమునుఁ జేయనెంచి యున్నాననియు, నందులకై యాగోపాలుని నిందు రాఁగోరితిననియుఁ జెప్పి వానినిఁ దోడ్కొని రమ్ము.

అక్రూ—కంసరాజేంద్రా! కొంచెము దీర్ఘాలోచనమొనర్పుము. ఈకార్యము మిక్కిలి ఘోరము. మహాపాపకరము. పాపకరమొక్కటియే కాదుఁ బంధుహింసాకరము. ఆగోపాలమూర్తి నీచే వధింపఁబడువాఁడు కాఁడు, అతఁ డాద్యంతశూన్యుఁడు. ఆదినారాయణుఁడు. భక్తిభావనమున నతనిని శరణొందితివేని నిన్ను క్షమింపగలఁడు. అతనియెడ ద్వేష

మూనియూరక నశింపకుము. ఈధనుర్యాగవ్యాజమున నీవతనిని బిలిపించినను దీనితత్వము నతఁ డెఱుఁగజాలఁడా? మృత్యువునుఁ బేరంటమునకుఁ బిలిచి నట్లుతని నేల యిందు పిలిపించెదవు? మానుము. ఈ దులోచనను వదలుము.

సీ. ప్రళయకాలాంభీల పటువహ్నికీలల
　　　చేఁబిల్చెడుబుద్ధి దూరుఁడెవఁడు?
పాణాసిలగ్రాహ ప్రాణమృత్యువునింట
　　　వసియింపరమ్మను పందయెవఁడు?
గిరిగహ్వరాసుప్త వరకేసరిని లేపి
　　　యెనయబిల్చువివేక హీనుఁడెవఁడు?
లోకానసంచర త్కాలాహిశయ్యపై
　　　బవళింపుమనుమూర్ఖ భావుఁడెవఁడు?
గీ. తన్ను హరియింప నమకట్టియున్నవాని,
ఘోరయమరూపమున తన్ను గోరువాని,
వికటశత్రుప్రపిలువ నీవాకఁడువప్ప
కలరెయెవ్వరైననీభూమి కంసరాజ.

కంస—ఛీ? పలుగాకీ! కన్నుమిన్ను ఱుంగవా? నాయెదుటనానిర్భయముగ నవాచ్యములఁ బలుకుచున్నాఁడవు? అధికప్రసంగీ? నిన్ను కార్యాకార్యముల నేను విచారించితినా? విధించిన కార్యము నీతలపైనున్నది. నాశాసనము నీకుఁ దెలియునుకదా? నీవీకార్యము నొనరింపవలయు ననుట యొకటి; యముని సన్నిధి కేగ వలయుననుట మరియొకటి. ఈరెంటిలో నొక్కటి నీకు, తప్పునది కాదు! పొమ్మిచ్చటినుండి! రేపుసాయంసమయమున రాబలరామకృష్ణుల నాకర్షింప నేవలయు.

మ. అరుణాయుగద మూఢచిత్తభవదీయాపార పాండిత్యమీ
　ధరణిన్ బాలుని! శక్తిదూరుని, నిరాధారాత్ముని హీనునిన్

వరవీరుండని ధీరుఁడంచని రణప్రావీణ్యుఁడంచెంచెదో
ఖరఖడ్గాంచితధారవృంపన మహాకష్టంబెదుష్టాత్మకా.

ఎంతశత్రువైనను వాఁడొకఁడే కదా యుండునది?

అక్రూ — రాజేంద్రా! శాత్రవుఁడొకఁడైననేమి? అతఁడు త్రిలోక వీరుఁడు. పూతనను వధియించెనే కృష్ణుఁడొక్కఁడేకదా యుండెను?

సీ. ఘనరూపపూతన చనుబాలుగ్రోలుచు
నుర్విపై గూల్చెతానొకఁడుకాఁడె?
అలతృణావర్తుని నవనిపై బొలియించె
ప్పారనాబాలుఁ డొకఁడెకాఁడె?
ప్రకటబాహాబల శకటాసురునిఁగూల్చె
సురుశక్తిగోపాలుఁ డొకఁడెకాఁడె?
విపులశౌర్యవిభాస వృషభాసురాదుల
నొక్కటపరిమార్చె నొకఁడుకాఁడె?

గీ. ధేనుకాసురు కడతేర్చె; కాననాగ్ని
మ్రింగనేర్చెను; కాళీయుఁబొంగునార్చె;
నొక్కఁడేకాఁడె శ్రీకృష్ణుఁ డొక్కఁడంచు
వ్రేలవలదింక నీపాలిమృత్యువతఁడు.

రాజునకుఁ జేటు సంభవించునతఱి దాసులు తమ యభిప్రాయముల వెల్లడింపకుండుట చెప్పరాని యధర్మమగు; గావుననింత పచించితి. నీవు పూతనఁబంపి యేఫలమును సాధించితివి? తృణావర్తశకటాసురుల నూల్కొల్పి యేలాభముఁబొందితివి? అఘాసుర, ధేనుకాసుర, గార్ధభాసురులగు నీమంత్రుల నాకృష్ణునిమీదఁ బంచి యేపురుషార్థమును సాధించితివి? వానితో సాధింపని కార్యసిద్ధిని దీనసాధించెదవు గాఁబోలు? వానికంటె నాగోవిందుని నిందు బిలిపించుట యందించుక విశేషముకలదు. అప్పుడు కార్యవైఫల్యమొక్కటి మాత్రము లభించుచుండెను. నేడుకార్యనాశనమునకుఁ దోడాత్మనాశనమును లభింపగలదు. నేనేమిచేయుదును?

అవశ్యముపోయెదను. రాజాజ్ఞనుమీరి స్వామి ద్రోహమున కొడిగట్టఁజా
లను. ముదలమైన వెళ్ళివచ్చెదను.

కంస—(మహాకోపముతో) ఓరీ! దాసులవలన నీతినేర్చుకొనవల
యునా? ఆబాలునిఁ జంపుటకుముందు నిన్ను జంపెదను. మారాడితివా చ
చ్చితివింక! క్షమాపణము వేడినసరిలేకున్న నీఖడ్గమున——(అని ఖడ్గ
మెత్తును)

అక్రూ—నే నేను శరణొందునది? బాలఘాతకుఁడవై, యన్యా
యతత్పరుఁడవై, గోబ్రాహ్మణహింసకుఁడవై పరమపాతకివై యున్న
నిన్ను క్షమాపణ వేఁడికొనిన సత్ఫలమేమైన లభింపగలదే? సర్వలోకశర
ణ్యుఁడగు నాగోవిందుని శరణొంది దుర్లభమగు మోక్షపదవి నొందెద
గాక. నీవింద్రుఁడవు, చంద్రుఁడవనియెల్లవేళల స్తోత్రముఁజేయు నీమం
త్రుల మాటలు నీకు పథ్యములును నీతికోవిదములునగు. కానిమ్ము;
ఇదెపోయెద. నీవెత్తినబాహుదండము, నేనిక్కంపు విష్ణుభక్తుఁడనేని
యట్లె యొకయామము నిల్చుగాక. రాజద్రోహము రాకుండ నీయుప్పుది
ని సంతుకై నీపంపుచేయువాఁడ.

(అని వెడలిపోవును. కంసుఁడెత్తిన ఖడ్గమట్లెయుండును)

యవనిక పడును.

తృతీయ రంగము—కారాగృహము.

దేవ—ఎన్నఁడు నానందనునిఁగాంతును? ఎన్నఁడు నాముద్దుల
కృష్ణయ్యనుఁ దిలకింతును! ఎన్నఁడు నా చింతల తుదిఁగాంతును? ఆ వ్రే
పల్లెయందు శుక్లపక్ష చంద్రికళలరీతి దినదినము వృద్ధిగాంచు నాకుమా
రుని నొక్కతూరి గాంచవలయునన్న సాధ్యముగాక యున్నదిగదా?

సీ. లేవెన్నెలలరేని లీలలహరియించు
సుకుమారు చిరునవ్వుఁ జూచుటెపుడొ?

సమ్మోదములరింప సమ్మా! యనుచుబిల్చు
తనరారుపల్కుల వినుటయెప్పుడో?
చిత్తమానలగొల్ప నెత్తికొమ్మనిచేతు
లెత్తగామదిని హర్షించు టెప్పుడో?
అందంబుచనుదెంచి చిందులు ద్రొక్కుచు
కొమరుంపుగోర్కుల గోరుటెప్పుడో?
గీ॥ ఆటలాడుచుచేర ముద్దాడుటెప్పుడో?
చెలగితొడపైన నిదురింపగలుగు టెప్పుడో?
కనులుతనియంగ మాకృష్ణుగాంచుటెప్పుడో?
అవనినాజన్మ సార్థకంబగుట యెప్పుడో?
చ॥ పలికిరినారదాది మునిభాగవతుల్ హరికృష్ణనాముఁడై
కలిమికిధాముఁడై వెలిగె కాంచనచేలుఁడు గోకులంబునన్
కలికిరొ నీసుతుండనచు కాంక్షలుదీరసటంచు సజ్జనుల్
చెలగుదురంచునయ్యది విచిత్రమొ, సంభ్రమమో వినోదమో॥
మ॥ ఘనచిత్సత్య విభాసమై, శ్రుతిచయాగమ్యార్థమై, శుద్ధమై,
అనిరూప్యంబునునై యనూహ్యాచరమై యానందరూపాఢ్యమై
సనకాదిస్థిరమానసాబ్జయుతమౌ సాక్షాత్పరబ్రహ్మనా
తనయుండై జనియించెనౌర యిలనుద్భాగ్యంబు సామాన్యమే॥
చ॥ కనులముదంబు బెంచి తనుకాంతులసద్మమునించి మెల్లెడన్
మనమున ప్రేమముంచి బలుపల్కుల మమ్ముల బల్కరించి స
మ్మనుపుగ నాదరించి మణిహారరుచు ల్వెలిగించి మించుమిం
చినగతికానడాయెనిక చిన్నికుమారునిఁ గాంచుటెన్నడో॥
మ॥ మమునెందైనదలంచునో, తలఁపడో, మాయొద్దకేతెంచునో
ప్రియుదావిర్భవవేళఁదామరచెనో, భావించెనో, యెంచడో
కమలానాథుఁడు తల్లిదండ్రులగనన్ కాంక్షించునో కోరఁడో
కమలాక్షుం డిటుఁజేరగల్గెడినొ భాగ్యంబెట్లు రాజిల్లునో॥

శా॥ కారాగారనివాసమోర్చితి, మహాకష్టంబులే నోర్చితిం
క్రూరంబౌ సుతహానికోర్చితి, నుదగ్రోచ్ఛిన్నకౌమారకా
ర్తారావంబును నోర్చితిం, తనుజరక్తాసారమే నోర్చితిం
ఓరాజీవదళాక్ష ! నిన్విడుచుటే నోర్వంగలేనక్కటా॥

గోకులబృందావనమున సుఖముగ నా నందనుఁడున్న వాఁడని యించుక మనస్సంతోషముఁ గలిగియుంటినిగదా ? ఆసౌఖ్యమంతయు నేఁడు వమ్మయ్యెనే? నిన్న రాజాస్థానమున, ధనుర్యజ్ఞమనెడి యొక మిషనుఁ గల్పించి యాగోపాలునిఁ గొనితెచ్చుటకై యక్రూరునిఁబంపుసటుల నాదురితాలవాలుఁడగు కంసుఁడు నిర్ధరించినాఁడని యిప్పుడుగదా వింటిని ? అక్కటా దీని కేమిసేయుదు? పుట్టినక్షణముననే నిందువెన్నెలరేని చందమునించు నానందనుని మరలఁజూచు భాగ్యములేకట్లయ్యెగా ? కట్టా, దీనికా యక్రూరుఁడెట్లు సమ్మతించెను? వివరముఁ దెలిసికొనుటకైన నవకాశము లేకపోయెనే ? పరమభక్తుఁడై, యతిసుస్వభావుఁడై యున్న అక్రూరుని కిట్టిబుద్ధిపుట్టినన్న నింకెవ్వరిని నమ్మవలయు ? అయ్యో ! చెడుగునుభవించుకాలమున నెట్టివారి కెట్టిబుద్ధిపుట్టునో యెవ్వరెఱుంగుదురు ?

వసు—అకటా ! తరుణీ ! నీకుమారుని సందర్శించునభిలాషమున నింతవంతకుందెదవుగాక భవతారకుఁడైన పరమపురుషుని కుమారునిగా బడసినందున భవ్యమోక్షపదవి కెదురుచూచుచున్నారమని దలంపవు గదా ? కారాగారబంధనమే యుండుగాక; అవాచ్యకష్టములే కలుగుగాక; చిత్రహింసలే సంభవించుగాక. నిరంతరయోగి జనమానస కమల కర్ణికారవిరాజమానమై, నిత్యానందాఖండపరంజ్యోతిస్వరూపమై, లక్ష్మీమందిరమైన సత్యపరికాళిమును గంటిమి. ధన్యతకంటిమిగదా ! ఆహా ! కృష్ణకుమారా ! అవిదితప్రభావా ! నిన్ను యోగులు కాంచనేరరు. పరమజ్ఞానయోగులు తెలియఁజాలరు. మేము నీస్వరూపమును కనులార చూడఁగల్గుట మా పుణ్యవిశేషమేగదా ?

ఉ. కానరు యోగిపుంగవులు కానరుసాంఖ్యమతావలంబులుక్

కానరు కర్మయోగులును కానరుభక్తి విశేషసిద్ధులున్
కానరు జ్ఞానసిద్ధులును కంజదళేక్షణ నిన్ను కన్నులన్
కానగజేయుటెల్ల తొలిగల్గిన పుణ్యఫలంబుకాదొకో.

శా. శోకంబుల్లనహెచ్చె, తాపగరిమన్ శోషిల్లెనంగంబును
చేష్టకంబారగశక్తిదూలె మనము ద్వేగంబునం జెందెనీ
లోకంబాకడుభంగితోచె నినునాలోకింప కీథాయనిన్
శ్రీకారుణ్యపయోనిధీ! మనదుమే చింతాగ్ని జీవింతుమే ?

[ప్రవేశము:—అక్రూరుండు.]

అక్రూ—అమ్మా? దేవకీదేవీ! నమస్కారములు. ఊరడిల్లుము. ఇంతలోనే నీనందనుని దిలకింతువులెమ్ము.

దేవ—అన్నా! అక్రూరా! నమ్మియున్న నీయట్టివాడు సైతము పయోముఖవిషకుంభమై నానందనుని హింసింప సమకట్టియుండ నాకారట యెట్లుకలుగును? జీవితమెట్లునిలుచును?

అక్రూ—అమ్మా! ఎట్టి కర్ణకంటకములగు మాటలనాడితివి? ఆ కంసుని దురుద్దేశమునం గమతావుం దప్పి, క్రూరభాషణములకుం గుపు నోర్చి, కంసశాసనమున గళవళపడి, నాకుం గలిగిన యంతస్తాప దవానల మున మాండి వెలికివచ్చిపోవు నాజీవితములను మొదలంట నేడు కోసినై సితివి. జననిరో! నాకు స్వామియై, నన్ను మన్నించుప్రోడయై, నాదై వదైవమైన గోవిందునకు నానోటివెంట క్రూరమసంధానము వచింపవల యునేయని దుఃఖించి, దుఃఖించి, భవాదృశ సాధ్వీమణి నా నిష్కల్మష త్వము నెఱింగి నాతాపముం బాపును గదా యని నమ్మియుంటినిగదా ? ఊరివారందఱు ననుదూషించుచున్నను, పశ్చాత్తాపవహ్ని ననుంగాల్చు చున్నను, దుష్కృతమూలమగు నారకహాలాహలము ననులోలోన హింసించుచున్నను, పరమపురంధ్రిమతల్లియగు నీయాదరణమనెడి పట్టుకొమ్మ యొకటియైన లభించునుగదాయను నూరటచేవినికివినికి నశివాళువాడుచున్న నామానసలీల నతిభారముగ మోసికొనియుంటినే? నాభక్తిభావన

శీలముల నింతవఱ కెఱిఁగియున్న నీకే కరుణగలుగకయున్న నా బృందా
వనమునం దింకెవ్వరు నాయందక్కఱికముఁ జూపఁగలరు?

తల్లిరో! ననుభీకరాగ్నిజ్వాలల నింతింతదహించియున్నను, సకల
శస్త్రసంచయములచే నాయంగముల తుత్తునియలుగ ఛేదించియున్నను
నన్నొక తైలకటాహమునముంచి చలచల కాచి భ్రమందించి యున్నను,
మహాయంత్రమునసుంచి సకలావయవముల వేఱుపఱచియున్నను, అంత
యును సంతసమున భరించుచుంటినిగాని యిట్టిమర్మభేదకములై, జీవస్ఫు
టరహింసకములై, తాపత్రితాపావహములై, నితపాపోద్రేకములై,
నీయట్టిసతీమణి నోటివెంట వెలువడిన యీదురపనిందావాక్యముల నేఁభ
రింపఁజాల. భరించి యికబ్రదుకఁజాల. జననీ! మనోవాక్కాయ కర్మము
లనే క్షణమునందైన, నేఘడియనైన, నే యామమునైన, నేదినమునై
న, నామానసమిట్టికల్మషావహఘోర వంచనకార్యమున కెడమిచ్చియుం
డిన, మొగమెచ్చుకములకైనను, మతిభ్రమచేనైనను యీవేదాంతసిద్ధ
కాలోలు, రక్షితలోకజాలు, కరుణాలవాలు, మణిమయుకపోలు, భక్తావ
నశీలు, నాగోపాలబాలునెడ దుశ్చింతనమొనర్చియుండు నేనియుం
హృగ్రమున క్రిమికీటకములు జనించుగాక; అస్మదీయాంగంబులకు
మూర్ఛ, క్షయ, కుష్ఠు, పాండురోగాదు లొక్కసారియొజనించి మహా
మూత్రములఁ బొరలాడి, కాక, క్రిమి, గృధ్రంబులచే భుజింపఁబడు
గాక; రౌరవాదినరక నివహంబులన్నియు, నన్నులోగొని దుర్గంధపూరిత
శోణితజలముంచి నిమిషనిమిషమున కింతింతయెక్కువగబాధించునుగాక
ప్రాణావసానవేళయందు దిక్కులేక, నానోటనింత నీరుపోయువారైన
లేక, స్మశానంబున బొరలాడి, ఘోరపిపాసాబాధితుండనైన నాయువయ
వంబులు మంటకలియునుగాక. అమ్మరో! ఇందుకు ధర్మాధిదేవతయగు
యముఁడును, భువనైకరక్షకులగు త్రిమూర్తులును, యెల్లవేళలనెల్ల
చర్యలఁబాయకచూచు సూర్యచంద్రాష్టదిక్పాలాది దేవతలును సాక్షు
లగుదురుగాక. ఇంతకును నమ్మవైతివేని నన్నిదె నీశాపాగ్నిచే దహింపు
ము. వలదనను (అని చరణములఁబడును.)

దేవ—(లేవనెత్తి) అన్నా! నీయాత్మ శుద్ధిసరయక పల్కుసమాట లక్కెగనలకుము. అక్రూరా! ఆకృష్ణుని నిందుదో స్త్రీని కసుఁడు తలచియున్నాఁడే: ఏమిచేయుదును? ఆ కృష్ణునితో

సీ. అలనాఁడు కలఁగాంచి నట్టులనినుఁ గాంచి
  సంతసంగుండెదనంచు పలుకుచున్న
పరమాత్మ! నిను పుత్రిగ [illegible]
  మునుగాంచ మా [illegible]
బంధనాలయములో బహుకాలము నేమేము
  మసలుచుంటిమనినీవు వినుచున్న
[illegible]లో నొకసారి యమలవా నీరూపు
  వలయు[illegible]పుమట [illegible]
ఆ. వె॥ కరుణయు [illegible] త్మ [illegible]
  మాకు [illegible] ప్రియంబు [illegible]
[illegible] నాలు వేడుకఁ [illegible]
  [illegible] గిదన్న [illegible] తేఁగిదన్న॥

అక్రూరి:-అమ్మా! నీవేమియు భయపడకుము. కంసునకు కాలమాసన్నమైనది. ఏ దేవుని, శస్త్ర, వహ్ని, వాయువులు శోషింపఁజేయనేరవో, ఏపరంధాముని సంకల్ప వికల్పముల భువనములుజనించి లయించునో, అట్టివాని కంసుఁడేమియు చేయఁజాలఁడు. రాజాజ్ఞోల్లంఘన పాపము రాకుండ నాగోపాలదేవునిఁ గొని తెచ్చుటకై పోవుచున్నవాఁడ. ఆ యుదంతము నీతో వచింపవచ్చితి. నాకానతిమ్ము. నేఁబోవలయు. శీఘ్రకాలమున నీకుమారుని నీయొద్దకుఁ దెచ్చెద. (నమస్కరించును.)

(దేవకీ వసుదేవు లాశీర్వదించుచుండ. యవనికపడును.)





కృష్ణలీలనాటకము.

పంచమాంకము—ప్రథమరంగము

బృందావనసమీపారణ్యము. ప్రవేశము: అక్రూరుడు.

అక్రూ:-ఆహా! నేజేసిన తపంబెంతకలదో! నేనాచరించిన పవిత్ర సముదయంబెంతకలదో! ఆదేవదేవుని, నాశేషాహిశయనుని, నీలనీరదశ్యాముని, నానాలోకాధీశుండైనవాని, నంద నందనుని జూచుభాగ్యము ప్రాప్తించెం:

ఉ॥ ఎట్టితపంబుచేయబడె? నెట్టిపవిత్రములబ్బనయ్యెనో?
యెట్టిధనంబునర్థులకునీబడెనో? తొలిబాముసందునా
యెట్టి వివేకహీనునకు, నాదిమునీంద్రులు యోగదృష్టులం
బట్టగలేని యీశ్వరుని బ్రహ్మమయుం, హరిజూడగల్గెడిన్॥

అయ్యో! సద్భావనలేక, కంసుడాసర్వప్రపంచనాయకునకై నేబోవుచున్నాడగదా? నాయట్టిదురాత్ముడెందైననుండెనే! నాగోవిందుని పాదారవింద సేవచే ధన్యుడగుటమాని యతనిని బాధించుటకై కొనితేరబోవుచున్నాడగదా? ఔరా! యిదియంతయు బరసేవాప్రయాసమునగలిగిన యనర్థముకదా? లోకమున జనులేల స్వాతంత్ర్యము నపేక్షింపక, పరతంత్రమగు నుద్యోగముల నపేక్షించుచున్నారు? ఉదరపోషణమే ఫలితార్థమని యెంచి విద్యలనభ్యసించుట సైతము పరుల సేవజేయుటకయ్యే యనుకొనుచున్నారు. అయ్యో! ఏదియెట్లున్ననేమి? శ్రీకృష్ణమూర్తి దర్శనభాగ్యము కలుగునుగదా? ఒకవిధముగ నాలోచింప కంసుడు నాకు పరమమిత్రుడని తోచుచున్నది.

ఉ. సూరులువార్లియేవిభుని శోభితపాదనఖప్రభావళిన్

ఘోరభవాంధకారములఁ జిక్కక దాఁటుదురట్టి దేవునిన్
వైరముతోడనైన సంభిలువన్ ననుఁబంచి శుభంబుఁ జేసెని
ష్కారణమైన ప్రేమ నిదె కంసునిఁబోలు సఖుండు గల్గునే.

అహా! అలకభ్రాజితమై, యలంకృతమయూరపింఛమై, యతిప్రభామణి కుండలమండితకర్ణమై, యమిత దయారసమై, యుచితమందహాససుందరమై యొప్పారు నానందనందనానందుని, నాయజభవాదివందిత పాదారవిందుని, నాగోవిందుని మోముఁ జూచుభాగ్యము కలుగునో కలుగదో తెలియదు. ఈదురాత్మ్ముఁడు, కంసుని పంపున వచ్చినవాఁడు; వీనిఁ దర్శింపఁ బాపమని యెంచి నాకు దర్శనమిచ్చునో? యివ్వఁడో? తెలియదు.

మ. ఇతఁడు కంసునిచేతఁ బంపఁబడెనన్ హింసింపనెంచునో
నతిదుష్టుండని చెంచునో సకలభూతాంతస్స్థహృత్స్థుండు సం
గతుఁడై టెండలపోసనన్ను సుజనుంగాఁ జూచునో యెట్టియు
స్నతిగావించునో యేక్రియం దలఁచునో నాభాగ్యమెట్లున్నదో.

(యోచించి) నేనేల చింతింపవలయు; సకల భూతాంతర్యామియై, సర్వజ్ఞుఁడగు నాపరాత్పరునకు నామానసశుద్ధి తెలియకుండునా? అవశ్యము నాకాముకుందుని సాక్షాత్సందర్శనభాగ్యము బ్బటకు సందియములేదు. మృగములెడమనుండి కుడికేఁగుచున్నవి. భళీ! నేను సాయంకాలమున జని యావైకుంఠమహీమానందనము, నావృందారకపురీ రక్షణావసంపము నాగోవిందపాదారవింద దివ్యరేఖామండనము, నమేయభాగ్యబృందావనముఁ జొచ్చి యందు నందుని మందిరము నొంది, యందు ప్రకాశించు దివ్యప్రభారోచిష్ణుల, సకలదానవజయిష్ణుల, దివ్యకౌస్తుభాలంకరిష్ణుల, రామకృష్ణుల దర్శించిన నాభక్తవత్సలుఁడు శ్రీలక్ష్మీకుచ సంపత్కరమై, భక్తిమోక్షశ్రీకరమై, సనకాది చిత్తవశీకరమై, భువనత్రయ రక్షాకరమై, ప్రహ్లాదాదిమస్తకవిభాకరమై వెలయునాయభయకరంబు, నాయూవలమోపిన నాతపంబు ఫలింపదే? నాభక్తియీడేరదే? నాకోర్కెయీడేరదే? చూచెదగాక.

ఉ. మాపటివేళ నేను జని మాధవుపాదసమీపమందు దం
డాపతితుండనైన నతఁ డాశుగ కాలభుజంగ వేగనం!
తాపితభక్తలోకభయదారుణమైన కరాబ్జమాదరం
బోపిహసించినాకభయమున్ గృపతోడుతనీయకుండునే.

(నిష్క్రమము.)



ద్వితీయరంగము—బృందావనము. నందునిగృహము.



[బలరామ కృష్ణులును, యశోదయు, నందుఁడును, కూర్చొనియుందురు.- గోపబాలకులు—సేవచేయుచుందురు.]

యశో—అన్నా! కృష్ణా! నిన్ను మనగోపకులందరు నీతఁడే స్వయఁ మహనీయుఁడని చెప్పుచున్నారే? నిజమా?

శ్రీకృ—అంతయు కల్ల. నాకేమిగత తెలియని బాలకులట్లు చెప్పుచున్నారు. ఇపుడు మహనీయులమని కుంకుమరేఖలు పెట్టి వేదాంతులమని రుద్రాక్షమాలికల ధరించుకొని యుండు లోకవంచకులు ప్రబలి యున్నారు. గనుక నేనును నెమలిపింఛము ధరించిన వారట్లు చెప్పుచున్నారు.

యశో—అదికాదు నాయనా! బ్రాహ్మణులుకూడ నిన్ను దేవదేవుఁడని చెప్పుచున్నారే? దీని కేమనెదవు?

శ్రీకృ—బ్రాహ్మణులా! వారేమి, కొంచెము దక్షిణ యిచ్చిన గావలసినంత పొగడుదురు.

యశో—ఏమో! నీమహిమ యొక్కటియుఁ దెలియకున్నది.

యశోద—సీ. మా. అన్నరో! మనయూరి పిన్న పెద్దలు నిన్ను
శ్రీహరియని రేమొ చెప్పుమన్న!

శ్రీకృష్ణ—గోపబాలకుఁడేడ గోవిందుఁడేడనా
పిచ్చిమాటలనింక మెచ్చకమ్మ;

యశోద—ఒప్పార గోవర్ధనోద్ధారివనిద్విజుల్
పలికిరియదియేమొ పలుకుమన్న;
శ్రీకృష్ణ—భోజనంబిడ మహారాజని వినుతించు
నెమ్మిబాపలమాట నమ్మకమ్మ;
యశోద—బొజ్జలో లోకముల్ పోషింతువని గర్గ
ముని చెప్ప నదియేమొ వినవమన్న;
శ్రీకృష్ణ—వృద్ధులకెంతైనఁ బుద్ధిమాంద్యముగాదె
వారిమాటల విన వలవదమ్మ;
యశోద—సాక్ష్యమేటికి, నేను జగముల నీనోట
జూచితినదియేమి చోద్యమన్న;
శ్రీకృష్ణ—అమ్మ! చిత్తభ్రమణమ్ము నీకయ్యెగా
కెటులనోటను జగంబెనయునమ్మ;
యశోద—గీ. ఏమిరీతిరొ, నీకథ యేమికలదొ
యేమి తెలియదు గోపాల నీదులీల
శ్రీకృష్ణ— నీకుమారునికథలను నీవెఱుఁగవె
భ్రాంతిపలుకమ్మ చేకొమ్మ రాఁగదమ్మ.

బల—అమ్మా! మనకృష్ణుని నీవొప్పింపజాలుదువా? వానిమర్మము వానికే తెలియును.

నంద—కాంతామణీ! ఏమియుఁదెలియని పసికూన నేమేమో పర్వతోద్ధారుఁడని లోకేశుఁడని యూరక నాడికొనుట తగదు. ఇఁక లోకులందరన్న నదివారికి నైసర్గికము శక్తిలేనివస్తువులయందొక్కొకమహిమయున్నదని భ్రాంతిపడెనా యందఱు వానినే యనుసరింతురు.

సీ. పసిఁడికోలువ నెంతో భరముగథరియించు
నీపాప బలుకొండ నెత్తగలఁడె?
వేణువుమోమున నూఁదజాలని కుఱ్ఱఁ
డాఫణి ఫణసీమ నాడఁగలఁడె?

లేయెండకసిగందు లీలల బాలుఁడు
మేలికార్చిచ్చును మ్రింగఁగలఁడె?
కనుల నల్లఁగఁజేసి కాంచిన వేషాలు
కూన రక్కసునిను గూల్పఁగలఁడె?
సీ॥ జాడ కానఁడు, పరుషోక్తు లాడఁగనఁడు,
వేఁడుకలఁ బోఁడు, ఆటలనాడలేఁడు
చూడఁజాలఁడు, కోర్కెల వేఁడరాఁడు
వాడిమగఁడౌనె గోపాలబాలుఁడబల!

శ్రీకృ—జనకా! అంతయే! నే కనుమూసితినా, ఒక్కటియు లేదు. కనులు తెఱచితినా, అంతయుఁగలదు. నాశక్తియే నాకుగాని, వేఱుశక్తిగానను. అన్నియు విందును. అన్నియు నను వినలేవు. ఇట్టివానిని లోకమే మీమోయనుకొందురు. వారిని నొప్పించుట మనకు సాధ్యమా?

[ప్రవేశము—ఒక గోపాలుఁడు.]

గోపాల—గోపాలదేవా! ఎవరో అక్రూరుఁడట మథురాపురి నుండి వచ్చియున్నాఁడు.

శ్రీకృష్ణ—అక్రూరుఁడా? త్వరగా నతనిని బిలుచుకొనిరమ్ము.

గోపాల—భాగ్యము. (నిష్క్రమము.)

(ప్రవేశము: అక్రూరుఁడు. శ్రీకృష్ణునికి నమస్కరించును.)

శ్రీకృ—అక్రూరా! కూర్చుండుము. మథురాపురిలో మామా తామహుఁడుగ్రసేనుఁడు క్షేమముగా నున్నాఁడా? మామామ కంసునికిఁ గుశలమా?

అక్రూ—దేవా! అందఱును క్షేమముగానున్నారు. అంతకంటె పూజనీయులగు, వారి క్షేమమును మీరడిగినను నడుగక పోయినను నేఁ జెప్పవలసియున్నది. నిను నందనునిగాఁ బడసినవారు ప్రమోదమానసులై యున్నవారు.

శ్రీకృ—నీవనునది మాజననీజనకులగు దేవకీవసుదేవులవిషయ

మా? వారిని పాదాభివందనముఁజేసి కుశలమునుగనలసియున్నది. అక్రూరా? నీవు వచ్చునప్పుడు మాజననీజనకులేమైన జెప్పిరా? లేక ప్రాణావశిష్టులై వగచే నేమియుఁ బలుకరైరా?

శా. నిన్నాకంసుఁడు పంపగా వినిరొ, నిన్వీక్షింపలేకుండిరో
అన్నీచాత్ముని భృత్యుఁడంచు నినుమాటాడింపగా రోసిరో?
కన్నీరీధర బార కంసుచరితల్ గాఢంబుగాఁ బల్కిరో?
అన్నా! పల్కుముతల్లిదండ్రులిటు నన్నాశించిరో? స్రుక్కిరో?

అక్రూ—దేవా! సర్వేశ్వరుండవగు నీకుఁదెలియని యుదంతము గలదా? అయినను వచించెద. నీజననీజనకులు లోకకంటకునిచే బాధితులై, దినమొక్కయుగముగా కాలము గడుపుచున్నారు. నీవెప్పుడు చనుదెంచి శ్రీమనిండాఘఁడమ్ము బంధవిముక్తులఁ జేయుదువోయని యనవరతము నీరాకకై యెదురు చూచుచున్నారు. మఱియుఁద్రిలోకాధి నాథుఁడగు భవాదృశతనూజుఁడు తమకు గలిగియుండియు నెనలేని కడగండ్లకులోనగుటతమ దురదృష్టమని వచింపుమని చెప్పియున్నారు.

శ్రీకృ—అక్రూరా! దేనికిని సమయము రావలయునుకదా? నేను దూరముననున్నను, వారికష్టదశ క్షణక్షణమునను నామదియందు మెదలుచునేయున్నది. కానిమ్ము. అదియుండనీ. నీవు రాకరాకవచ్చితివి. నీరాక యేదియో యొక విశేషమును సూచింపుచున్నది.

అక్రూ—దేవా! నీకంటె విశేషముగలదా? మీ మామ ధనుర్యాగముఁ జేయబూని మేనల్లుండ్రగు మీ సన్నిధానమునవేక్షించి, మిమ్ముఁదోడ్కొని రమ్మని నన్నుఁబంచియున్నాఁడు. రేపుప్రాతఃకాలముననే పయనము కమ్మనియుఁ జెప్పుమన్నాఁడు.

శ్రీకృ—అట్లనా? మామామ కంసుని కల్లుండ్రపైన మిక్కిలిప్రేమ. కనుక నేనాయన యానతి శిరసావహించివచ్చెదను. తల్లీ! నాకానతిమ్ము. నేఁబోయి మామామ యజ్ఞమును సాంగముఁజేసి వచ్చెదను. లోకమునకు సంతోషమును గలుగఁజేసెదను.

యశో—కుమారా! కంసునియాజ్ఞముతో మన కేమిపని? పెద్దవారు
యింటికిఁబిలుచుటొక్కటియే గాని మర్యాదయుండదు. బీదవారు వారికిం
టికగపడరు. ఇదియుఁగాక కంసునకు మనయందుగల యవ్యాజకరుణయుం
దుమాయది పరమాద్భుతము. కట్టా! పూతననుబంపి, తృణావర్తాదిరక్క
సులఁబంపి, నిన్నుఁ గడతేర్పఁజూడలేదా? నీమరణముకై యనవరతమువ్వి
ళ్లూరుచున్నాఁడని మనము వినలేదా? అట్టిచోటికేల పోవలయు?

శ్రీకృ—జననీ! అట్లుకాదు. నేను కష్టపడను మామామకు దివ్య
సుఖము నివ్వక మానను. నన్నుఁజూచిన సంతోషమును మా మామ
యీలోకమున నందునా! ఏమియు భయపడకుము. పూతనా శకటాసు
రుల నుండి కాపాడిన నాటిదైవము నేఁడులేఁడా? నాకార్యమంతయుఁ దుద
ముట్టించి వచ్చెద. ముఖ్యము కంసునిపనిఁ దీర్చివచ్చెదను.

యశో—తనయా! పోయిరమ్ము. నీమాటకేమియు బదులు చె
ప్పఁజాలను. అయిన నీవు జనించిననాటినుండియు నేనీ ప్రపంచమునే మర
చియుంటిని. లోకమోహనమైన నీ చిరుమేనును, లోకాద్భుతములగు నీ
బాలక్రీడలును, లోకోత్తరములగు నీముద్దులొలుకుపలుకులును, నామదినినాటి
యున్నవి. నిన్నుఁ బుత్త్రుఁడని శాసింపఁజాలను. అన్యుఁడని యుపేక్షిం
పఁజాలను. నా గోపాలుఁడవని సంతసింపఁజాలను. వలదనఁజాలను; బోధిం
పఁజాలను. కుమారా! నామానసమును, నావైహికాశలును, నా కో
ర్కులును, నాగారాబమ్ములును, నాపంచప్రాణములును, నీవేయని న
మ్మియున్న దానను. నీవు తల్లివని భావించినను; గురువని మన్నించినను,
పూజనీయురాలని యాదరించినను సరియే. నీవు లేని లోకమే నాకులేదు.
నిన్నుఁజూడనిలోకమే నాకుఁ గానరాదు. గోపాలా! నీవు మరలివచ్చువ
ఱకును నిమిషమొక్క బ్రహ్మకల్పముగాఁ గడుపుచుండెదను. నీ కార్య
ములకు, నీవు చేయనెంచిన కార్యములకు సత్యాధిదేవతలు సహాయులై
యుందురుగాక. నీ శరీరావయవమ్ముల నశ్వినులును, వాయువును, ఇం
ద్రోపేంద్రులును, రక్షింతురుగాక. అన్నా! నీ వెక్కడనిలచిన నదియే

పరమపదము. నీ వాక్యమే వేదవాక్యము. నీ కృత్యము పరమార్థము. అట్టిచో నన్ను మఱువకుము. నీ మాతయగు నా మాటల యందింత విశ్వాసముంచుము. ఈ వేపల్లెకు మరల నీవు వచ్చువఱకును నేనీ లోకమునే మరచియుందును.

సీ. మందారమబ్బిన మందభాగ్యయుబోలె
నసురతరామోదనై యుంటినన్న
ననుబోలుతనయుండు ననుజేరియుండనా
యనమతపః ఫలం బంటినన్న
అమృతబిందులఁజిల్కు సందందునీనుడ్గు
లాలించి యదిస్వర్గమంటినన్న
నిమిషంబుగనకున్న నిఖిలంబుకానలో
గాచినవెన్నెలై తోఁచునన్న

గీ. మిత్రశతులనారసి మెలఁగుమన్న
యెల్లదేవతలామోదమిత్తురన్న
సేమమొప్పారమఱిమమ్ము చేరవన్న
పోయిరావన్న శుభములఁబొందవన్న.

శ్రీకృ—సీ. పరమాద్భుతక్రియా చరుఁడై ననాకునై
యెనలేని యీచింత లేలనమ్మ?
మామామ మామహోమహామున చరియింప
ఘనలోక భద్రముల్ కలుగునమ్మ
కలుగదే విరహంబు చెలఁగదే ప్రమదంబు
సుఖదుఃఖపర్యాప్తిఁ జూడుమమ్మ
శకటాది సంహార సమయదయాళువౌ
ఘనదైవమీనాఁడు గలుగఁడమ్మ?

గీ॥ చెలఁగి భవదీయ శుభతరాశిషములొంద
కలుగ వేదురిలేములంచుఁ దెలియవమ్మ

ఫలితకాంక్షతనే వేగవత్తునమ్మ
పరమశుభమున సన్నింకఁ బనుపవమ్మ॥
యశోద—పోయిరమ్మా. మార్గమున నీకు శుభంబయ్యెడుగాక.
శ్రీకృష్ణ—తండ్రీ? నాకు నాసతియా?
నంద—కృష్ణా! నే నేమందును?

సీ. చిటిపాపఁడవౌ నీకు చెనటిపూతనబారి
గండమొక్కటి నాఁడు గలిగెనన్న
అందందు మంటిలో నాటాడ సుడిగాలి
గండమింకొక్కటి కలిగెనన్న
బాలలీలలనొప్పు బాలుఁడవై శకటా
సురునిచేత కష్టముల్ కనితివన్న
అన్నరో! యొకనాఁడు కన్నార సుఖనిద్ర
గాంచక కష్టింపఁగంటివన్న

గీ. ఇపుడు కంసుని చెంతకు నేగకన్న
ఏమికష్టము కలుగునో యెఱుఁగనన్న
పూని మామాట నాలింపఁ బోలునన్న
మమత నినుబాసి మేమెట్లు మనుదుమన్న!

కుమారా! నీవెవరవో, మేమెవరమో, తెలియఁజాలము. నీవుపోయిన నేశుభము కలుగునో యేయశుభము సంభవించునో, తెలియదు. నీరంగారు సముచితాలాపములవినుచున్న బృందావనమున నున్న గోపాలురును, గోపకాంతలును, గోవులును, గోశిశువులునుఁ దమతమ యాహారములమాని నీవిరహదుఃఖమును సహింపఁజాలకుందురు. కంసునిచే, నృశంసునిచే మాకెన్నియో కష్టములు కలుగుచున్నవి గదా? కృష్ణా? నీయభిమతమునకు మారాడఁజాలను. కావున పోయిరమ్మా. నీకార్యము సఫలమగుగాక!

శ్రీకృష్ణ—(తల్లిదండ్రులకు నమస్కరించును.) (యవనికపడును.)

—

తృతీయరంగము—మధురాపట్టణము-రాజనగరు.

కంస—ఔరా! నేడేలకో నాకారాటము కలుగుచున్నది. మనంబున నేకలయందైననెఱుంగని భీతిగలుగుచున్నది. అనవరతము నాసగతుని నాగోపాలహంతకుని స్మరించుచుండుటచేత నాకిట్టి మతిభ్రమ కలిగియుండునా?

మ. మనమారాటముఁజెందె, భీతికలిగెన్ మాంద్యంబుపైఁగప్పె లో
నని ధైర్యంబుతొలంగె, లోకములు శూన్యంబౌచుఁగాన్పించెనా
ఘనమౌశక్తియుఁదగ్గె నేమికతమో కంసుండఁగానో మహా
వసటంగ్గదెశినేమొ కృష్ణుఁడరియై బాధించునోయక్కటా.

[ప్రవేశము:—అక్రూరుఁడు.]

అక్రూ:-కంసరాజేంద్రా! తమయానతిమేఱకు బలరామకృష్ణులఁ దోడ్తెచ్చియున్నాను.

కంసు—శబాస్ అక్రూరా! ఇట్లుండవలయు. చూచిరమ్మన్నఁ గాల్చిరావలయు. వారి నాస్థానమునకుఁ దోడ్కొనిరమ్ము. పొమ్ము.

అక్రూ—భాగ్యము. (నిష్క్రమణము.)

కంస—ఔరా! అక్రూరుఁడువచ్చి బలరామకృష్ణులఁ దోడ్తెచ్చితిననినంతనే నాకాలుసేతులు గడగడ వణఁకజొచ్చె. అయ్యో! నేడేల నాకీపిఱికితనము గలిగె? దుర్వార ప్రతిపక్షగంధసింధుర కుంభస్థలముల చీల్చి యాణిముత్తియములను రాలత్రొక్కి దలబ్రాలుపోయఁజాలు నీవీర శిఖామణికి శాత్రవుఁ డెదురేతెంచిన నీకాందిశీకత్వ మెక్కడనుండి వచ్చెను? హృదయమా! హృదయాంతరాళనిమగ్న చండవిక్రమక్రమమా! పలనీవిజృంభణముఁ జూపక చల్లపడియెదవు? రమ్ము నాయందు ప్రకాశింపుము. వీరవర్గనిందనీయమగు తుచ్ఛభయమా! అష్టైయీకంసుని నుండి వెడలిపొమ్ము. కరవాలమా! అరిమాలాకంధరపరిహరణకాలమా!

నీవొక్కఁడవు నాహస్తమునందు పదిలముగా నిలువుము. ఔరా! నేనెట్టి వెకలినైతిని ? నామిత్రులగు జరాసంధాదుల సహాయము నపేక్షింపక కృత్రిమోపాయమున కార్యముసాధింప సమకట్టితినే ? ఈబాలుఁడు నిక్కముగా నామారణకృత్యమునకై భూమి నవతరించిన యాహరియేయుండ నచ్చునా ? కానిమ్ము. వానిసామర్థ్యముఁ జూచెదగాక. (నిష్క్ర)

తృతీయరంగము—మధురాపట్టణము-రాజాస్థానము.

[కంసుఁడు, మంత్రులు, సేవకులు మొదలగువారుందురు.]

కంస—మంత్రిపుంగవులారా ! ఇంతటితోనే యాగోపాలుఁడు వీరాగ్రేసరుఁడని మీరు జంకరాదు. కువలయాపీడమను గజమును సంహరించెనని గదా మీరింత భయపడసాగితిరి ? ఆయేనుగు కడుంగడు ముసలిది. నేఁడో రేపో చావనైయుండెను. అట్టిదానిని వధించుటొక్క యబ్బురమా ! అదియుగాక యామాయానాటకుఁడగు కృష్ణునకేదియో మంత్రిమణ్యౌషధీ ప్రభావముండవచ్చును. దానికయ్యేనేను చాణూర ముష్టికాసురులను బంపియున్నాఁడను. ఇంకొక క్షణమునకు నాశత్రువు మృతుఁడయ్యెననువార్త చల్లఁగ వీనులార విని సంతసింతముగాక !

లంబ—నాకేమో ప్రకృతము వానితో సంధిచేసికొనుటయే యెంతయు భావ్యమని తోఁచుచున్నది. వాఁడెక్కడిఁబాలుండు చూచిన సురాధిపతినయిన మ్రింగఁజేయుకువలయాపీడ ద్విరదరాజమునుచంపుట యన్నసమస్తలోకముల జంపుననుటయే.

ఉష్ట్రి—వాఁడు సంవర్తకాల సంరాజన్మధ్యందిన మార్తాండుఁడు అస్మదీయ దానవకాలాహూల వేలార్ణవనిలాతలమున జనించిన పన్నగ వైరి. వానితోడ వైరమ్మే వలదనితోఁచుచున్నది.

[ప్రవేశము—శీఘ్రయానమున నొకసేవకుడు.]

సేవక—రాజేంద్రా! కాపాడుము; కాపాడుము. మృత్యుముఖమునుండి మమ్ములఁ దప్పింపుము.

కంస—సేవకా! ఏమి? యేమి? ఏమి యీ యాగడము? నీకు గలిగిన యాపదయైన నేమి? వచింపుము.

సేవ—దేవా! ఏమిచెప్పుదును? అయ్యో! అయ్యో-ఇంకేమిగతి?

కంస—(కోపముతో) సేవకాధమా! సత్వరముగ వచింపుము. ఏల యాలస్యమొనర్చెదవు?

సేవ—(వణకుచు) అయ్యో! యేమి చెప్పుదును? మన చాణూర ముష్టికాసురులు—

కంస—వారికేమైనది? వారెందున్నారు?

సేవ—అబ్బా! ఏమిచెప్పుదును? వారాగోపాలకృష్ణుని బారికిఁ బడి నీల్గిరి.

కంస—ఔనా? ఔనా? నిజమా? చాణూర ముష్టికాసురులుచచ్చిరా?

(మంత్రులు మొదలగువారు భయము నభినయింతురు.)

దానవనాయకులారా! మీరేమియు భయపడకుడు. ఇఁక వాఁడెందు పోవగలడు? భీకరకంఠీరవము నెదుర్కొను మృగశాబకంబు పగిది, ఆకొన్న శార్దూలమును మార్కొన్న మేషకిశోరంబురీతి వాఁడు నాకు తొలిముద్దకాగలఁడు. రానిమ్ము. మద్భుజారాహుర సనాగ్రమునకు వానిప్రాణచంద్రుని నాహారంబు గావించెద. (ప్ర॥ కృష్ణుడు)

శ్రీకృ—మామా! మీకల్లుఁడై, వ్రేపల్లెయందు పెరుగుచున్న బాలుఁడై యున్న గోపాలకృష్ణుఁడు నమస్కరించుచున్నాడు. (నమస్క—)

కంస—ఓరీ! నాకల్లుఁడగుటకు నీయట్టి పిఱికిపంద తగునా? వెన్న దొంగా! నీవేనా వ్రేపల్లెయందింటింట పాలు, పెరుగు దొంగిలించుచు, ఆడవాండ్రనుఁగాంచిన దుష్టతన మొనర్చుచు, వారిచీరల నపహరించుచుండిన పాపకర్ముండవు? అధమా! వారు నాయెదుర్గ మొరఁబెట్టుకొని

యున్నారు, అందుకై నిన్నుఁ బిలిపించితి. ఇప్పుడు నీవు నిందాపరాధివను
కొనుముగాని నామేనల్లుఁడవనుకొనకుము. పాపకార్యము లొనర్చినవాఁ
డల్లుఁడయినను సరియే, గొల్లవాఁడయినను సరియే, వానినివధింపనే వలయు.

శ్రీకృ—మామా! ఏమి నీన్యాయమ్ము! ఏమి నీధర్మము! ఏమి నీ రాజ్యపరిపాలనము! నీ సమానపాండిత్యము గొల్లవారికెక్కడ రావలయు? వచ్చిన యల్లుండ్రకు మేనమామ ప్రేమాలింగనమో, కుశల సంభాషణమో, పరమాదరణమో చేయుటమాని కినుక గదిరిన కనుదామరలరక్తిము గ్రక్కుచు మాటాడఁబోలునే?

ఉ. పల్కరో, పామరమో, మహాదరణమో, పక్వాన్నముల్ పెట్టుటో
వలువల్ కట్టుటో, సేమవార్తవినుటో, బాంధవ్యముల్ పెంచుటో
యిలమర్యాదలు మేనమామలకుతామే తేరనల్లుండ్రినా
శలుపోవన్ మదికోపగింతురె మహీశా కంసభూపాలకా.

కంస—ఓరీ! నీవల్లుఁడవగుదువా? నీకుమర్యాద కావలయునా? మత్కరవాల నిశితధారా కాలభుజంగమునకు నీప్రాణవాయువులర్పించుటయే నాకు నీయెడచేయదగిన మర్యాద. వెన్నదొంగవు నీకేలమానమర్యాదలు?

శ్రీకృ—మామా! ఆవెన్నను నీవుచూచియెఱుంగవు. ఆవెన్న నీకును నీసన్మతులగు వారికిని పొందనసాధ్యమైనది. జరామరణమ్ముల గలిగింపనిది. సనకసనందనాదులకును పొందనసాధ్యమైనది. వేదవేదాంతములకైన కాననేరనిది. మద్భక్తులకు మాత్రము పొందదగినది.

సీ. పెరుగుచిల్కుటలేక పెరుగుచుండెడివెన్న
అగ్నిలోకరుగక నలరువెన్న
ధనమదాంధులు పొందతగక వెల్గెడివెన్న
కౌపీనధనులకు కలుగువెన్న
పాడిపంటలు లేక పెరగుచుండెడివెన్న
క్షీరసాగరమందు చెలగువెన్న

భుజియింప క్షీణమై పోవకుండెడివెన్న
కేలనంటగరాక గాలివెన్న
గీ. ఎంతకష్టించినను చిక్కకేనయువెన్న
కేలభవరోగముల పారదోలువెన్న
చూడరానట్టి వెన్న చూచువెన్న
కాంచదుర్లభ మావెన్నకంసమామ.

కంస—బాలకాధమా! సురాసురులు మదీయభ్రూసంచలనమున సంచలించుచుందురు. అట్టినాయెదుట నిర్భయుఁడవై, నిశ్శంకుఁడవై, నిర్లజ్జుఁడవై సంభాషించుచున్నాఁడవే? మత్తగజేంద్రము పిపీలికగణము భంగి నిన్నొక నఖరాగ్రమున నణపజాలనా? నీవేశక్తిని నమ్మినన్నెదిరించెదవు?

శ్రీకృ—నాశక్తియా? వినుము.

మ. వరసృష్టిస్థితి నాశశక్తి, భువనవ్యామోహనాశక్తిశ్రీ
కరభక్తావనశక్తి, బ్రహ్మహరసాక్షాద్రూపసంశక్తి, నీ
ఖరఖడ్గోల్లసదాదిశక్తి, ఘనమోక్షద్వారచిచ్ఛక్తి భా
స్కరసోమాంచితశక్తి, నాకునదియేసైదోడు భూపాలకా!

కంస—బాలకా! నీకై పూతనను బంపితిని. అదిచిరకాలరోగార్తయైనకతమున నిన్నుఁజూడగనే ప్రాణంబులవాసె. తృణావర్తశకటాసురాదులన్నరో ముదుసలులైనందున నీచేఁ జంపబడిరి. ఇంతకేయింత గర్వమా?

కంస-సీ. హీనపూతనఁజంపినానని పొంగకు
చాలత్రాళ్ళఁగట్టి చంపినైతు
శ్రీకృ-భక్తిత్రాళ్లచె కట్టబడుదెనగాని నీ
బంధముల్ ననుఁగట్టినైనగలవె
కంస-జలరాసివిమంచినిర్ బిలుకుమార్చెద కృష్ణ
చచ్చితివింకెందు చనఁగగలవు?

[illegible] ల్లు [illegible]

అయష్ఠ నన్నేమి చేయగలదు !

కంస-నీరూపమణగించి నీగుణంబులమాన్చి

మదినున్న చింతల మాననాఁ.

శ్రీకృ-రూపమే లేదు నారూపుమాపెది వెట్లు

మామామ నీచింత యు[illegible]ంక

కం-కొండకిందనున్నచి [illegible], [illegible]

పరలోకసుఖము [illegible]రయువాఁడ

శ్రీకృ-కొండకిందనేను నుండుదునో మామ

పరలోకసుఖమె నీకరయనిత్తు

కం-గీ. ఎందుదాగితి [illegible] చిన్నినాన్న

శ్రీకృ నీదుమదిలోన [illegible] నే చిన్నినాన

కం- యిప్పుడువచ్చితి నాకార్య[illegible]దీ

శ్రీకృ- అ[illegible] [illegible]నీ[illegible]చేస్తుమామ !

కంస—[illegible] నీవు నాకు మారకుడవౌదువని కొండలుపలచింపరి. [illegible] యజ్ఞాసవి[illegible] [illegible] వేసుకాదు. [illegible] సంహా[illegible]తుఁ[illegible]గ నేమి ?

ఉ, గోకులమందునిన్ను మృతిఁగొల్పగి బాలకు[illegible] [illegible] ని
[illegible]కొనియున్న బెట్టలిగ సంతకురీతినియున్నఁవాడన్
వ్యాకులమందితిన్ గపగ గొల్లఁడివీవి [illegible] నవ్వధింపు[illegible]
పాకిటదంతఘట్టల పా[illegible]ముల్ హరియింతు చూడుమా ?

శ్రీకృ—దానవా ! నీవు నాకు మేనమామవయ్యును దానవకృత్యములఁజేయుటచే "దానవా" యని సంబోధించెద. నిన్నోకఁడేల చంపవలయు ? దిన దినము నీ [illegible] నీచతరపాపకార్యములే నిన్ను [illegible] నేతెంచుచున్నవి.

ఉ. చంపఁగలేదమృత్యువని చంపఁగలేఁ[illegible] [illegible]నా[illegible]న్

చంపఁగ లేరు బ్రహ్మ [illegible] ధ్యులౌ
చంపఁగజాలవెవ్వియుచు [illegible] కర్మమే
చంపును నిన్ను నందుకు విచారమ దేటికి కంసభూవరా?

చ. చెలియలిఁ జంపుపాపము, ద్విజేం[illegible] బాధలఁ జేయుపాపమా
పలువుర పాపలన్దనుము [illegible] యజ్ఞములార్చు పాపమా
చెలువల బట్టు పాపము, విశిష్టులహింసయొనర్చు పాపముల్
కలఁగక నిన్ను జంపునది గాంచెద విప్పుడె తత్ఫలంబునన్

కంస—బాలకా! నిన్నుఁ జూడనా కేటికో కరుణగలుగుచున్నది. నీవు పసిబాలుఁడవు. నిన్ను జంపుదునా, వలదాయని సందియము కలుగుచున్నది. పరిధమాపరాధముగావున మన్నింతునాయని యూహాయు జనించుచున్నది. నీవెవ్వఁడవు? ఎచ్చటనుండి వచ్చితివి? చెప్పుము.

శ్రీకృ—కంసా! ఏమి నాకు నీకూతురునిచ్చి వివాహ మొనర్చెదవా? నాబాంధవ్య మేల నీకు? అప్పుడల్లుఁడు కానంటివి. ఇప్పుడు కాపలసివచ్చెనా?

కంస—బాలకా! ఇంక నిన్ను పేక్షింపఁజాల. (అనుబంధము-43)

శ్రీకృ—కానిమ్ము. భవాదృశ పాపనిచయకంటక ముక్తమై యీవసుధ సుఖించునట్లులఁ జేసెద. ఇఁకమనిననాళ్ళు మనజాలవు. ఇదె నీమనుగడకంత్యము కలుగును. అంతట పరికింపుము.

కంస—(దిక్కులు చూచి) ఆహా! ఇయ్యది యేమిమాయయో కానరాదుగదా? నిజవీక్షణ పరంపరల శత్రువాహినీసందోహంబులు మొదలంటగాల్చు మదీయరూపము శత్రునారిజనంబుల కన్నులగట్టెడు, నేనేదిక్కుఁ జూచిన, నేవస్తువుపరికించిన, నేసంధులఁ గాంచిన కృష్ణమయమై కాన్పించుచున్నది.

ఉ. ధరణిన్, వ్యోమమునన్, దిశావితతినేతద్రాజి సౌధంబునన్
గిరులన్, దివ్యతరంగిణీచయములన్, కీలాంబువృష్టిలన్, శాలలన్
తరుల స్సంఘులవస్తుజాతములమధ్యేవరిన్ హరిన్ గాంచెదన్
అరరే చోద్యమెంతయో వేత్తయుఁ తేజా హా మోసమయ్యెన్గదా.

అకటా! సత్యముదూలె, మేను వణకఁజొచ్చె. కృష్ణా! కృష్ణా! రాకుము. రాకుము! మేనమామనే! భళిరే వచ్చితివా! కాపాడుము. కాపాడుము. దేవకీదేవి! నీవైన నీయన్నయందు కరుణింపుము.

శ్రీకృ—తథాస్తు. నీకింక శాశ్వతసుఖ మొసఁగెదను. (యెదురేగి కంసుని క్రిందబడవైచును.) (ప్రవే: నారదుఁడు, యోగమాయ, బ్రహ్మాదులు.)

నార—దేవాధిదేవా! పుండరీకాక్షా! వాచామగోచరుండవగు నిన్ను గాంచగల్గె. ధన్యులమైతిమి, కృతార్థులమైతిమి.

యోగ—సీ. దండంబు బ్రహ్మాండ ఫుండరీకకరండ
మండితనాభి ప్రభాండనీకు
బ్రహ్మ—జోహారు నైదేహ బాహారిహృద్గేహ సో
హోద్భవ రత్నోత్సాహనీకు
నారద—వందనం బరుణేందు సుందరేక్షణబృంద
వందితహరి శతానందనీకు
ఇంద్ర—జేజే బుధాజీవ రాజీఘనాజీవ
రాజితవారిద రాజినీకు.
నారద—గీ. ప్రణతి నికురంబములు దివ్యభావనీకు
పరమసాష్టాంగములు చక్రపాణినీకు
నిరుపమాంజలులు పరమపురుషనీకు
వరనమస్కారములు గోపబాలనీకు.

[ప్రవేశము—దేవకీవసుదేవులతో నక్రూరుఁడు.]

దేవ—(ఆలింగనముఁ జేసికొని) కృష్ణా! కృష్ణా! ఎన్ని దినములకు నిన్నుఁ గాంచగలిగితిమి! ఎంతకాలమునకు "తనయా" యని సంబోధింపగల్గితి! ఈదినమేకదా సుదినము! అన్నా! నీతల్లిని గంటివా?

శా. అన్నా! గోకులబాల! మామక తపస్సామోదలీలా! నినున్
కన్నారన్ గనుఁగొంటినేఁడు మదిసత్కాంక్షాఫలంబబ్బెగా

[illegible]

అన్నా! నీజననిఁ క్షమింపవె దయాహాసంబునన్ బ్రోవవే.

వసు—తనయా! నినుఁగాంచుకుతూహలమున నే చెఱసాలయందు కనరానికష్టములొందినయైన జవింపఁగంటిని. నేఁడు నీదివ్యరూపము కంటిమి.

ఉ. కంటిమిభాగ్యకల్పకము కంటమిపుణ్యముపోవ్రునిమ్ముగా
కంటిమివంశభూషణము కంటిమి[illegible]
కంటిమిమాదిధానమును కంటిమి[illegible]ముద్దుకృష్ణుని
కంటిమిజన్మపావనత కల్మషనాశన కంటిలోచనా!

శ్రీకృ—జననీ జనకులారా! నాకొఱకై యెంత [illegible]
[illegible] నాకొఱకై కష్టములు [illegible]. అమ్మరో!

సీ. హా[illegible] కతమున కడలేని
కష్టములిందాకఁ గంటివమ్మ
జనకుల[illegible]
కారాగృహమునందగనేల కోరితమ్మ
తండ్రిలగాకనా తమ్ములహింసించు
కలుషుని నన్నేల గంటివమ్మ
అమ్మరో? యిన్నాళ్ళు నెమ్మితల్లినిఁజూచు
భాగ్యహీనతయుండ [illegible]

గీ. కన్నతల్లిని నేఁడు నేఁగంటినమ్మ
కనుల కెంతయుపండువై కలిగెనమ్మ
ఘనతనాకోర్కె [illegible]లియుంప గంటినమ్మ
జనని నన్నింకవ [illegible]ంచి పనుపుమమ్మ!

(అని తల్లిదండ్రులకు నమస్కరించును.)

నార—బ్రహ్మాదులారా? ఇట్టిసంతోష సమయమున నీదేవదేవుని, గోవిందుని, స్తోత్రమొనర్చుచు మంగళము పాడుదము.

అనుబంధము. 44-మంగళము.

అనుబంధము.

1&3. అంకెలు కాపిరాగము - రూపకతాళము.

వనధివాస-మాధవా-ఘనా-ఘనా-ఘనా-ధరసన్నిభ-శృతివిలోల-జలజలో
చనా వరదా-దా-దా-దీనజన-భక్తపోషణా॥ వన॥

2. భూసేవి శ్రీసారంగరాగము - ఆదితాళము.

ఆలించి పాలింపవే-నామొఱ ఈలోకమున్ బ్రోవవే-ముకుంద-ముకుంద
పాపులచేనతి-బాధలం జెందితి పాలించిరక్షింపవే-ఏపారగానను-కా
పాడవే-సద్భక్తసంరక్షకా॥ ఆలి॥

4. అంకెలు శంకరాభరణరాగము - రూపకతాళము.

సంగ-సాంబు-వెంతో నిండెగా మదిలోనరా-భాసురగణి-కరమురాగా॥సం॥
గ్రహింప శ్రీ-నా-సం-చున్-బ్రోచున్ నిమ్మళ॥ సం॥
(దేవకి)॥ దేవకీ పతి-తోడను-దీపిత-మోదమునందుము॥ సం॥
వసు॥ కాంతా యాధరణిన్- ఎంతో-వరయశమున్ సంతో- షము-వెలు
గన్-సుతున్-సరిగ-పతిప-నినునె-గనుటను। సం॥
దేవకి:-మేలాయె-నినుపతిగనునేగాంచన్- నిరతమునిను సేవింతున్ ఘనక
మారునుపాలింపు-సారశుభం-బారయుచున్-ధీరమతిన్ బ్రోచుమమున్
సరి నయమును నెప్పుడును॥ సం॥
కంస:- అపూర్వరమ్మా- యశమునుచేకొమ్మా,- కొమ్మాసమ్మా- దము
నిబ్బగైకొమ్మా-పొమ్మాపొమ్మా-తనయునితో రమ్మా-నీపతితో-
దీనతమా-పతివ్రతాప్రభావమున్ నిత్యంబును గైకొమ్మా॥ సం॥

5. పైనికులు ఇంగ్లీషునోటు - ఏకతాళము.

చమూపంక్తిమారా- సుగల్ బెంగబారా- ధరన్ యేపుమీర అరుల్ దారిపార-
మహాధీరులారా-మదిశూరతన్ మీరగ-తారలు-వ్రాలంగ-ధారుణిసో
లంగ వీరులారా॥ చమ॥
చంద్రుండా యుపేంద్రుండా-మహేంద్రుండచిన్ వినిన-కనిన-జగములెల్ల-
తల్లడిల్లగా॥ చమ॥

6,7. నారద బేహాగ్ రాగము - పంజాబి తాళము.

సురవరనుతచరణా-స్వారమణా కరివరా వనా-సరసిజనయనా ధరణి ధరోద్ధ
రణా-విగమనా॥ సుర॥

మత్స్యకూర్మ-కిటినృసింహ- వామనపరశుభూభృద్ద్వారామ దానవారి-రామ
చంద్ర-దీనావనతభరణా॥ సుర॥

8. నారద ధీరశంకరాభరణరాగము - అట తాళము.

జయజయ-కంసరాజేంద్రా-జగన్నుతకీర్తి- గుణసాంద్రా జగన్నుతకీర్తి-
గుణసాంద్రా-జగన్నుతకీర్తిగుణసాంద్రా దురాసద-నైరిసమనర్తి-ధ
రాధర్యధైర్య-విస్ఫూర్తి॥ జయ॥

9. కంస బిలహరిరాగము - ఏకతాళము.

కానవా-నాహ్లదా-నాశక్తి-నాయుక్తి-నావ్యక్తి-నారక్తి॥ కా॥
జనంబులన్-తలంగక-చేయుచుంటుగవే యేటికిమాటలు-మాటకి-భీతియు
లేకిటు-బల్కితి జ్ఞానముచేటుగ॥ కా॥

10 8. వ పాటయే.

11 కంస ఇంగ్లీషునోటు-ఆది తాళము.

ఇదెవెళ్ళేదక-ఇలనొంచెదక- చెండాడెదక- అరివారముక విష్ణుగిష్ణుక-
భ్రష్టుక-జేతుక-రుద్రుని-నిద్రుక-గావింతుక॥ యిదె॥
యశంబెల్లక-వెనక మీరక-సురల్ పారక-ధరక మీరక భూరితరవిక్రమ-
విక్రమమొప్పవ-రాక్రమలక్ష్మిని-నొందెదను॥

12 దేవకీవసుదేవుల జంజూటిరాగము - ఏకతాళము.

వసు:- వసమెంత-వింత-సంతసంబు-నించెగాదె-నీరేజనేత్రి॥ వస॥
దేవ:- సురసాలసాల । నారికేళముల్ మీరెనునాథా॥ సుర॥
వసు:- అరవిం । దములం । దులవిం । దుగతు । మ్మెదలుక
దేవ:-మదియందముక । కుదురందగక । మధుబిందులక తగ్గోలుగ॥ సుర॥
వసు:- కాసారముల్ ॥ కాసారతన్ । ధీరంబులై । రాజిల్లెగా

దేవ:- శుకపికంబులున్ । సురుచిరంబులై । సరరుతంబులన్ । ధరచెన్నారె
గా । కదలీ । దళలీ । సముసా । కపురంబులరెనుగద॥ సుర॥

వసు:- సుమ సముదయములునెల్లందున్ - ప్రమదమునమరగ నెవ్వేళల్
వసురభతతన రెన్గా - సరసిజముఖిగను ఘనరీతిల్ - జలముల్ -
గిరులల్ - పరగన్ - కలికీపుటెజాగుల ॥వ॥

13 కంస - సారంగరాగము-ఆదితాళము.

వదలనే చంపక - పగతురల్ - కరుణాతలపక - కాంతివిడక - వంతగనక
నొంచనె - చెలియలైననే - మల్లనశాత్రివు - ముల్లసమూరగపుట్టడే -
ల్లమునందుల - నొల్లనుపేరిమను - తల్లడమొందగఁజేయనే-బాయనే-
దేవకీ॥ వదల॥

14 కమ జురాగము - ఆటతాళము.

దేవ॥ నన్నునేలవే - అన్నాకృపచేత కన్నారనన్న - మన్నించియింక -
యిన్నాతిచూచి ॥నన్ను॥
చెల్లెలినిచంపగనిటు నల్లంబునొప్పనౌనె - పుల్లాసమంతబో - కల్లలన
మ్మినంత - పెల్లొందఁజేయకు॥ ॥నన్ను॥

వసు:- చెన్నారపేరిమను - సంపన్నారవిందనేత్రి - చిన్నారిసోదరి - నీ
వెన్నంగ - చంపమిటు - అన్నాతగవౌన॥ చెన్నార॥

15 దేవకీ. వసుదేవులు. ధన్యాసిరాగము - ఆటచాపుతాళము.

కరుణాత్ములిల కలరే - అరసిబ్రోచు వారెవరే
చెరసాలబడి శోకా - కరులైతి మకటకటా ॥కరు॥
కంసుఁడుకుల పాంసనుండయి - కన్నపుత్రులఁజంపెనయ్యో
వంశనాశనమయ్యోనాహా - వంశాకర నీరజాతు ॥కరు॥
తొలిజన్మమున నేను - బాలురెందఱిఁ జంపితినో
కలుషకృత్యముఁ జేసినానో - ఆషాపముమానదౌనె ॥కరు॥

16 లావణి.

గోపాల-బాలసుర-లాలసలోల - కృపాకర - సద్గుణలీలా-గుణసీలపాల - మునిజాలహృన్ముజ్వల-సుందర- భాస్వరఘాలాగోవింద-గోవింద॥ గోవింద నందవర-నందన-నందదమంద-విభందనబృందా - బృందావనసుమ-రంద బిందుచయ-సుందరచరణానందా-ఆనందా-ఆనందా ॥౨॥

శ్రీసంగర । రంగ । విమలాంగ । సుభృంగ । సురంగదపాంగ । తరంగా । తరంగ । రింగ । ధవళాంగ । భుజగమ । సంగతసంస్ఫురి । తాంగ । స్ఫురితాంగా । స్ఫురితాంగ ॥3॥

17 దేవ: నను: ఆనందభైరవి రాగము—ఆటచాపుతాళము.

బాలా మమ్మిట్టుబాసి చనెదే । మరలనిన్ను గాంచగ మాకుకలదే ॥బాల॥ పున్నమచంద్రుదుర । బోలుసీమోమును యెన్నడుగాగన నన్నవారమె । కన్నతండ్రిరో ముద్దుబాల ॥బాల॥

సుకుమార మాభాగ్య । మకలంకమనియుండ। వికలగతిని । నకటనిన్నిట్టు పరికటవనములదోలుటాయె ॥బాల॥

18 అంధఅు—సారంగరాగము—ఏకతాళము.

శ్రీకంస । రాజచంద్ర । ధైర్యసాంద్ర ॥శ్రీకం॥

లోకచక్ర।విక్రమాఢ్య।వక్రదేవ।దండధరకరుణా।సతజనభరణ ॥శ్రీకం॥

రాజరాజ।సార్వభౌమ।రాజమూడ। దివ్యప్రేమ।రమణాజనచయభరణా॥

19 కంస—బెహాగ్ రాగము—ఏకతాళము.

చండశాస । నుండనేను కనకవినక పలుకవలదు । కినుకపొడమిక ॥చండ॥ అల్లుడైన । చెల్లెలైన । పెల్లుశత్రులైనవారి బిలుకుమార్చి । పలుకులార్చి కలతక్రోర్చి । నలచెదర ॥చండ॥

20 కంస—ఇంగ్లీషునోటు—ఏకతాళము.

పలువా । తులువా । నగవా । గనవా । తెగవేయుదునిక । పగదీరక కలుషంబడరక। పలుకకదగునే ॥పలు॥ వైరమొకవగ నిట్లాడక । వీరి మదమునునణగింతుక । నీదురుధిరము నింతింతక । మేదినినికపారింతుక॥

21 కంస: హిందుస్థాని బైరవిరాగము—రూపక తాళము.

ఇదేమిచిత్రమో । మహానుతాపమో మదీయశక్తితూలెనో । వికారమో
చిన్నశిశువు । మిన్నుకెగసె । ఎన్నజాలనే ఏమిసేతునో । శోకం । బాయెన్॥

22 యశో: కమాజురాగము—ఏకతాళము.

రారగోకుల । సుందరరార । యిందివరరార బిరబిర । యిందివరరార ।
బిరబిర । యదువీర ॥రార॥

వరగుణజాలా । సురచిరఫాలా । సురనుతఘనలీలా రారనందన । యదు
కులబాలా । వరదగోపాలా బిరబిర । వరదగోపాలా ॥రా॥ శుభ్రఖ్యాతిని
సుబ్రహ్మణ్య । సుకవిని । నేలుటకు । రాగదే । సుక । విని । నేలుటకు
సుజనపోషణా । శుభకరరార సరసిజముఖ రారా । బిరబిరా ॥రార॥

23 యశో: మధ్యమావతిరాగము—ఏకతాళము.

జో జో జో । ముద్దులగోకులబాల । జో జో జో । సురచిరఘనరాశీ
లాలిసద్గుణ । మణిగణజాల । ఇందిరాముఖ । పంకజలోల సుంద
రాంచితా । శశినిభఫాలా । ధీరమునీశ్వర । సముదయపాలా ॥జో॥
సుగ్రీవాభయము । నొసంగినరామ । ఆవాలిని మడియణచినరామ॥
వానరసేనలు జలధినిఁజేరి - వాసిగ సేతువుగట్టఁగమీరఁ
పూని వేడిన గరువముమీర - సాగరమంతయు పొంగుచుమీరె॥

24. కృష్ణ—బేహాగ్ రాగము - ఏకతాళము.

లక్ష్మణా-ధనువునిటు-కొని తెమ్మా-దివ్యబాణములనీ - పంపిమ్మా ॥ల॥
జలధినినోంచెవ - లలిశస్త్రముల్గ - కలుషమొనర్చెను-కరుణనుచూపక
కాలముతీరిన - దండిమ్మా - వీని కాలముతీరిన - దండిమ్మా ॥ల॥
ఎంతనెవేడిన-నెనయుచుమార్గము- వింతగ నివ్వక వేసకసల్పెను-అంతము
చేతును-చేకొమ్మా-వీనినంతముఁజేయుదు చేకొమ్మా ॥ల॥

25. మోహనరాగము - ఆటతాళము.

ధన—గోపతనయ - సుగుణచయ - బ్రోవుముమమ్ము - శుభమొసఁగ
కోపముడుగు - మునినిలయ - వరసదయశ్రీ ॥గోప॥

శ్రీకృష్ణ—లెమ్మభయపడకుపలదుగన । మోదమొదవుభక్తి ఘన
రాముడంచు తలంచితినా జగదవనశ్రీ) ।లెమ్మ॥

26. పూతన—యదుకులకాంభోజిరాగము - ఆటతాళము.

ఈజగముల నాకెరిగ్గ । బెగడొందితే నన్నుగన్న । నగిలపులు
నగములువగుల । ఈధరణి సుడులుపర । తేరజీజనులుధర । కరకరం
బాపుచుచు । బరుగిడనా । దృష్టిగన్న । నెట్టివారు తట్టుకొనువారలే।
పట్టివారి । నట్టెచంపు । పట్టిజగ । జెట్టినేనౌదు ।జగ॥

27. పూతన—జేపగరాగము - ఆటతాళము.

నన్నుజూడలోకులు । ఘనమోహ । మును నొంద । లేరే
చేరరాకే । వేడలేరే । పొందరాకే । నను । కులుకుల । తళుకుల । బళు
కులగాంచి హారిమైన వేడపే । వాల్కంటిచూపుల । వలలోనజేరి ।హారు
మైన వేడడే । జనులెంతటివారలు ఆ । మునులెంతటివారలు ఆ । ఘన
మోహినినై దునుగా ।నను॥

28. యశో—కాపిరాగము - ఏకతాళము.

ముద్దాప । గలుగునదియేగా । మోదభాగ్య । మిలలోన ।ముద్దా॥
చేరికుమారుల । చెలువముగాంచి । మీరిముదిపెముల నించు। పలుకులు
వినుచును । వరముగ మురిగని । సుకించిర । తనయులనెంతో । పరమా
దరణ ।ముద్దాడ॥

29. కృష్ణ—బేహాగ్ రాగము - ఏకతాళము.

భళి । నాలీలదెలియంగ । నెవ్వారలున్నారోకా ॥భళి॥
పసిబాలుండనై । బలువేసంబులన్ । వరనందాదులన్
వశినాడించుచున్ । నాటకమునాడుచును । లోకంబు । నేలుదున్ గదా॥భళి॥

30. యశోద—మోహనరాగము - ఏకతాళము.

రమ్మా నాసుం । దరముద్దులకృష్ణా । చేరంగ।
వలపులనించుచు। చెలువముగాంచుచు।వరలోకమోహాకరలోచనా॥రమ్మా॥
తేనియ లొలికెడు । తియ్యని పలుకుల । మానకముద్దుల నొసంగుచు
తనయా ॥రమ్మా॥

మౌక్తికహారముల్-బొజ్జపై వెలయఁగ
ముఱిపెముపెంచెడి-రాజగోపాలా ॥రమ్మా॥

31 కృష్ణ పీలురాగము । ఏకతాళము,

అమ్మయిటుఁబంగారు । బండినాకియ్యవే ॥అమ్మ॥
బండినినియ్యవే । గుఱ్ఱంబునియ్యవే బండినినెక్కుదు । ఏనుగునెక్కుదు । చొక్కుదు । క్లిక్లిమెల్లంగ । మెల్లంగ, సర్ । సర్ । ॥అమ్మ॥
రంగారు అంగీలు । సొంపారు టోపీలు ఇంపారవిల్లుంది । యుద్ధంబు చేసేను । కొట్టేను । ఫట్ । ఫట్ పిస్తండ । గీరుండ।సై।సై।సై॥అమ్మ॥

32 శ్రీరాగము । ఏకతాళము.

బాలురు॥ సంతసము । నిండారగా । బంతులాటలాడుదము
ఆడెబంతి కనుమింక । అతివేగమెగిరెడెదను ॥సంత॥
బాలుడు॥ అందఱు । కొనుఁడుదీని । కుందగజేసెద । చిటికెలోన ॥సంత॥
ఉద్ధవ॥ చూడరాగదవమేల । చెంపను పట్టెదను । వేడుకలర ॥సంత॥
శ్రీకృ॥ వృత్తముల్ । తనరనెక్కె । వేడుకనాటల । నాడుదము ॥సంత॥
బాలక॥ కాతరం । బేలదాగి । మూతలనాడుద । మిందుజేరి ॥సంత॥

కృష్ణ । తోడిరాగము । ఆటతాళము.

రారా । రాజునునేనైతి । లేరా ననిటుసేవచేయఁగ రార ॥రారా॥
మీరిలోకమేలఁగా।ధీరతఁబుట్టితివాఁడరాచెన్ను మీరనాడు।మన్ననంబు నొంద । నెన్నిమీరలింక నన్ఁజేరియుండ । నన్నుతింపుడెల్ల వేళ॥రారా
లు॥ దేవా । లోకాధిపాలుఁడ । వీవవేదాంతవేద్యుఁడీవకావ దేవవర్గ మునేలవా । మానులెల్లను బోధవా నిన్ను నెన్నఁజాల । మన్నమమ్మపాల । నమ్మచేయులీల లెన్న వేడువార । మన్నమమ్మభోధివవేలా । గోపబాలా ॥దేవ॥

34 బేహాగ్ రాగము । ఏకతాళము.

ంద॥ వైరంబుమీకింత । సేయుట తగదుకూరంబుచూపుట । మేలుకాదు. ॥వైరంబు॥

పద్మ—కమ: సన్నైరము సుంకేమి లేదు పోను ! వ్య నేరము పూ [illegible]
టి! సరికాదు
చంద్ర: అమ్మనీవిప్పు ! చేయరాదు
రక్తాక్షి! పిలిపిమాటలు ! నమ్మరాదు
పద్మ—కమల: ఛళిరే! బళి రే! ఛళి రే! ఛళి రే! [illegible] మాన్పు [illegible]
రక్తాక్షి! ముయ్ నోర [illegible] రెంబు
చంద్ర: భీ పో! చంగాళి [illegible] ! నీ తెచ్చియిచ్చిగా ! [illegible] గా [illegible] డియా
లుచేయింతుగా [illegible] గాళి!
పద్మ—కమ: పుట్టినెరంబుమాకె [illegible] చెప్పినగా
రక్తాక్షి! గట్టిపొరకతో కొట్టి చెప్పినగ
చంద్ర! మాతో కష్టంబు వచ్చెండి [illegible]
రక్తాక్షి! తల కెక్కించు కొనవ్వపు [illegible]
పద్మ—కమల! పోవే ! పోవే ! పోవే ! [illegible] వే ! [illegible]

36 కృష్ణ: బేహాగ్ రాగము—ఏక తాళము.

సను ! సల్లంపు తనయుండు ! సంచంచ [illegible] గా [illegible] మోహంబు పిరికి కల్పించితిగ ! వెన్న పాల్మగడల్ ! [illegible] వాడిగ నేసి కొని ! క్రీడించి మాయడుగ గ [illegible] ! [illegible]

37 యశోద: కాపి రాగము—ఏక తాళము.

నిన్నింక సైరింపరా ! తుంటరికృష్ణ ॥నిన్న॥ నీ వారతమ్ములు ! నీ [illegible] ములు ! మన్నింపసిక మీద ! వినుము కనుము ! మదినినింక ॥నిన్న॥ ఇల్లిల్లు వెదకిన ! నెంతెంతో ! యలసితి నేమన్నవిడనింక ! తిట్టికొట్టి ! కట్టి వేతు॥

38 కృష్ణ: జంజూటి రాగము—ఏక తాళము.

అసత్యమీ పలుకు ! వినోదం బసత్యమీ పలుకు అమ్మరో ! అబద్ధమే యగుగా ! వినోదం ॥అస॥ మన్నుదిననునె ! నమ్మరో వెఱ్ఱిన ! మన్నింపక వలదే యశోదా॥ భూమికినాకును ! ప్రేమము నిక్కము ! ఈ మాటలు కల్లడదే ! యశోద ॥అస॥

Prasanna Panchaleeyamu.

[An original Telugu Drama in Five Acts.]

BY

Tanikella Purniah B.A.,

First grade Pleader, Bh[illegible]mavaram.

PUBLISHED BY

Mallavajhala Venkata Subbiah,

Mutyalapalli.

First Edition 1000 copies.

Rajahmundry.

Printed by

Messrs. S. GUNNESWARA RAO BROS.

AT THEIR CHINTAMANI PRINTING WORKS,

1913.

Price Rs. 0-12-0.